


కేంద్ర మంత్రి భూపేంద్ర యాదవ్‌తో... పవన్ కల్యాణ్ భేటీ..


# సూర్య

జాతీయ తెలుగు దినపత్రిక

తెలుగు

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | బుధవారం 17 జూన్, 2026 | సంపుటి : 05 / సంచిక : 134/ పేజీలు : 12 / వెల : రూ.5/-





ఆధార్ కార్డు దుర్వినియోగంపై పిటిషన్..



## తమిళనాడు రైతులకు సీఎం విజయ్ గుడ్‌న్యూస్..!!

### సహకార బ్యాంకు ద్వారా రుణాలు తీసుకున్న రైతులకు రుణమాఫీ

- రూ.75,000 వరకు పంట రుణాలు తీసుకున్న సన్న, చిన్న, పెద్ద రైతులకు రుణమాఫీ
- రూ.75వేల కంటే ఎక్కువ రుణాలు ఉన్న రైతులకు ఒక్కొక్కరికి రూ.35,000 చొప్పున మాఫీ
- గత నెలలో సన్నకారు రైతులకు రూ.50వేల వరకు రుణమాఫీ..
- చిన్న రైతులకు రూ.50వేల వరకు ఉన్న రుణాలపై 50 శాతం రుణమాఫీ
- రుణమాఫీతో రాష్ట్ర వ్యాప్తంగా 14.43 లక్షల మంది రైతులకు లబ్ది చేకూరనుంది
- రాష్ట్ర ప్రభుత్వంపై రూ.5,932 కోట్ల మేర అదనపు భారం పడనుంది

2

## బోనస్ ఇచ్చే 7 రకాల సన్న వడ్లు అందుబాటులో ఉంచాలి

ధాన్యం దిగుబడిపైన వ్యవసాయ శాఖకు సంపూర్ణ అవగాహన ఉండాలి

రైతు వేదికలో విత్తనాలు అందుబాటులో ఉంచాలని మార్గనిర్దేశం

వ్యవసాయ శాఖలో సాంకేతికతను మరింత పెంచుకోవాలి

ఏఐని మరింతగా వినియోగించాలని నిర్దేశించారు


అగ్రికల్చర్ యూనివర్సిటీని నోడల్ ఏజెన్సీగా పెట్టుకొని సాంకేతికతను పెంచుకోవాలి

అన్ని వ్యవసాయ మందులకు సంబంధించి ఓ యాప్ ఏర్పాటు చేసుకోవాలి

యాప్ ద్వారా బుక్ చేసుకునే యూరియాను రైతు వేదిక ద్వారా పంపిణీ చేయాలి

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి





### సీబీఎన్ @ 361 డిగ్రీస్..

## పాలీమ్యాథ్ పుస్తకం ఆవిష్కరించిన సీఎం చంద్రబాబు

సీబీఎన్ @361 డిగ్రీస్.. పాలీమ్యాథ్ పుస్తకాన్ని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు సింగపూర్‌లో ఆవిష్కరించారు. కాకతీయ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. పుస్తకం తొలి ప్రతులను సింగపూర్‌లోని భారత హైకమిషనర్ శిల్పక్ అంబులే, మంత్రి పి.నారాయణ, కాకతీయ కల్చరల్ అసోసియేషన్ ప్రతినిధులకు అందించారు. ఈ పుస్తకాన్ని 'రేపటి కోసం' దినపత్రిక చీఫ్ ఎడిటర్ శాఖమూరు శ్రీనివాస ప్రసాద్ రచించారు. దీనిని విశ్రాంత ఐఏఎస్ అధికారి కేవీ సత్యనారాయణ ఆంగ్లంలో అనువదించారు. దార్శనిక నేతగా ముఖ్యమంత్రి చంద్రబాబు వివిధ సందర్భాల్లో తీసుకున్న నిర్ణయాలను విశ్లేషిస్తూ ఈ పుస్తకాన్ని రచించారు. ప్రపంచం లోనే అత్యుత్తమ పాలకులుగా గుర్తింపు ఉన్న సింగపూర్, న్యూజిల్యాండ్ మాజీ ప్రధానులు లీ క్వాన్ యూ, జేసిందా ఆర్నాడ్ లాంటి అంతర్జాతీయ దిగ్గజ నేతల తరహాలోనే సీఎం చంద్రబాబు నిర్ణయాలు తీసుకొంటున్నారని.. ఏపీ అభివృద్ధికి విజన్‌ల రూపకల్పనతో పాటు అమరావతి రాజధాని నిర్మాణంలో తీసుకుంటోన్న శ్రద్ధ దీనికి ప్రత్యక్ష ఉదాహరణ అని రచయిత వివరించారు. ఏపీ రెరా మాజీ చైర్మన్ రామ నాథ్ వివిధ సందర్భాల్లో వ్యక్తపరిచిన అభిప్రాయాల్లో బాహ్య ప్రపంచానికి తెలియని అంశాలను సీబీఎన్ఏ361 డిగ్రీస్ పుస్తకంలో ఆవిష్కరించినట్టు తెలిపారు. సింగపూర్ ప్రభుత్వ గుర్తింపు పొందిన కాకతీయ


..2వ పేజీలో

# అవకాశాల వేదికగా... అమరావతి..!!

## సింగపూర్ పారిశ్రామికవేత్తలతో సీఎం చంద్రబాబు

- 25 ఏళ్ల క్రితం తాను ఐటీ గురించి మాట్లాడానని గుర్తు చేశారు
- ఫస్ట్ మూవర్ అడ్వాంటేజ్‌తో ఈరోజు తెలుగువాళ్లు తలసరి ఆదాయంలో ముందున్నారు
- ఇప్పుడు ఏఐ వచ్చింది...పీపుల్ ఫస్ట్ తమ విధానం..
- ఈక్విటీ, నేచర్, ఆపర్చునిటీ, లివబుల్ సిటీగా అమరావతి ఉంటుంది
- అంతర్జాతీయ మౌలిక వసతులతో అవకాశాల వేదికగా అమరావతిని తీర్చిదిద్దుతున్నాం
- కృష్ణానది, ఇన్నర్ - ఔటర్ రింగ్ రోడ్లు, ఐకానిక్ బ్రిడ్జిలతో అమరావతి రూపుదిద్దుకుంటోంది
- స్పోర్ట్స్, ఫైనాన్షియల్, నాలెడ్జ్, జస్టిస్, టూరిజం, హెల్త్, మీడియా వంటి కాన్సెప్ట్స్ తీసుకున్నాం
- ఒకే ఒక్క పిలుపుతో రాజధాని కోసం రైతులు 35 వేల ఎకరాలను అప్పగించారు..
- దాన్లో కొంత భాగాన్ని అభివృద్ధి చేసి రైతులకు తిరిగి ప్లాట్లుగా ఇస్తున్నాం...
- 21 కి.మీ పొడవునా.. వాటర్ ఫ్రంట్ నగరంగా అమరావతి ఉంటుంది
- సైబరాబాద్‌లో నాడు ఎకరం రూ.2 లక్షలు ఉంటే... నేడు రూ.200 కోట్లకు పెరిగింది
- అభివృద్ధి జరిగితే సంపద సృష్టి సాధ్యమవుతుందనేందుకు సైబరాబాద్ నిదర్శనం
- అమరావతిని నాలెడ్జ్ సిటీగా చేస్తున్నామని, జాతీయ, అంతర్జాతీయ విద్యాసంస్థలు తీసుకువస్తున్నాం
- ప్రపంచంలోనే అత్యుత్తమ నగరంగా అమరావతి నిర్మాణం జరుగుతోందని వెల్లడి : సీఎం చంద్రబాబు

2 లో



అమరావతిని సందర్శించి సరికొత్త ఆలోచనల తో అవకాశాలను వినియోగించుకోవాలని సింగపూర్ పారిశ్రామికవేత్తలకు ఏపీ సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. సింగపూర్‌లో జరుగుతున్న వరల్డ్ సిటీస్ సమ్మిట్‌లో సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా లీడర్‌షిప్ ప్లీనరీ-2లో 'కెన్ స్మార్ట్ సిటీస్ లవ్ హ్యూమన్స్' అనే అంశపై చంద్రబాబు ప్రసంగించారు. 25 ఏళ్ల క్రితం తాను ఐటీ గురించి మాట్లాడానని గుర్తు చేశారు. ఫస్ట్ మూవర్ అడ్వాంటేజ్‌తో ఈరోజు తెలుగువాళ్లు తలసరి ఆదాయంలో ముందున్నారని వెల్లడించారు. ఇప్పుడు ఏఐ వచ్చిందని వ్యాఖ్యానించారు. పీపుల్ ఫస్ట్ తమ విధానమని.. ఈక్విటీ, నేచర్, ఆపర్చ్యునిటీ, లివబుల్ సిటీగా అమరావతి ఉంటుందని స్పష్టం చేశారు. అంతర్జాతీయ మౌలిక వసతులతో అవకాశాల వేదికగా అమరావతిని

# అమర్నాథ్.. అవేం మాటలు..!!

## అనితపై వ్యాఖ్యలను ఖండించిన పవన్

- మహిళల కట్టు, బొట్టుపై వ్యాఖ్యానించే స్థాయికి వైకాపా నేతలు దిగజారిపోయారు
- ఆ వ్యాఖ్యలు కేవలం అనితను అన్నట్టు కాదని, సగటు మహిళలందరినీ కించపరిచినట్లే..
- మహిళల గురించి మాట్లాడేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి..
- నోటి నుంచి వచ్చే ప్రతి మాటను పౌర సమాజం గమనిస్తోంది
- రాజకీయాల్లో విమర్శలు, ప్రతి విమర్శలు ఉంటాయని.. అవి విధానపరంగానే ఉండాలి
- ఏదైనా ఓ విధానం నచ్చకపోతే ఆ విషయం పైనే విమర్శించాలి
- పౌర సమాజం హర్షించే భాషలోనే కూటమి నేతలందరూ బలంగా బదులివ్వాలి



**అమరావతి:** హోంశాఖ మంత్రి వంగలపూడి అనితపై మాజీ మంత్రి, వైకాపా నేత గుడివాడ అమర్నాథ్ చేసిన వ్యాఖ్యలపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అభ్యంతరం తెలిపారు. ఆ వ్యాఖ్యలను ఖండిస్తున్నట్టు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మహిళల కట్టు, బొట్టుపై వ్యాఖ్యానించే స్థాయికి వైకాపా నేతలు దిగజారిపోయారని విమర్శించారు. ఆ వ్యాఖ్యలు కేవలం అనితను అన్నట్టు కాదని, సగటు మహిళలందరినీ కించ పరిచినట్లేనని పవన్ అభిప్రాయపడ్డారు. మహిళల గురించి మాట్లాడేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని, ప్రజా జీవితంలో ఉన్నవారి నోటి నుంచి వచ్చే ప్రతి మాటను పౌర సమాజం గమనిస్తోందనే విషయాన్ని మరచిపోవద్దని హెచ్చరించారు. రాజకీయాల్లో విమర్శలు, ప్రతి విమర్శలు ఉంటాయని.. అవి విధానపరంగానే ఉండాలని అభిప్రాయపడ్డారు. ఏదైనా ఓ విధానం నచ్చకపోతే ఆ విషయం పైనే విమర్శించాలన్నారు. నోటికొచ్చినట్టు ఇళ్లలోని స్త్రీలను కించపరచే నైజం ఉన్న పార్టీ నేతలు చేసే వ్యాఖ్యల్ని బలంగా తిప్పి కొట్టాలని కూటమి నేతలకు సూచించారు. వారు మాట్లాడే మాటలు ఎంతటి అభ్యం తరకరమైనవో ప్రజలకు తెలియజేయాలన్నారు. పౌర సమాజం హర్షించే భాషలోనే కూటమి నేతలందరూ బలంగా బదులివ్వాలని స్పష్టం చేశారు. అవతలి పార్టీ వాళ్ల మాదిరి దిగజారుడు భాష, అర్థరహిత వ్యాఖ్యలు కూటమికి అవసరం లేదన్నారు.

## కేంద్ర మంత్రి భూపేంద్ర యాదవ్‌తో పవన్ కల్యాణ్ భేటీ..

ఢిల్లీలో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పర్యటన కొనసాగుతోంది. కేంద్ర అటవీ, పర్యావరణ శాఖల మంత్రి భూపేంద్ర యాదవ్‌తో పవన్ సమావేశమయ్యారు.


..2వ పేజీలో



# నైరుతి ఎఫెక్ట్..!!

## ఏపీకి భారీ వర్షసూచన..!!

- వాతావరణశాఖ బిగ్ అలర్ట్..
- రానున్న మూడ్రోజుల పాటు భారీ వర్షాలు
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచన
- పలు జిల్లాలకు వర్షసూచన జారీ చేసింది
- ఉరుములతో కూడిన జల్లులు పడతాయని స్పష్టం




ఏపీకి వాతావరణశాఖ భారీ వర్షసూచన జారీ చేసింది. రానున్న మూడ్రోజుల పాటు భారీ వర్షాలు పడతాయని స్పష్టం చేసింది. ఈ మేరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. పలు జిల్లాలకు వర్షసూచన జారీ చేసింది. ఉరుములతో కూడిన జల్లులు పలుచోట్ల పడతాయని స్పష్టం చేసింది.

తెలుగు రాష్ట్రాలకు వాతావరణశాఖ రెయిన్ అలర్ట్ జారీ చేసింది. జూన్ 15, 2026వ తేదీ నాటికి నైరుతి రుతుపవనాల ఉత్తర పరిమితి పయనం 18డి



ఉత్తర అక్షాంశం /60° తూర్పు రేఖాంశం, 18° ఉత్తర అక్షాంశం /65° తూర్పు రేఖాంశం, 18° ఉత్తర అక్షాంశం /70° తూర్పు రేఖాంశం, హర్నై, సోలాపూర్, హైదరాబాద్, భద్రాచలం, కోరాపుట్, ఫుల్‌బని, రాంచీ, జముయి, ముజఫర్‌పూర్ మరియు 28.3° ఉత్తర అక్షాంశం /83°

..2వ పేజీలో

సూర్య



# అవకాశాల వేదికగా అమరావతి..!!

**(మొదటిపేజి తరువాయి)** తీర్చిదిద్దుతున్నామని వివరించారు. కృష్ణానది, ఇన్నర్ - ఔటర్ రింగ్ రోడ్లు, ఐకానిక్ బ్రిడ్జిలతో అద్భుతంగా అమరావతి రూపుదిద్దుకుంటోందని తెలిపారు. స్పోర్ట్స్, ఫైనాన్షియల్, నాలెడ్జ్, జస్టిస్, టూరిజం, హెల్త్, మీడియా వంటి కాన్సెప్ట్స్ తీసుకున్నామని వెల్లడించారు. ఒకే ఒక్క పిలుపుతో రాజధాని కోసం రైతులు 35 వేల ఎకరాలను అప్పగించారని, దాన్లో కొంత భాగాన్ని అభివృద్ధి చేసి రైతులకు తిరిగి ప్లాట్లుగా ఇస్తున్నట్లు చెప్పారు. 21 కి.మీ పొడవునా.. వాటర్ ఫ్రంట్ నగరంగా అమరావతి ఉంటుందని స్పష్టం చేశారు. సైక్లింగ్, వాకింగ్ ట్రాక్, గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్, అండర్ గ్రౌండ్ యుటిలిటీస్, గ్రీన్ ఎనర్జీ, నెట్ జీరో లక్ష్యంగా రాజధాని నిర్మాణం జరుగుతోందని తెలిపారు. సైబరాబాద్‌లో నాడు ఎకరం రూ.2 లక్షలు ఉంటే... నేడు రూ.200 కోట్లకు పెరిగిందని గుర్తు చేశారు. అభివృద్ధి జరిగితే సంపద సృష్టి సాధ్యమవుతుందనేందుకు సైబరాబాద్ నిదర్శనమన్నారు. అమరావతిని నాలెడ్జ్ సిటీగా చేస్తున్నామని, జాతీయ, అంతర్జాతీయ విద్యాసంస్థలు తీసుకువస్తున్నామన్నారు. క్వాంటమ్ కంప్యూటింగ్ హబ్, డిజిటల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రత్యేక ఆకర్షణలన్నారు. ప్రపంచంలోనే అత్యుత్తమ నగరంగా అమరావతి నిర్మాణం జరుగుతోందని వెల్లడించారు.

### సీబీఎన్ @ 361 డిగ్రీస్.. పాలీమ్యాథ్ పుస్తకం
## ఆవిష్కరించిన సీఎం చంద్రబాబు

**(మొదటిపేజి తరువాయి)** కల్చరల్ అసోసియేషన్.. ముఖ్యమంత్రిని గ్లోబల్ పాలీమ్యాథ్ అవార్డుతో సత్కరించింది. సింగపూర్ రూపకర్త లీ క్వాన్ యూ శతజయంతిని పురస్కరించుకుని విడుదల చేసిన వెండి నాణేన్ని సీఎం చంద్రబాబుకు అసోసియేషన్ ప్రతినిధులు బహూకరించారు. త్వరలోనే ఈ పుస్తకం తెలుగు, హిందీ సహా వివిధ భారతీయ భాషల్లో విడుదల చేయనున్నట్టు అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెరా మాజీ చైర్మన్ రామనాథ్, కేవీ సత్యనారాయణ, శంకర ప్రసాద్, సింగపూర్‌లోని తెలుగు ప్రముఖులు పాల్గొన్నారు.

## ఏపీలో నేరాల సంఖ్య 14.1 శాతం తగ్గింది

### హోంమంత్రి అనిత

**ఏపీకి పెట్టుబడులు రావాలంటే శాంతిభద్రతలపై ఆధారపడి ఉంటుందని హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు, పరిశ్రమల రాకే తమ పనితీరుకు అద్దం పడుతోందని తెలిపారు.**

**అమరావతి :** రాష్ట్రానికి పెట్టుబడులు రావాలంటే శాంతిభద్రతలపై ఆధారపడి ఉంటుందని హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రానికి పెట్టుబడులు, పరిశ్రమల రాకే తమ పనితీరుకు అద్దం పడుతోందని తెలిపారు.



ఏపీలో క్రైం రేటు 14.1 శాతం మేర తగ్గిందని, మొత్తంగా చూసుకుంటే 34,041 కేసులు తగ్గాయన్నారు. సీసీటీవీ కెమెరాలు, డ్రోన్ టెక్నాలజీని ఉపయోగించి చేస్తున్న పోలీసింగ్.. క్రైం రేటు తగ్గడానికి కారణమని చెప్పుకొచ్చారు. తాము అధికారంలోకి వచ్చాక సీసీటీవీ కెమెరాలపై ప్రత్యేక దృష్టి సారించామని, ప్రజల భాగస్వామ్యాన్ని కూడా తీసుకున్నామన్నారు. నేరం జరిగాక 24 గంటల్లో నిందితుడిని పట్టుకోడానికి సీసీటీవీలు ఉపయోగపడుతున్నాయని తెలిపారు. అన్ని గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటే లక్ష్యమన్నారు. లక్ష సీసీ కెమెరాలు పెట్టాలని టార్గెట్‌గా పెట్టుకున్నామని.. ఇప్పటికే 70 శాతం సీసీ కెమెరాలను ఏర్పాటు చేశామని వెల్లడించారు. గత ప్రభుత్వంలో దిశ పేరుతో అమలు చేయలేని చట్టాన్ని తెచ్చారని హోం మంత్రి విమర్శించారు. మహిళల రక్షణకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నామని స్పష్టం చేశారు. మహిళల రక్షణ కోసం ఐజీ స్థాయి అధికారిని నియమించి శక్తి యాప్‌ను ఏర్పాటు చేశామన్నారు. శక్తి యాప్‌ను కోటి 50 లక్షల మంది డౌన్లోడ్ చేయడంతో పాటు వాట్సాప్ నెంబర్‌ను కూడా అందించామన్నారు. ఇప్పటి వరకూ తప్పిపోయిన 8,356 మందిని గుర్తించి వారి ఇళ్లకు పంపించామని అనిత తెలిపారు. చిన్నారులపై జరుగుతున్న అఘాయిత్యాలపై సీరియస్ యాక్షన్ తీసుకున్నామన్నారు. కొందరు ప్రభుత్వం తీసుకునే చర్యలకు భయపడి వారికి వారే శిక్షించుకున్న సంఘటనలను చూశామన్నారు. నేరం చేసిన వ్యక్తికి శిక్ష పడాలంటే ఫోరెన్సిక్ నుంచి డిపార్టమెంట్ మొత్తం బాగా పనిచేయాలని సూచించారు. మహిళలపై నేరాల్లో 6.9 శాతం తగ్గుదల కనిపించిందని అనిత తెలిపారు. లైంగిక నేరాల్లో దర్యాప్తు నాణ్యత 31.41 శాతం నుంచి 90శాతానికి పైగా సాధించామని చెప్పుకొచ్చారు. 591 మందికి లైంగిక నేరాల కింద శిక్షలు ఖారారయ్యాయని తెలిపారు. ఈగల్ టీంను పెట్టాక నార్కోటిక్స్‌పై చర్యలు తీసుకుంటున్నామన్నారు. తెలంగాణలో కూడా ఇదే పేరుతో టీంను ఏర్పాటు చేసుకోవడం ఏపీకి గర్వకారణమన్నారు. గంజాయిని ప్రతి మూడు, నాలుగు నెలలకు ఒకసారి డిస్ట్రాయ్ చేస్తున్నామని తెలిపారు. మొత్తం 2366 గంజాయి కేసులు నమోదవగా.. 986 మందిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. సైబర్ అరెస్ట్‌ల పేరుతో భయపెట్టి డబ్బులు కొట్టేస్తున్నారని.. సైబర్ నేరాలకు వ్యతిరేకంగా వార్‌రూం ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. సైబర్ క్రైమ్‌కు సంబంధించి రూ.247 కోట్లు ఫ్రీజ్ చేశామన్నారు. 8 వేలకుపైగా చట్టవిరుద్ధమైన ఆన్‌లైన్ కంటెంట్‌ను తొలగించామని అనిత పేర్కొన్నారు.

### తమిళనాడు రైతులకు సీఎం...
## విజయ్ గుడ్‌న్యూస్..!!

**సహకార బ్యాంకు ద్వారా రుణాలు తీసుకున్న రైతులకు రుణమాఫీ**

**రూ.75,000 వరకు పంట రుణాలు తీసుకున్న సన్న, చిన్న, పెద్ద రైతులకు రుణమాఫీ**

**రూ.75వేల కంటే ఎక్కువ రుణాలు ఉన్న రైతులకు ఒక్కొక్కరికి రూ.35,000 చొప్పున మాఫీ**

**గత నెలలో సన్నకారు రైతులకు రూ.50వేల వరకు రుణమాఫీ..**

**చిన్న రైతులకు రూ.50వేల వరకు ఉన్న రుణాలపై 50 శాతం రుణమాఫీ**

**రుణమాఫీతో రాష్ట్ర వ్యాప్తంగా 14.43 లక్షల మంది రైతులకు లబ్ధి చేకూరనుంది**

**రాష్ట్ర ప్రభుత్వంపై రూ.5,932 కోట్ల మేర అదనపు భారం పడనుంది**

తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ రైతులకు గుడ్‌న్యూస్ చెప్పారు. సహకార బ్యాంకు ద్వారా రుణాలు తీసుకున్న రైతులకు రుణమాఫీ చేయనున్నట్లు మంగళవారం ప్రకటించారు. దీని



ప్రకారం రూ.75,000 వరకు పంట రుణాలు తీసుకున్న సన్న, చిన్న, పెద్ద రైతులకు రుణమాఫీ చేయనున్నట్లు ప్రకటించారు. ఇక, రూ.75వేల కంటే ఎక్కువ రుణాలు ఉన్న రైతులకు ఒక్కొక్కరికి రూ.35,000 చొప్పున మాఫీ చేయనున్నట్లు తెలిపారు. గత నెలలో సన్నకారు రైతులకు రూ.50వేల వరకు రుణమాఫీ.. చిన్న రైతులకు రూ.50వేల వరకు ఉన్న రుణాలపై 50 శాతం రుణమాఫీ ప్రకటించారు. రూ.లక్ష వరకు పంట రుణాలు ఉన్న పెద్ద రైతులకు రూ.5వేల వరకు రుణమాఫీ చేస్తామన్నారు. అయితే, దీనిపై రైతులు నిరసన వ్యక్తంచేశారు. ఈ క్రమంలో సోమవారం సచివాలయంలో సీఎం విజయ్ అధ్యక్షతన జరిగిన సమీక్షా సమావేశంలో ఈ పథకంలో మార్పులు చేశారు. తాజా రుణమాఫీతో రాష్ట్ర వ్యాప్తంగా 14.43 లక్షల మంది రైతులకు లబ్ధి చేకూరనుంది. కాగా.. రాష్ట్ర ప్రభుత్వంపై రూ.5,932 కోట్ల మేర అదనపు భారం పడనుంది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని పరిగణనలోకి తీసుకున్న తర్వాతే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. ఆర్‌బీఐ నిబంధనలకు అనుగుణంగా రుణమాఫీ కింద సహకార బ్యాంకులకు అందించాల్సిన మొత్తాన్ని 45-60 రోజుల్లో ప్రభుత్వం చెల్లిస్తుందని తెలిపింది.

## నైరుతి ఎఫెక్ట్..!!

**(మొదటిపేజి తరువాయి)** తూర్పు రేఖాంశం గుండా విస్తరించింది. రాబోయే 4-5 రోజుల్లో నైరుతి రుతుపవనాలు మధ్య అరేబియా సముద్రం, తెలంగాణ, ఒడిశా, జార్ఖండ్, బీహార్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లోని మరికొన్ని ప్రాంతాలకు విస్తరించడానికి అనుకూల పరిస్థితులు ఉన్నాయి. తూర్పు ఉత్తర ప్రదేశ్‌పై గల ఉపరితల ఆవర్తనం నుండి, తూర్పు మధ్యప్రదేశ్, తూర్పు విదర్భ, తెలంగాణ మీదుగా దక్షిణ కోస్తా ఆంధ్రప్రదేశ్ వరకు సగటు సముద్ర మట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో ఒక ద్రోణి కొనసాగుతోంది. వీటి ఫలితంగా రాష్ట్రంలో రాగల మూడు రోజుల వరకు వాతావరణ సూచనలను అమరావతి వాతావరణశాఖ విడుదల చేసింది.

**ఏపీలో భారీ వర్షాలు...** ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్, యానాంలలో ఈరోజు, రేపు, ఎల్లుండి తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశముంది. ఈదురు గాలులు గంటకు 40-50 కిలోమీటర్ల వేగముతో వీచే అవకాశముంది . వేడి ,తేమ, అసౌకర్యమైన వాతావరణ పరిస్థితులు ఏర్పడే అవకాశముందని అమరావతి వాతారణశాఖ స్పష్టం చేసింది. దక్షిణ కోస్తా ఆంధ్రప్రదేశ్‌లో ఈరోజు, రేపు, ఎల్లుండి వర్షాలతో పాటు ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశముంది.

**రాయలసీమకు వర్షసూచన...** ఈరోజు, రేపు, ఎల్లుండి తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశముంది. ఈదురు గాలులు గంటకు 30-40 కిలోమీటర్ల వేగముతో వీచే అవకాశముందని వాతావరణశాఖ పేర్కొంది.

# బోనస్ ఇచ్చే 7 రకాల సన్న వడ్లు అందుబాటులో ఉంచాలి


**ధాన్యం దిగుబడిపైన వ్యవసాయ శాఖకు సంపూర్ణ అవగాహన ఉండాలి...రైతు వేదికలో విత్తనాలు అందుబాటులో ఉంచాలని మార్గనిర్దేశం**

**వ్యవసాయ శాఖలో సాంకేతికతను మరింత పెంచుకోవాలి...ఏఐని మరింతగా వినియోగించాలని నిర్దేశించారు**

**అగ్రికల్చర్ యూనివర్సిటీని నోడల్ ఏజెన్సీగా పెట్టుకొని సాంకేతికతను పెంచుకోవాలి..అన్ని వ్యవసాయ మందులకు సంబంధించి ఓ యాప్ ఏర్పాటు చేసుకోవాలి**

**యాప్ ద్వారా బుక్ చేసుకునే యూరియాను రైతు వేదిక ద్వారా పంపిణీ చేయాలి...తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**

**హైదరాబాద్ :** ధాన్యం దిగుబడిపైన వ్యవసాయ శాఖకు సంపూర్ణ అవగాహన ఉండాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. రైతు వేదికలో విత్తనాలు అందుబాటులో ఉంచాలని మార్గనిర్దేశం చేశారు. సన్నవడ్లు పండించే రైతుల డేటా సేకరించాలని ఆదేశించారు. ఈరోజు(మంగళవారం) హైదరాబాద్ ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీ బోధి పెవిలియన్‌లో వ్యవసాయ శాఖపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారులకు పలు కీలక అంశాలపై సీఎం దిశానిర్దేశం చేశారు. బోనస్ ఇచ్చే 7 రకాల సన్న వడ్లను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. 7 రకాల సన్న వడ్లను సబ్సిడీపైన ఇవ్వాలని మార్గనిర్దేశం చేశారు. భద్రాద్రి కొత్తగూడం దమ్మపేట మండలంలో ప్రారంభించిన పైలెట్ ప్రాజెక్ట్‌ను మరింతగా వినియోగించుకోవాలని సూచించారు.




**వ్యవసాయ శాఖలో సాంకేతికతను మరింత పెంచుకోవాలి..** వ్యవసాయ శాఖలో సాంకేతికతను మరింతగా పెంచుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు. ఏఐని మరింతగా వినియోగించాలని నిర్దేశించారు. అగ్రికల్చర్ యూనివర్సిటీని నోడల్ ఏజెన్సీగా పెట్టుకొని సాంకేతికతను పెంచుకోవాలని సూచించారు. సీడ్స్ నుంచి కొనుగోలు వరకు వ్యవసాయ శాఖ, సివిల్ సప్లయిస్, అగ్రికల్చర్ యూనివర్సిటీ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. మార్క్‌ఫెడ్ నష్టాలను తగ్గించుకునే ప్రయత్నాలు చేయాలని పేర్కొన్నారు. ఆయిల్ ఫెడ్‌ను బలోపేతం చేసుకోవాలని తెలిపారు. అన్ని వ్యవసాయ మందులకు సంబంధించి ఓ యాప్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. యాప్ ద్వారా బుక్ చేసుకునే యూరియాను రైతు వేదిక ద్వారా పంపిణీ చేయాలని అన్నారు. జిల్లా అదనపు కలెక్టర్‌కు యూరియా పంపిణీ బాధ్యతను అప్పగించాలని ఆదేశించారు. యూరియా, ఇతర ఎరువుల కేటాయింపులపై ఎప్పటికప్పుడూ కేంద్రప్రభుత్వానికి లేఖలు రాయాలని ఆదేశించారు.

**కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలి..** రామగుండం ఎరువుల కర్మాగారంలో ఉత్పత్తి అయిన ఎరువులు మొత్తం తెలంగాణకే ఇచ్చేలా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. ఎరువుల పరిస్థితిపైన అన్ని పార్టీల ఎంపీలతో ఓ సమావేశం నిర్వహించి పరిస్థితిని వివరించాలని సీఎం పేర్కొన్నారు. ఈ సమావేశానికి డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, శ్రీధర్ బాబు, రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎంఓ ముఖ్య కార్యదర్శి శేషాద్రి, వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్, పౌర సరఫరాల కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపి, ప్రణాళిక శాఖ కార్యదర్శి గౌరవ్ ఉప్పల్, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# సంపాదకీయం

### ఆధార్ కార్డు దుర్వినియోగంపై పిటిషన్..
## కేంద్రం, రాష్ట్రాలకు సుప్రీం కోర్టు నోటీసులు

**ఆధార్ కార్డుల దుర్వినియోగంపై దాఖలైన ఒక పిటిషన్‌పై సుప్రీం కోర్టు తాజాగా విచారణ చేపట్టింది. ఈ విషయంపై స్పందించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసులు జారీ చేసింది.**

ఆధార్ కార్డుల దుర్వినియోగంపై దాఖలైన ఒక పిటిషన్‌పై సుప్రీం కోర్టు తాజాగా విచారణ చేపట్టింది. ఆధార్‌ను కేవలం ఐడీ ప్రూఫ్‌గా పరిగణించాలంటూ దాఖలైన పిటిషన్‌పై స్పందించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసులు జారీ చేసింది. అశ్వినీ




కుమార్ అనే న్యాయవాది ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు. ఆధార్ కార్డు కేవలం ఐడీ ప్రూఫ్‌గా మాత్రమే వినియోగమయ్యేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ఎన్నికల సంఘానికి మార్గదర్శకాలు జారీ చేయాలని సర్వోన్నత న్యాయస్థానాన్ని అభ్యర్థించారు. పౌరసత్వం, స్థానికత, నివాస ధ్రువీకరణ పత్రంగా ఆధార్ వినియోగం కాకుండా స్పష్టమైన మార్గదర్శకాలు ఉండాలని అభ్యర్థించారు. కొత్త ఓటర్ రిజిస్ట్రేషన్ దరఖాస్తులో డేట్ ఆఫ్ బర్త్‌కు ధ్రువీకరణగా ఆధార్ వినియోగం ఆధార్ చట్టంలోని సెక్షన్ 9 ప్రకారం చెల్లదని అన్నారు. ఆధార్ కార్డు పౌరసత్వానికి ప్రూఫ్ కాదని స్పష్టమైన మార్గదర్శకాలు ఉప్పటికీ దుర్వినియోగం అవుతోందని అన్నారు. వయసు ధ్రువీకరణ, పౌరసత్వం, స్థానికత, స్కూలు అడ్మిషన్లు, ఆస్తుల కొనుగోళ్లు, బర్త్ సర్టిఫికేట్‌కు దరఖాస్తు వంటి సందర్భాల్లో ఆధార్ దుర్వినియోగం అవుతోందని ఆరోపించారు. దీనికి తోడుకు కొత్త ఓటర్ రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన ఫార్మ్-6లో కూడా పుట్టిన రోజు ధ్రువీకరణ, నివాసధ్రువీకరణ పత్రంగా దుర్వినియోగం అవుతోందని అన్నారు. కాబట్టి, ఆధార్‌ను కేవలం ఐడీ ప్రూఫ్‌గా పేర్కొంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదేశాలు జారీ చేసేలా చర్యలు తీసుకోవాలంటూ సుప్రీం కోర్టును ఆశ్రయించారు.

### కేంద్ర మంత్రి భూపేంద్ర యాదవ్‌తో...
## పవన్ కల్యాణ్ భేటీ..

**ఢిల్లీలో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పర్యటన కొనసాగుతోంది. కేంద్ర అటవీ, పర్యావరణ శాఖల మంత్రి భూపేంద్ర యాదవ్‌తో పవన్ సమావేశమయ్యారు.**

అమరావతి : ఢిల్లీలో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పర్యటన కొనసాగుతోంది. ఈరోజు(మంగళవారం) కేంద్ర అటవీ, పర్యావరణ శాఖల మంత్రి భూపేంద్ర యాదవ్‌తో పవన్ సమావేశమయ్యారు. ఏపీ అటవీ శాఖకు సంబంధించిన కీలక అంశాలు, పలు ప్రాజెక్టులకు పర్యావరణ అనుమతులపై ప్రధానంగా చర్చించినట్లు తెలుస్తోంది.



సమావేశం ముగిసిన అనంతరం పవన్ మీడియాతో మాట్లాడారు. ఏపీకి సంబంధించిన కీలక ప్రతిపాదనలను సమర్పించినట్లు తెలిపారు. ఏపీ అటవీ శాఖ కోసం ఏర్పాటు చేస్తున్న 'అరణ్య భవన్'లో మానవ-వన్యప్రాణి ఘర్షణ నివారణ కేంద్రం(నాూచీఖహీూచీ), గ్రేట్ గ్రీన్ వాల్ మానిటరింగ్ సెంటర్, కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్, స్టేట్ టైగర్ మానిటరింగ్ సెంటర్ వంటి ఆధునిక సౌకర్యాల ఏర్పాటు చేయాలని కోరామన్నారు. అటవీ ప్రాంతాల్లో పులుల సంరక్షణ కోసం ప్రస్తుతం ఉన్న 90 బేస్ క్యాంపులను 150కు పెంచేందుకు అదనపు నిధులు కోరినట్లు పవన్ తెలిపారు. ఈ బేస్ క్యాంపుల ద్వారా సుమారు 300 మంది చెంచు యువతకు ఉపాధి అవకాశాలు లభించనున్నట్లు చెప్పారు. అటవీ ప్రాంతాల్లో గస్తీ నిర్వహణకు అవసరమైన మోటార్ బైకులు, డ్రై రేషన్ తదితర సౌకర్యాలకు కూడా కేంద్ర సహకారం కోరానని వెల్లడించారు. రాష్ట్రంలో పులుల సంఖ్య పెరగడంతో జన్యు వైవిధ్యం కాపాడేం దుకు ఇతర రాష్ట్రాల నుంచి ఆరు ఆడ పులులను తీసుకొచ్చేందుకు చర్చించామన్నారు. గోదావరి నదిలో కాలుష్య నివారణ చర్యల కోసం కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి బృందాన్ని పంపించాలని కేంద్రాన్ని కోరినట్లు పవన్ చెప్పారు. కాలుష్య స్థాయిని అంచనా వేసి తగిన నివారణ చర్యలు చేపట్టేందుకు కేంద్రం సహకరిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని 1,050 కిలోమీటర్ల తీరప్రాంతంలో సుమారు 450 కిలోమీటర్ల మేర మంగ్రూవ్, కాజూరినా, తాటి చెట్ల పెంపకం చేపడుతున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపడుతున్న పర్యావరణ పరిరక్షణ, అటవీ అభివృద్ధి కార్యక్రమాలకు కేంద్ర ప్రభుత్వం పూర్తి మద్దతు అందిస్తుందని కేంద్ర మంత్రి హామీ ఇచ్చినట్లు పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

### ఏపీలో జనసేన జాయినింగ్స్
## కమిటీ నియామకం

**అమరావతి:** జనసేన పార్టీలో కొత్తగా చేరేవారిని సమన్వయం చేసుకునేందుకు ప్రత్యేకంగా జాయినింగ్స్ కమిటీ ఏర్పాటు చేస్తున్నట్టు అధినేత పవన్ కల్యాణ్ తెలిపారు. 14 మంది సభ్యులతో ఆంధ్రప్రదేశ్ కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కమిటీలో కొత్తగా రాజ్యసభకు ఎంపికైన లింగమేనని రమేశ్‌తో పాటు ఎమ్మెల్యేలు బొలిశెట్టి శ్రీనివాస్, వంశీకృష్ణ శ్రీనివాస్, పంతం నానాజీ, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు కిలారి రోశయ్య, సామినేని ఉదయభాను, సీనియర్ నేతలు కొటికలపూడి చినబాబు,




హరిప్రసాద్, పెదపూడి విజయ్ కుమార్, కొరికాన రవికుమార్, వంపూరు గంగులయ్య, టీసీ వరుణ్, ఆరణి మదన్ సభ్యులుగా ఉంటారు. జనసేన పార్టీలో చేరేందుకు ఆసక్తి కనబరుస్తున్న విద్యావంతులు, సామాజికవేత్తలు, ఇతర పార్టీల నేతలతో పాటు తటస్థులను ఆహ్వానించేందుకు ఈ కమిటీ పని చేస్తుందన్నారు. త్వరలోనే జాయినింగ్స్ కమిటీ సమావేశం నిర్వహించి పార్టీలో చేరికలపై దిశానిర్దేశం చేయనున్నట్టు చెప్పారు. ఏపీ తరహాలోనే తెలంగాణలోనూ జాయినింగ్స్ కమిటీ నియామకానికి సన్నాహాలు చేస్తున్నట్లు పవన్ తెలిపారు.

### మొహరం పండుగకు పోలీసుల...

# అనుమతి తప్పనిసరి

**- ఎస్సై దిలీప్ కుమార్ గురజాల**

**హొళగుంద జూన్ 16 సూర్య న్యూస్ :** మండలంలోని ఆయా గ్రామాలలో పీర్ల పండుగ మొహరం సందర్భంగా పండుగ నిర్వహించే ముజావర్లు మరియు గ్రామ పెద్దలు



పండుగకు పోలీసు అనుమతిని తప్పకుండా తీసుకోవాలని ఎస్ఐ దిలీప్ కుమార్ గురజాల అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ పీర్ల పండుగను గ్రామాలలో మతసామరస్యంతో, పరస్పర గౌరవంతో, నిర్వహించుకోవాలని,ఎట్టి పరిస్థితుల్లోనూ మత విద్వేషాలను, రెచ్చగొట్టే వ్యాఖ్యలు కానీ, చర్యలు కానీ ,చేయరాదని, గ్రామంలో శాంతిభద్రతలకు భంగం కలిగించే గొడవలు వాగ్వాదాలు కొట్లాటలు చేయరాదని ,సోషల్ మీడియా ద్వారా తప్పుడు వార్తలు పుకార్లు అభ్యంతరకర పోస్టులు లేదా సందేశాలను ప్రచారం చేయకుండా నిర్వాహకులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పండుగ సమయంలో పచ్చని చెట్లు ప్రభుత్వ లేదా ప్రైవేట్ ఆస్తులను ధ్వంసం చేయరాదని మద్యం సేవించి లేదా మత్తు పదార్థాల ప్రభావంలో పండుగ కార్యక్రమాలలో పాల్గొన రాదని సూచించారు. పండుగలో డీజేలు సౌండ్ సిస్టంలకు ఎటువంటి అనుమతులు లేవని రోడ్లపై అడ్డంకులు సృష్టించరాదని మరియు అత్యవసర వాహనాలు రాకపోకలకు సహకరించాలని, ఆయుధాలు కర్రలు కత్తులు లేదా ప్రమాదకరవస్తువులు పండుగ సందర్భంగా అలా ఆడేటప్పుడు పట్టుకోరాదన్నారు. గ్రామ పెద్దలు మత పెద్దలు మరియు యువకులు శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసు వారికి సహకరించాలని సూచించారు. అలాగే పోలీసు వారు సూచించిన ఏ సూచన నైనా ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

### జాతీయ బ్రాండ్ అంబాసిడర్ సోమిశెట్టి సరళకు

# కేంద్ర ప్రభుత్వ అవార్డు

**జూన్ 25న న్యూఢిల్లీలో పురస్కార బహూకరణ**

**ధర్మవరం జూన్ 15 సూర్య న్యూస్:** భారత ప్రభుత్వ సాంస్కృతిక మంత్రిత్వ శాఖ ( సి సి ఆర్ టి ) నిర్వహించిన ప్రతిష్టాత్మక 'డిజిటల్ డిస్ట్రిక్ట్ రెపోసిటరీ' ( డిడిఆర్ ) ప్రాజెక్ట్







ముగింపు వేడుకల్లో భాగంగా, ప్రాజెక్ట్ జాతీయ బ్రాండ్ అంబాసిడర్, ప్రముఖ చారిత్రక పరిశోధకురాలు శ్రీమతి సోమి శెట్టి సరళకు కేంద్ర ప్రభుత్వం నుండి అరుదైన పురస్కార ఆహ్వానం అందింది. దేశంలోనే అత్యధికంగా 228 పరిశోధ నాత్మక చారిత్రక వ్యాసాలను సమర్పించి రికార్డు సృష్టించినందుకు గాను, జూన్ 25న న్యూఢిల్లీలో జరిగే జాతీయ సదస్సులో కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ ఉన్నతాధికారుల చేతుల మీదుగా ఆమెకు ఘన సన్మానం, అవార్డు బహూకరణ జరగనుంది. దేశ వ్యాప్తంగా తన తోటి రచయితల తో పాటు గా అరుదైన గౌరవాన్ని అందుకోబోతున్నది. శ్రీమతి సరళ పుట్టినరోజు నాడే ఈ అధికారిక ఆహ్వానం అందడం విశేషం.

**సరళతో పాటు ఢిల్లీ వెళ్లనున్న ప్రముఖులు:**

కేంద్ర మంత్రిత్వ శాఖ ప్రత్యేక అనుమతి మేరకు ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమానికి శ్రీమతి సోమిశెట్టి సరళతో పాటు ఆంధ్రప్రదేశ్ నుండి ఇద్దరు ప్రముఖులు ఢిల్లీ వెళుతున్నారు. అనంతపురం జిల్లా పెద్దవడుగూరు నివా సి, 91 ఏళ్ల వృద్ధ స్వాతంత్ర్య సమరయోధులు శ్రీ ఎద్దుల సూర్యనారాయణ రెడ్డి, విజ యవాడకు చెందిన 3 తరాల స్వాతంత్ర్య యోధుల కుటుంబ వారసులు శ్రీ రాంపిళ్ళ జయప్రకాష్ (61) ఈ పర్యటనలో పాల్గొని కేంద్ర ప్రభుత్వ గౌరవాన్ని అందుకోనున్నారు. జాతీయ వేదికపై మన ప్రాంతానికి ఈ గౌరవం దక్కడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# సంక్షేమం సూపర్ హిట్..

**అభివృద్ధి మెగా హిట్‌గా కూటమి పాలన**

**డీసీఎంఎస్ చైర్మన్ వై. నాగేశ్వరరావు యాదవ్**

**కర్నూలు జూన్ 16 సూర్య న్యూస్:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తూ ముందుకు సాగుతోందని డీసీఎంఎస్





చైర్మన్ వై. నాగేశ్వరరావు యాదవ్ అన్నారు. కర్నూలు నగరంలోని బైరెడ్డి ఫంక్షన్ హాల్‌లో జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ ఆధ్వర్యంలో నిర్వహించిన "రెండేళ్ల కూటమి పాలన -- అభివృద్ధి, సంక్షేమం" కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమానికి జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీలు, ఎమ్మెల్యేలు, రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రధాన హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం విజయవంతమైందన్నారు. ప్రజలకు సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అందించడంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా అమలు చేస్తోందని తెలిపారు. ఈ రెండేళ్లలో సంక్షేమం సూపర్ హిట్‌గాఅభివృద్ధి మెగా హిట్‌గా నిలిచిందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో రాష్ట్రాన్ని విధ్వంసం నుంచి వికాసం వైపు తీసుకెళ్లే చర్యలు చేపట్టారని అన్నారు. అదుపు తప్పిన వ్యవస్థలను గాడిలో పెట్టి పరిపాలనలో పారదర్శకత, ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యం కల్పించడంలో కూటమి ప్రభుత్వం సఫలమైందని తెలిపారు. ప్రజల విశ్వాసాన్ని సంపాదించడం ఈ రెండేళ్ల పాలనలో సాధించిన అతిపెద్ద విజయమని నాయకులు పేర్కొన్నారు.

# శివనామస్మరణల నడుమ శ్రీశైలంలో స్వర్ణరథోత్సవ వైభవం

**శ్రీశైలం(దేవస్థానం) జూన్ 16 సూర్య న్యూస్:** ఆరుద్రా నక్షత్రాన్ని పురస్కరించుకుని మంగళవారం శ్రీస్వామి అమ్మవార్లకు స్వర్ణరథోత్సవం నిర్వహించబడింది. కాగా ఆరుద్రోత్సవంలో భాగంగా వేకువజామున శ్రీస్వామివారికి మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం,అన్నాభిషేకం, విశేషపూజలు నిర్వహించబడ్డాయి. అనంతరం స్వర్ణరథోత్సవం జరిపించబడింది. ఈ స్వర్ణరథోత్సవంలో ముందుగా దేశం శాంతి సౌభాగ్యాలతో విలసిల్లాలని, అతివృష్టి అనావృష్టి నివారించబడాలని, ప్రకృతి వైపరీత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి దేశం పాడిపంటలతో తులతూగాలని, జనులందరికీ ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాల మరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్ని ప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలంటూ ఆలయ అర్చకులు లోకకల్యాణానికాంక్షిస్తూ సంకల్పాన్ని పఠించారు. తరువాత రథారూఢులైన శ్రీస్వామి అమ్మవార్లకు విశేషపూజలు జరిపించబడ్డాయి. అనంతరం భక్తుల శివనామస్మరణతో వేదమంత్రాల నడుమ ఉదయం గం.7.30లకు ఈ స్వర్ణరథోత్సవం ప్రారంభమైంది. గంగాధర మండపం నుంచి నందిమండపం వరకు తిరిగి





అక్కడి నుండి నంది మండపం వరకు ఈ రథోత్సవాన్ని జరిపించడం జరిగింది. సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా రథోత్సవంలో పలు కళా బృందాల కోలాటం, తప్పెట చిందులు, మొదలైన జానపద కళారూపాలు కూడా ఏర్పాటు చేయబడ్డాయి. ఈ కార్యక్రమములో కార్య నిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు దంపతులు, ధర్మకర్తల మండలి సభ్యురాలు జిల్లెల శ్రీదేవి, సహాయ కార్యనిర్వహణాధికారి జి. స్వాములు అర్చకస్వాములు, పలువిభాగాల అధికారులు, పర్యవేక్షకులు, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

### గంజాయి విక్రయిస్తున్న...

# ఇద్దరు పెడ్లర్లు అరెస్ట్

**ఆరుగురు వినియోగదారులు అదుపులోకి**

**600 గ్రాముల గంజాయి, స్కూటీ స్వాధీనం**

**నిడదవోలు జూన్ 16 సూర్య న్యూస్:** పట్టణంలో గంజాయి విక్రయాలు నిర్వహిస్తున్న ఇద్దరు పెడ్లర్లతో పాటు వినియోగదారులను పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి



600 గ్రాముల గంజాయి, రూ.6 వేల నగదు, ఒక హోండా యాక్టివా స్కూటీని స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం, నిడదవోలు పట్టణంలోని సాయి స్కూల్ రోడ్డులోని పోల్ట్రీ ఫారం సమీపంలో గంజాయి విక్రయాలు జరుగుతున్నాయన్న సమాచారంతో పోలీసులు మంగళవారం సాయంత్రం దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా రాజమహేంద్రవరం, సామిశ్రగూడెం ప్రాంతాలకు చెందిన తలాడ సాయి అజయ్, షేక్ రహీంలను గంజాయి విక్రయిస్తున్న సమయంలో అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద ఉన్న 500 గ్రాముల గంజాయి, రూ.5 వేల నగదు, హోండా యాక్టివా స్కూటీని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం విచారణలో భాగంగా గంజాయి కొనుగోలు చేసిన మరో ఆరుగురు వినియోగదారులను గుర్తించి పట్టుకున్నారు. వారి వద్ద నుంచి మరో 100 గ్రాముల గంజాయి, రూ.1,000 నగదు స్వాధీనం చేసుకున్నారు. మొత్తంగా ఎనిమిది మందిపై నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోపిక్ సబ్‌స్టాన్సెస్ (ఎన్‌డీపీఎస్) చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఆపరేషన్‌ను నిడదవోలు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పివిజి తిలక్ పర్యవేక్షణలో ఎస్ఐ జగన్మోహన్ మరియు జయరాజ్ బృందం నిర్వహించింది.

### టీటీడీ అన్నప్రసాదం ట్రస్టుకు...

# రూ.10 లక్షల విరాళం

**తిరుమల జూన్ 16 సూర్య న్యూస్:** ఒంగోలుకు చెందిన విజన్ ఆటోమొబైల్స్ సంస్థ అధినేత మంగళవారం తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) నిర్వహిస్తున్న శ్రీ



వెంకటేశ్వర అన్నప్రసాదం ట్రస్టుకు రూ.10 లక్షల విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా టీటీడీ అదనపు కార్యనిర్వహణాధికారి (అదనపు ఈవో) సీహెచ్ వెంకయ్య చౌదరికి విరాళానికి సంబంధించిన డిమాండ్ డ్రాఫ్ట్ (డీడీ)ను అందజేశారు. భక్తులకు నిత్యం ఉచితంగా అన్నప్రసాదం అందించే మహత్తర సేవలో భాగస్వామ్యం కావడం ఆనందంగా ఉందని దాత పేర్కొన్నారు. టీటీడీ అధికారులు దాతకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, అన్నప్రసాదం ట్రస్టుకు అందుతున్న విరాళాలు సేవా కార్యక్రమాల విస్తరణకు దోహదపడతాయని తెలిపారు.

### అయినవిల్లి విఘ్నేశ్వర స్వామిని దర్శించుకున్న...

## కాకినాడ రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు దంపతులు

**కాకినాడ బ్యూరో జూన్ 16 సూర్య న్యూస్ :** ప్రముఖ పుణ్యక్షేత్రం అయిన అయినవిల్లి శ్రీ సిద్ధి వినాయక (విఘ్నేశ్వర) స్వామి కాకినాడ రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు దంపతులు మంగళవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దేవాలయానికి చేరుకున్న రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు దంపతులకు ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన



రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు దంపతులు రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలనిరాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని స్వామివారిని పూజించారు.. అనంతరం ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనాలు అందించి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణాధికారి సత్యనారాయణ రాజు రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబుకు స్వామివారి చిత్రపటాన్ని జ్ఞాపికగా అందజేశారు. ఆలయ విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు గుత్తుల సాయి, జిల్లా ప్రధాన కార్యదర్శి గంధం పల్లంరాజు, రాజోలు టీడీపీ ఇన్‌చార్జ్ గొల్లపల్లి అమూల్య, మున్సిపల్ మాజీ చైర్మన్ చిక్కాల గణేష్, బీజేపీ నాయకులు యాళ్ల దొరబాబు, తాడి నరసింహారావు, మోకా సుబ్బారావు, గన్నవరం కోఆర్డినేటర్ టి.వి. సత్యనారాయణ, మద్దాల సుబ్బారావు, చిట్టూరి శ్రీను, మద్దాల రాజా, తిక్కిరెడ్డి వాసు, గనిశెట్టి అరవింద్, భజరంగ్ దళ్ నాయుడు, మండేల బాబీ తదితరులు పాల్గొన్నారు.

# కుప్పంలో ఎస్ఐఆర్ జోరు..!

**అర్హులంతా ఓటరుగా నమోదు కావాలి : 12 వ వార్డు ఇంచార్జ్ రవి**

**కుప్పం టౌన్ జూన్ 16 సూర్య న్యూస్:** ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం (ఎస్ఐఆర్)లో భాగంగా కుప్పం మున్సిపల్ పరిధిలోని ఎన్టీఆర్ కాలనీ, షికారి కాలనీ మరియు తదితర ప్రాంతాల్లో మంగళవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 12వ వార్డు ఇంచార్జ్ రవి, యూనిట్ ఇన్‌చార్జి సుబ్రమణి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో 12వ వార్డు అధ్యక్షులు ఇర్ఫాన్ మరియు స్థానిక తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు




ఓటర్ల జాబితాను పరిశీలించి అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని ప్రజలకు సూచించారు. 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న యువత తప్పనిసరిగా ఓటరు జాబితాలో తమ పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. అలాగే ఓటర్ల జాబితాలో పేర్లు లేకపోయిన వారు, వివరాల్లో మార్పులు ఉన్న వారు సంబంధిత అధికారులను సంప్రదించి సవరణలు చేయించుకోవాలని తెలిపారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి అర్హ పౌరుడు ఓటరుగా నమోదు కావడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయవచ్చని నాయకులు పేర్కొన్నారు. ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను పరిశీలిస్తూ ఎస్ఐఆర్ కార్యక్రమం ప్రాముఖ్యతను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, బూత్ ఇన్‌చార్జీలు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఓటు హక్కు ప్రతి పౌరుడి బాధ్యత

**అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటర్లుగా నమోదు చేసుకోవాలి ...టీడీపీ యువ నాయకులు సింగారెడ్డి శివకృష్ణారెడ్డి**

**వేంపల్లె జూన్ 16 సూర్య న్యూస్:** భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు వేంపల్లె మండలంలో ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమం ప్రారంభమైందని, అర్హులైన ప్రతి పౌరుడు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ పేర్లను ఓటర్ల జాబితాలో నమోదు చేసుకోవాలని టీడీపీ యువ నాయకుడు సింగారెడ్డి శివకృష్ణారెడ్డి (బుజ్జి) పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శివకృష్ణా రెడ్డి వేంపల్లె పట్టణంలో ఇంటింటికి వెళ్లి ఓటర్ల జాబితా సవరణ ను పరిశీలించారు. అనంతరం సింగారెడ్డి శివకృష్ణా రెడ్డి మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, 2026 జూలై 1 నాటికి 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న యువతీ యువకులు తప్పనిసరిగా కొత్త ఓటర్లుగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఓటర్ల జాబితాలో ప్రతి అర్హుడి పేరు ఉండేలా చూడటంతో పాటు, మరణించిన వారు, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన వారు, చిరునామా మార్చుకున్న వారు, నకిలీ నమోదులను తొలగించడం ఈ ప్రత్యేక సవరణ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఓటర్లు తమకు అందజేసిన



లెక్కింపు పత్రాలను పూర్తిగా నింపి, అవసరమైన ధ్రువపత్రాలతో సంబంధిత బూత్ స్థాయి అధికారులకు (బీఎల్ఓ) అందజేయాలని కోరారు. అలాగే తమ పేరు, చిరునామా, వయస్సు, ఇతర వివరాలు సరిగ్గా నమోదయ్యాయో లేదో ఒకసారి పరిశీలించుకోవాలని సూచించారు. ఏవైనా పొరపాట్లు ఉంటే వెంటనే సవరించుకునే అవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు. ఇంటింటికి వచ్చే బీఎల్ఓలకు ప్రజలు పూర్తి సహకారం అందించాలని, ఖచ్చితమైన మరియు నిష్పక్షపాత ఓటర్ల జాబితా తయారీలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, ప్రజాస్వామ్య స్ఫూర్తికి అనుగుణంగా కొనసాగాలంటే సరైన ఓటర్ల జాబితా ఎంతో కీలకమని పేర్కొన్నారు. యువత తమ ఓటు హక్కును వినియోగించుకోవడం ద్వారా దేశ నిర్మాణంలో భాగస్వాములు కావచ్చని, ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడంలో ఓటర్ల పాత్ర అత్యంత ముఖ్యమని సింగారెడ్డి శివకృష్ణారెడ్డి అన్నారు. అర్హులైన ఒక్కరు కూడా ఓటరు నమోదు ప్రక్రియకు దూరంగా ఉండకూడదని, ప్రతి కుటుంబం ఈ కార్యక్రమాన్ని బాధ్యతగా తీసుకుని సహకరించాలని సింగారెడ్డి శివకృష్ణా రెడ్డి కోరారు.

## దుర్గమ్మను దర్శించుకున్న... కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి

**ఏపీ బీజేపీ అధ్యక్షుడు పీ వీ ఎన్ మాధవ్, ఎమ్మెల్యే సుజనా చౌదరి**

**ప్రత్యేక పూజల్లో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందిన కేంద్రమంత్రి.**

**స్వాగతం పలికిన ఆలయ చైర్మన్ బొర్రా రాధాకృష్ణ గాంధీ, ఈవో శీనా నాయక్**

**విజయవాడ జూన్ 16 సూర్య న్యూస్:** కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం మరియు ప్రజా పంపిణీ శాఖ మంత్రి ప్రలహాద్ జోషి మంగళవారం.విజయవాడలోని



ఇంద్రకీలాద్రిపై కొలువైన శ్రీ కనకదుర్గమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. కేంద్ర మంత్రి వెంట విజయవాడ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే యల మంచిలి. సత్యనారాయణ చౌదరి, ఆంధ్రప్రదేశ్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీన్ మాధవ్ , బీజేపీ జిల్లా అధ్యక్షుడు అడ్డురి శ్రీరామ్ , తదితరులు ఇంద్రకీలాద్రికి చేరుకున్నారు.దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ బొర్రా రాధాకృష్ణ గాంధీ , కార్యనిర్వహణాధికారి వి.కె. శీనా నాయక్ కేంద్రమంత్రికి ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారి దర్శనం ఏర్పాట్లు చేయగా అమ్మవారికి కేంద్రమంత్రి ప్రత్యేక పూజలను నిర్వహించారు. దర్శనానంతరం ఆలయ వేదపండితులు కేంద్రమంత్రి ప్రహ్లద్ జోషికి వేదాశీర్వచనం అందించగా దుర్గగుడి చైర్మన్ బోర్ర రాధాకృష్ణ ఈవో శీనా నాయక్ లు అమ్మవారి ప్రసాదాలు, శేషవస్త్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు అవ్వారు బుల్లబ్బాయి శ్రీనివాసరావు రావు, రాఘవ రాజు, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పేరుతో... భూ దోపిడీ జరుగుతోంది

**- సీపీఐ(ఎం) నేత కె. లోకనాథం**

**దేవనకొండ జూన్ 16 సూర్య న్యూస్:** దేశంలో,రాష్ట్రంలో అభివృద్ధి పేరుతో భూములు, పేదలు, మధ్యతరగతి ప్రజలపై భారీ దోపిడీ జరుగుతోందని సీపీఐ(ఎం) రాష్ట్ర ప్రధాన




కార్యదర్శి కె. లోకనాథం ఆరో పించారు. మండల కేంద్రంలోని సీఐటీయూ భవన్‌లో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షుడు బి. వీరశేఖర్ అధ్యక్షతన మంగళ వారం నిర్వహించారు. ఈ సందర్భంగా లోకనాథం మాట్లాడుతూ కేంద్రంలోని మోదీ ప్రభుత్వం దేశ సంపదను కొద్దిమంది కార్పొరేట్ గుత్తాధిపతులకు కట్టబెడుతూ ప్రజా ధనాన్ని వారి చేతుల్లోకి మళ్లిస్తోందని విమర్శించారు. ప్రజల ప్రయోజనాల కంటే కార్పొరేట్ వర్గాల ప్రయోజనాలకే ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందన్నారు. దేశ విదేశాంగ, ఆర్థిక విధానాలు అమెరికా సామ్రాజ్యవాద ప్రయోజనాలకు అనుగుణంగా మారుతున్నాయని ఆరోపించారు.నిత్యావసర వస్తువుల ధరలు, వంటగ్యాస్, పెట్రోల్, డీజిల్, విద్య, వైద్యం ఖర్చులు సామాన్య ప్రజలకు భారంగా మారాయని పేర్కొన్నారు. యువత నిరుద్యోగంతో ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వం ప్రచార కార్యక్రమాలకే పరిమితమైందని విమర్శించారు.గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని బలహీనపరుస్తూ కొత్త విధానాలు తీసుకొస్తున్నారని, ఇది గ్రామీణ పేదల ఉపాధి హక్కులపై ప్రభావం చూపుతుందని అన్నారు. గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులు, పరిశ్రమలు, ఎక్స్‌ప్రెస్‌వేలు, గనుల విస్తరణ పేర్లతో రైతులు, వ్యవసాయ కార్మికులు, ఆదివాసీల భూములను స్వాధీనం చేసుకుని కార్పొరేట్ సంస్థలకు అప్పగిస్తున్నారని ఆరోపించారు.భూమి కోల్పోయిన ప్రజలు ఉపాధి, జీవనాధారం కోల్పోయి వలస కార్మికులుగా మారుతున్నారని పేర్కొన్నారు. భూమి స్వాధీనం చర్యలను గ్రామ స్థాయిలోనే అడ్డుకోవాలని, భూమి, ఉపాధి, అటవీ హక్కుల పరిరక్షణ కోసం గ్రామాలను పోరాట కేంద్రాలుగా మార్చాలని పిలుపునిచ్చారు.వ్యవసాయ కార్మికులు, పేద రైతులు, దళితులు, గిరిజనులు, మహిళలు, యువత ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని లోకనాథం అన్నారు. భూమి హక్కులు, ఉపాధి హక్కులు, రాజ్యాంగ పరిరక్షణ కోసం ఉద్యమాలను మరింత విస్తరించాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కేవీ నారాయణ, జిల్లా నాయకులు లింగన్న, నాగన్న, తిక్కన్న, బాలకృష్ణ,శ్రీరాములు, మండల కార్యదర్శులు బుజ్జులు,శికామణి, శ్రీనివాసులు, కృష్ణ, మహబూబ్ బాషా,యూసుఫ్ బాషా, ఈరన్న, మధు,గోపాల్,నాగేంద్ర, దేవేంద్ర, రవి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినులకు రోడ్డు భద్రత, సైబర్ నేరాలపై అవగాహన

**కుప్పం జెడ్పీహెచ్ బాలికల పాఠశాలలో పోలీసుల ప్రత్యేక కార్యక్రమం**

**కుప్పం (టౌన్) జూన్ 16 సూర్య న్యూస్:** విద్యార్థినులు సమాజంలో సురక్షితంగా ఉండటంతో పాటు చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని కుప్పం రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మల్లేష్




యాదవ్ సూచించారు. మంగళవారం కుప్పం పట్టణంలోని జెడ్పీహెచ్ బాలికల పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు వెంకటేష్ బాబు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులను ఉద్దేశించి మాట్లాడిన సీఐ మల్లేష్ యాదవ్, రోడ్డు ప్రమాదాలను నివారించడంలో ట్రాఫిక్ నియమాల పాటన ఎంతో ముఖ్యమని తెలిపారు. ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే సమయంలో హెల్మెట్ ధరించడం, రోడ్డు దాటేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవడం, ట్రాఫిక్ సంకేతాలను తప్పనిసరిగా పాటించడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. అలాగే మహిళలు, బాలికల భద్రతకు సంబంధించిన చట్టాలు, రక్షణ చర్యల గురించి వివరించారు. సైబర్ నేరాలు రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో సోషల్ మీడియా వినియోగంలో అప్రమత్తంగా ఉండాలని, వ్యక్తిగత వివరాలు, ఓటీపీలు, బ్యాంకు సమాచారం ఎవరికీ తెలియజేయవద్దని సూచించారు. ఆన్‌లైన్ మోసాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని విద్యార్థినులకు వివరించారు. బాలల రక్షణ కోసం అమలులో ఉన్న పోక్సో చట్టం గురించి అవగాహన కల్పించిన సీఐ, మంచి స్పర్శ, చెడు స్పర్శ మధ్య తేడాలను విద్యార్థినులకు వివరించారు. ఎలాంటి అనుచిత ప్రవర్తన ఎదురైనా వెంటనే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. అదేవిధంగా ధైర్యస్పర్శ కార్యక్రమం ద్వారా మహిళలు, బాలికలకు అందుబాటులో ఉన్న సహాయ సేవలు, అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన చర్యలపై కూడా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

## తిరుమలలో భక్తుల లగేజీ భద్రతకు ఆధునిక ఏర్పాట్లు

**ఉచిత డిపాజిట్-డెలివరీ సేవలను వినియోగించుకోవాలని టీటీడీ విజ్ఞప్తి**

**తిరుమల జూన్ 16 సూర్య న్యూస్:** శ్రీవారి దర్శనార్థం తిరుమలకు విచ్చేసే లక్షలాది మంది భక్తుల సౌకర్యార్థం







తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) లగేజీ, బ్యాగులు, సెల్‌ఫోన్ల భద్రత కోసం ఆధునిక డిపాజిట్--డెలివరీ వ్యవస్థను సమర్థవంతంగా నిర్వహిస్తోంది. తిరుమలతో పాటు కాలినడక మార్గాల్లో మొత్తం 65 కౌంటర్ల ద్వారా 345 మంది సిబ్బంది మూడు షిఫ్టుల్లో నిరంతర సేవలు అందిస్తున్నారు. టీటీడీ అందిస్తున్న ఈ ఉచిత సేవలకు భక్తుల నుంచి విశేష స్పందన లభిస్తోంది. ఈ ఏడాది ఏప్రిల్, మే నెలల్లో కలిపి రికార్డు స్థాయిలో 51.38 లక్షల మంది భక్తులు తమ లగేజీని డిపాజిట్ చేశారు. గత ఏడాది ఏప్రిల్‌తో పోలిస్తే 2.39 లక్షలు, మే నెలతో పోలిస్తే 4.41 లక్షల అదనపు లగేజీ డిపాజిట్లు నమోదయ్యాయి.తిరుమలలో భక్తుల రద్దీ పెరిగిన నేపథ్యంలో గత మూడు రోజుల్లోనే 3.41 లక్షల మంది ఈ ఉచిత లగేజీ సేవలను వినియోగించుకోవడం విశేషం.

**కాలినడక భక్తులకు ప్రత్యేక సౌకర్యం:** అలిపిరి, శ్రీవారి మెట్టు మార్గాల ద్వారా కాలినడకన తిరుమలకు చేరుకునే భక్తుల కోసం ప్రత్యేక లగేజీ డిపాజిట్ కేంద్రాలను టీటీడీ ఏర్పాటు చేసింది. అలిపిరిలో 5 కౌంటర్లు, శ్రీవారి మెట్టులో 2 కౌంటర్ల ద్వారా భక్తులకు సేవలు అందుతున్నాయి. డిపాజిట్ చేసిన లగేజీని తిరుమలలోని డెలివరీ కేంద్రాల్లో సులభంగా పొందే సదుపాయం కల్పించారు.

**తిరుమలలో విస్తృత డిపాజిట్ కేంద్రాలు:** ఫ్రీ హాల్, వైకుంఠం క్యూ కాంప్లెక్స్, నారాయణగిరి షెడ్లు, డీడీ హాల్, రూ.300 దర్శన హాల్ తదితర ప్రాంతాల్లో లగేజీ, సెల్‌ఫోన్ డిపాజిట్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. అదేవిధంగా కల్యాణకట్ట, సుపథం, శ్రీవాణి ట్రస్ట్, సీనియర్ సిటిజన్లు, దివ్యాంగుల కోసం ప్రత్యేక కౌంటర్లు కూడా అందుబాటులో ఉన్నాయి.

**ఒక నిమిషంలో లగేజీ అందజేత:** భక్తులు లగేజీ డిపాజిట్ చేసే సమయంలో ఫేస్ రికగ్నిషన్ టెక్నాలజీ ఆధారంగా క్యూఆర్ కోడ్ రూపొందించి బ్యాగుపై ప్రత్యేక స్టిక్కర్ అమర్చుతారు. అనంతరం భక్తులకు టోకెన్ స్లిప్ అందజేస్తారు. డెలివరీ సమయంలో ఆ టోకెన్ చూపించగానే సంబంధిత లగేజీని గుర్తించి ఒక నిమిషంలోపు భక్తులకు అందించే విధంగా వ్యవస్థను రూపొందించారు.

**టీటీడీ విజ్ఞప్తి:** తిరుమలకు వచ్చే భక్తులు తమ వద్ద ఉన్న లగేజీ, బ్యాగులు, సెల్‌ఫోన్లను అధికారిక డిపాజిట్ కేంద్రాల్లో భద్రపరచి టోకెన్ ఆధారంగా తిరిగి పొందాలని టీటీడీ కోరింది. లక్షలాది మంది భక్తుల సౌకర్యం కోసం ఈ సేవలు పూర్తిగా ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపింది.

## రాయితీ విత్తనాల పంపిణీకి శ్రీకారం..

**రైతులకు అందుబాటులో వేరుశనగ, కంది విత్తనాలు**

**యాడికి జూన్ 16 సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని రైతు సేవా కేంద్రంలో రైతులకు రాయితీపై వేరుశనగ, కంది విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం



ప్రజాప్రతినిధులు ప్రారంభించారు.రాష్ట్ర ప్రభుత్వం రైతులకు నాణ్యమైన వేరుశనగ విత్తనాలతో పాటు ఆత్మనిర్భర పథకం కింద సరికొత్త కంది వంగడమైన ఎల్ఆర్‌జీ-133-33 రకాన్ని రాయితీపై అందిస్తున్నట్లు అధికారులు తెలిపారు. వర్షాకాల సాగుకు అవసరమైన విత్తనాలను సకాలంలో అందుబాటులోకి తీసుకురావడం ద్వారా రైతులకు ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం అందిస్తున్న రాయితీ విత్తనాలను సద్వినియోగం చేసుకుని అధిక దిగుబడులు సాధించాలని సూచించారు. వ్యవసాయ శాఖ అందిస్తున్న సేవలను వినియోగించుకోవాలని కోరారు.కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు ఉమాదేవి మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య,మండల కన్వీనర్ దడియాల ఆదినారాయణ,మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ హరి, యాడికి సొసైటీ అధ్యక్షుడు చలమా రెడ్డి, వేములపాడు సొసైటీ అధ్యక్షురాలు నాగమణి రెడ్డి,రుద్రమ నాయుడు, మండల వ్యవసాయ అధికారి మహబూబ్ బాషా, గ్రామ వ్యవసాయ అధికారులు రాంబాబు, నాగలక్ష్మి తదితరులు, రైతులు పాల్గొన్నారు.

## నూతన డీఎస్పీకి అభినందనలు తెలిపిన... ఏపీయూడబ్ల్యూజే

**కర్నూలు జూన్ 16సూర్య న్యూస్:** కర్నూలు డీఎస్పీ గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన కేవీ రాఘవేంద్ర ను మంగళవారం ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ (×జీఖ) జాతీయ




కార్యవర్గ సభ్యులు, ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు ఈ. ఎన్.రాజు, రాష్ట్ర సమితి సభ్యులు వైవీ కృష్ణా రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షుడు దస్తగిరి, కార్యవర్గ సభ్యులు మధు కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాల్లో కర్నూలు నగరం ఒక్కటి, ప్రజలు అన్నిటికి దూరంగా ఉంటూ అభివృద్ధి వైపు పరుగులు పెడుతున్నారని, ప్రశాంతమైన నగరంలో పోస్టింగ్ రావడం నిజంగా అభినందనీయం అన్నారు. తమ వంతు కూడా అన్ని రకాలుగా సహకరిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సభ్యులు హుస్సేన్, కుమార్ తదితరులు ఉన్నారు.

## సంజయ్ నగర్ డంపింగ్ యార్డ్ ప్రాంతంలో రూ.4 కోట్లతో రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే వనమాడి కొండబాబు శంకుస్థాపన

**కాకినాడ బ్యూరో జూన్ 16సూర్య న్యూస్ :** కాకినాడ నగర అభివృద్ధిలో కీలకమైన సంజయ్ నగర్ డంపింగ్ యార్డ్ ప్రాంతంలోని 700 మీటర్ల రోడ్డు నిర్మాణ పనులకు సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు మంగళ






వారం శంకుస్థాపన చేశారు. సుమారు రూ.4 కోట్ల వ్యయంతో చేపట్టనున్న ఈ రహదారి నిర్మాణ పనులకు కొబ్బరికాయ కొట్టి ఆయన పనులను ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొండబాబు మాట్లాడుతూ, సర్పవరం జంక్షన్ నుండి పాత పోర్టు పోలీస్ స్టేషన్ వరకు స్మార్ట్ సిటీ నిధులతో రహదారి నిర్మాణం గతంలో చేపట్టినప్ప టికీ, మధ్యలో ఉన్న సంజయ్ నగర్ డంపింగ్ యార్డు కార ణంగా సుమారు 700 మీటర్ల మేర రోడ్డు నిర్మాణం నిలిచి పోయిందన్నారు. దీంతో ప్రజలు, వాహనదారులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.డంపింగ్ యార్డును తరలించేందుకు గతంలో పెద్దాపురం ప్రాంతంలో 12 ఎకరాల స్థలాన్ని గుర్తించినప్పటికీ, అప్పటి రాజకీయ పరిస్థితులు మరియు కొంత మంది వైసీపీ నాయకుల అడ్డంకుల కారణంగా ఆ ప్రక్రియ ముందుకు సాగలేదని ఆయన ఆరోపించారు. లేదంటే అప్పుడే డంపింగ్ యార్డును అక్కడికి తరలించి ఈ రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేసేవారమన్నారు.వైసీపీ పాలనలో ప్రజలపై చెత్త పన్ను విధించి భారం మోపారని విమర్శించిన ఎమ్మెల్యే, ప్రస్తుతం తమ ప్రభుత్వం నగర సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తోందన్నారు. సంజయ్ నగర్ డంపింగ్ యార్డులో పేరుకుపోయిన ఘన వ్యర్థాలను త్వరలోనే జిందాల్ సంస్థ ఏర్పాటు చేస్తున్న వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్‌కు తరలించే చర్యలు చేపడుతున్నామని తెలిపారు. డంపింగ్ యార్డు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు నగర ప్రజలకు మెరుగైన పారిశుధ్య వాతావరణం కల్పించేందుకు కృషి చేస్తున్నామన్నారు.ఈ 700 మీటర్ల రోడ్డు నిర్మాణం పూర్తయితే సర్పవరం జంక్షన్ నుంచి పాత పోర్టు పోలీస్ స్టేషన్ వరకు రాకపోకలు మరింత సులభతరం అవుతాయని, పరిసర ప్రాంతాల అభివృద్ధికి కూడా ఇది దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ, సూపరింటెండింగ్ ఇంజనీర్ పీ. వెంకట్రావు, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృథ్వీ చరణ్, నాయకులు తుమ్మల సునీత రమేష్, అల్లం రాజు, ఏరిపిల్లి రాము, మూగు రాజు, చోడిపిల్లి సతీష్, లూటికుర్తి మోహన్, మోసా పేతురు, గాది శివ, తదితరులు పాల్గొన్నారు.

## పేదల ఇళ్ల స్థలాల కోసం వైఎస్సార్సీపీ పోరాటం

**జగన్ కలిసిన దాడిశెట్టి రాజా దవులూరి దొరబాబు**

**కాకినాడ/ పెద్దాపురం జూన్ 16 సూర్య న్యూస్ :** పెద్దాపురం నియోజకవర్గంలో పేదల ఇళ్ల స్థలాలను లాక్కుంటూ ప్రభుత్వం చేస్తున్న అన్యాయాల పై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ని తాడేపల్లిలో కలిశారు. మాజీ మంత్రి దాడిశెట్టి రాజా, నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ దవులూరి దొరబాబు జగన్ వివరించిన ముఖ్య సమస్యలరామేశ్వరం మెట్ట లేఅవుట్ 11 గ్రామాలకు చెందిన 2,300 మంది పేదల ఇళ్ల స్థలాలను చెత్త ప్లాంట్ కోసం తీసుకోవడం దారుణం ?జీ.రాగంపేట లేఅవుట్ 57 మంది పేదల స్థలాలను



పాడుచేస్తూ రూల్స్‌కు విరుద్ధంగా 40 అడుగుల రోడ్డు వేయడం అన్యాయం నేతల డిమాండ్ పేదల పొట్టగొట్టే నిర్ణయాలను ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలి పేదల స్థలాలు వారికే ఇవ్వాలి లేదంటే అంతకంటే మంచి ప్రత్యామ్నాయ స్థలాలు చూపించాలి వైయస్ జగన్ హామీ పేదలకు న్యాయం జరిగే వరకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ఏ స్థాయికైనా వెళ్లి పోరాడుతామని జగన్ నేతలకు హామీ ఇచ్చారు. పేదల పక్షాన వైఎస్సార్సీపీ న్యాయం జరిగే వరకు పోరాటం ఆపము అని వైయస్ జగన్ తెలిపారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

### ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని విజయవంతం చేస్తున్న

# టీడీపీ శ్రేణులు

**హుస్సేన్‌నగర్‌లో డోర్ టు డోర్ ప్రచారం, 120 మందికి ఫారాల పంపిణీ**

**వరికుంటపాడు జూన్ 16 సూర్య న్యూస్:** ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ ఆదేశాల మేరకు, మండల అధ్యక్షులు మధుసూదన్‌రావు సూచనలతో రామాపురం





గ్రామపంచాయతీ పరిధిలో ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా బూత్ లెవల్ అధికారులతో (బీఎల్ఓ, బీఎల్ఏలు) కలిసి పార్టీ ప్రతినిధులు ఇంటింటికి వెళ్లి ఓటరు జాబితా సవరణపై అవగాహన కల్పించారు. రామాపురం గ్రామపంచాయతీ పరిధిలోని 82వ పోలింగ్ బూత్‌లో ఉన్న హుస్సేన్‌నగర్ ప్రాంతంలో నిర్వహించిన డోర్ టు డోర్ కార్యక్రమంలో బీఎల్ఓ ముజామిల్, పార్టీ బీఎల్ఏ ఓబులాపురం అగస్టిన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఓటర్ల వివరాలను పరిశీలిస్తూ, కొత్త ఓటర్ల నమోదు, వివరాల సవరణ, చిరునామా మార్పులు తదితర అవసరాల కోసం సుమారు 120 మంది అర్హులైన ఓటర్లకు సంబంధిత ఫారాలను పంపిణీ చేశారు. ఓటరు జాబితాలో ప్రతి అర్హుడి పేరు నమోదు కావడం ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి ఎంతో కీలకమని నాయకులు పేర్కొన్నారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు ప్రజలు తమ ఓటరు వివరాలను సరిచూసుకుని అవసరమైన మార్పులు, చేర్పులు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, బీఎల్ఓలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఎస్ఐఆర్ కార్యక్రమం ద్వారా ఓటరు జాబితాను మరింత పారదర్శకంగా, ఖచ్చితంగా రూపొందించేందుకు అధికారులు మరియు పార్టీ ప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తున్నట్లు తెలిపారు.

### అమరావతి అభివృద్ధికి...

# కేంద్రం పూర్తి మద్దతు

**కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి**

**వేగంగా అభివృద్ధి చెందుతున్న భారత్..మోడీ నాయకత్వంలో సమగ్ర అభివృద్ధి**

**స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో పాల్గొన్న కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి**

**విజయవాడ జూన్ 16 సూర్య న్యూస్ :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత్ ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా




అవతరించిందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి అన్నారు. విజయవాడ భవానిపురంలోని వాజపేయి పార్క్ వద్ద నిర్వహించిన స్వచ్ఛభారత్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, విజయవాడ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే సుజనా చౌదరి తదితరులు పాల్గొన్నారు. స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి, ఎమ్మెల్యే సుజనా చౌదరి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యతను చాటారు. అనంతరం మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజపేయి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్క్‌లో స్థానిక వాకర్లతో కలిసి నడుస్తూ వారి సమస్యలు, అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రహ్లాద్ జోషి మాట్లాడుతూ నరేంద్ర మోదీ దేశ చరిత్రలో అత్యధిక కాలం సేవలందించిన ప్రధానమంత్రులలో ఒకరిగా నిలిచారని పేర్కొన్నారు. 2014కు ముందు పదేళ్ల పాటు దేశ ఆర్థిక వ్యవస్థ క్షీణ పరిస్థితుల్లో ఉండేదని, ప్రస్తుతం ప్రపంచంలోనే వేగంగా ఎదుగుతున్న ఆర్థిక వ్యవస్థగా భారత్ నిలిచిందన్నారు. రైల్వే రంగంలో భారత్ విశేష ప్రగతి సాధించిందని, ప్రపంచంలోనే అత్యధిక స్థాయిలో రైల్వే విద్యుదీకరణ పూర్తి చేసిన దేశాల్లో భారత్ రెండో స్థానంలో ఉందని తెలిపారు. ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల తయారీ ఎనిమిది రెట్లు పెరిగిందని, 'మేక్ ఇన్ ఇండియా' కార్యక్రమం ద్వారా దేశీయ ఉత్పత్తి సామర్థ్యం గణనీయంగా విస్తరించిందన్నారు. అమరావతి రాజధాని అభివృద్ధి విషయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తదితర నాయకులు ప్రధాని మోదీకి సమగ్ర వివరాలు అందించారని చెప్పారు. అమరావతి అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం రూ.15 వేల కోట్ల సహాయం అందించగాహడ్కో ద్వారా మరో రూ.11 వేల కోట్ల నిధులు సమకూర్చినట్లు.వెల్లడించారుఅమరావతిని దేశంలోని ఇతర ప్రాంతాలతో అనుసంధానించే ప్రత్యేక రైల్వే లైన్ కోసం కూడా నిధులు కేటాయించినట్లు తెలిపారు.ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని స్పష్టం చేసిన ప్రహ్లాద్ జోషి, రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, పీవీఎన్ మాధవ్ సమన్వయంతో సమర్థవంతంగా పనిచేస్తున్నారని పేర్కొన్నారు. ఇదే అభివృద్ధి నమూనాను తెలంగాణలో కూడా అమలు చేస్తూ రెండు తెలుగు రాష్ట్రాల ప్రగతికి కేంద్రం సహకరిస్తోందని చెప్పారు. అభివృద్ధి, మౌలిక వసతుల విస్తరణ, ఉపాధి అవకాశాల కల్పన ద్వారా వికసిత భారత్ లక్ష్య సాధనకు కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందని ఆయన తెలిపారు.

### గన్నవరం-ఆగిరిపల్లి రోడ్డు...

# వెంటనే పూర్తి చేయాలి

**: గ్రామస్తుల విజ్ఞప్తి**

**గన్నవరం జూన్ 16 సూర్య న్యూస్ :** గన్నవరం నుంచి ఆగిరిపల్లి వెళ్లే ప్రధాన రహదారి గత రెండేళ్లుగా అధ్వానంగా మారిందని స్థానిక గ్రామస్తులు, రైతులు, ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు నిర్మాణం పేరుతో తవ్వకాలు చేపట్టి, అక్కడక్కడ మాత్రమే పనులు చేసి



వదిలేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.తవ్విన రహదారిపై కేవలం డస్ట్ పోసి వదిలేయడంతో భారీగా దుమ్ము ఎగసిపడుతోందని ఆరోపించారు. ముఖ్యంగా గొల్లపల్లి క్వారీ నుంచి నిత్యం 70 నుంచి 80 టన్నుల బరువున్న లారీలు రాకపోకలు సాగించడంతో రహదారి పూర్తిగా ధూళిమయంగా మారిందన్నారు.దుమ్ము కారణంగా ద్విచక్ర వాహనదారులు, బాటసారులు, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కంటిచూపు మందగించి ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. అలాగే శ్వాసకోశ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.కావున గన్నవరం--ఆగిరిపల్లి రహదారి నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేసి, ప్రజలను దుమ్ము, ప్రమాదాల నుంచి కాపాడాలని తోటపల్లి, గొల్లపల్లి తదితర గ్రామాల ప్రజలు ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యేలకు విజ్ఞప్తి చేశారు.

# డోన్‌కు శాశ్వత నీటి పరిష్కారమే లక్ష్యం

**: ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్ రెడ్డి**

**డోన్ జూన్ 16 సూర్య న్యూస్:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా పట్టణంలోని సాయి ఫంక్షన్ హాల్‌లో "2 ఏళ్ల నమ్మకం -- అభివృద్ధి, సంక్షేమం" విజయోత్సవ సభ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల ఆశీస్సులతో ఏర్పడిన కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తోందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని తెలిపారు.విద్య, వైద్యం, రహదారులు, తాగునీరు, మహిళా సాధికారత, యువత ఉపాధి వంటి రంగాలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు.డోన్ నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించినట్లు పేర్కొన్న ఎమ్మెల్యే, తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించడమే తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఎన్నో ఏళ్లుగా ప్రజలు ఎదుర్కొంటున్న నీటి సమస్యను పూర్తిగా





తొలగించి ప్రతి గ్రామానికి, ప్రతి ఇంటికి సురక్షిత తాగునీరు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సదుపాయాలు, పారిశుధ్య పనులు, సంక్షేమ కార్యక్రమాల అమలులో గణనీయమైన పురోగతి సాధించామని చెప్పారు. రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి డోన్ నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని వెల్లడించారు.ప్రభుత్వంపై విశ్వాసం ఉంచి సహకరిస్తున్న ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, అభివృద్ధి మరియు సంక్షేమ ఫలాలు ప్రతి కుటుంబానికి చేరేలా నిరంతరం కృషి చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ నరసింహులు, యువ నాయకుడు కోట్ల రాఘవేంద్ర రెడ్డి, నియోజకవర్గ అబ్జర్వర్ గోవర్ధన్ రెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ వై. నాగేశ్వరరావు యాదవ్, మార్కెట్ యార్డ్ చైర్మన్ రాజా రేణుక, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వలసల రామకృష్ణ, నంద్యాల జిల్లా ఉపాధ్యక్షుడు సలింద్ర శ్రీనివాసులు యాదవ్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రాజా నారాయణమూర్తి, శాలివాహన డైరెక్టర్ కుమ్మరి సుధాకర్, జనసేన నాయకుడు గడ్డం బ్రహ్మం, పలువురు ప్రజాప్రతినిధులు,అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

# మిశ్రమ పంటలతో అధిక ఆదాయం..

**యూరియా కొరతకు తావులేకుండా చర్యలు: కలెక్టర్**

**కర్నూలు జూన్ 16 సూర్య న్యూస్ :** జిల్లాలో మిశ్రమ పంటల సాగును విస్తృతంగా ప్రోత్సహించాలని, రైతులకు యూరియా సకాలంలో అందుబాటులో ఉండేలా చర్యలు



తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి వ్యవసాయ అధికారులను ఆదేశించారు. ప్రకృతి వ్యవసా యం, పీఎమ్‌డీఎస్, పశుపోషణపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. యూరియా సరఫరాలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. పశుపోషణ ద్వారా రైతులకు అదనపు ఆదాయం కల్పించే లక్ష్యంతో 10 వేల పశుసంపద యూనిట్ల ఏర్పాటుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని వాతావరణ మార్పులకు అనుగుణమైన పంటలను ప్రోత్సహించాలని అధికారులకు సూచించారు.

# జేఈఈ అడ్వాన్స్‌లో 334వ ర్యాంకు..

**ఐఐటీ మద్రాస్‌లో డోన్ విద్యార్థినికి సీటు**

**డోన్ జూన్ 16 సూర్య న్యూస్:** పట్టణానికి చెందిన విద్యార్థిని తెలికి మధులత జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్షలో ఆల్ ఇండియా 334వ ర్యాంకు సాధించి ఐఐటీ మద్రాస్‌లో సీటు



దక్కించుకుంది. నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో చదివిన మధులత ఈ అరుదైన విజయంతో డోన్ పట్టణంతో పాటు జిల్లాకు గర్వకారణంగా నిలిచింది.ఈ సందర్భంగా డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్ రెడ్డి మధులతను ఘనంగా సత్కరించి అభినందించారు. కృషి, పట్టుదల, లక్ష్యసాధనతో విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని ఆయన పేర్కొన్నారు. మధులత విజయం ఇతర విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని అన్నారు. కార్యక్రమంలో మద్రి రమణ, నారాయణ విద్యాసంస్థల క్లస్టర్ ప్రిన్సిపల్ అన్వర్ భాష, నారాయణ స్కూల్ ప్రిన్సిపల్ నాగరాజు, డీన్ రఫీ, విద్యార్థిని తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

### కంగుంది గ్రామంలో వేరుశెనగ విత్తనాల

# పంపిణీ ప్రారంభం

**రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం - ఏఎంసీ చైర్మన్ జె.ఎం. రాజు**

**కుప్పం టౌన్ జూన్ 16 సూర్య న్యూస్:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు కుప్పం మండలంలోని కంగుంది గ్రామంలో రైతులకు వేరుశెనగ విత్తన కాయల



పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించినట్లు వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ జె.ఎం. రాజు తెలిపారు. ఏఎంసీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు పి.ఎస్. మునిరత్నం హాజరై రైతులకు విత్తన కాయలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమం, వ్యవసాయాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. కుప్పం మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాల్లో వేరుశెనగ విత్తనాల పంపిణీని ప్రారంభించినట్లు తెలిపారు. మండలానికి మొత్తం 2,600 బ్యాగుల వేరుశెనగ విత్తనాల నిల్వ అందుబాటులోకి వచ్చిందన్నారు. ఒక్కో బ్యాగ్ ధర రూ.3,060 కాగా, ప్రభుత్వం రూ.1,224 సబ్సిడీ అందజేస్తోందని, రైతులు కేవలం రూ.1,836 చెల్లించి విత్తనాలను పొందవచ్చని వివరించారు. ప్రస్తుతం వేరుశెనగ విత్తనాలకు అధిక డిమాండ్ ఉన్న నేపథ్యంలో నిజంగా సాగు చేసే రైతులు మాత్రమే విత్తనాలను తీసుకోవాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. రైతులు ఈ విత్తనాలను పంట సాగుకు వినియోగించి, వచ్చే ఏడాది విత్తనాల కోసం అవసరమైన నిల్వ ఉంచుకుని, మిగిలిన వాటిని మాత్రమే విక్రయించాలని సూచించారు. అలాగే గుడుపల్లి, శాంతిపురం, రామకుప్పం మండలాల్లోని రైతు సేవా కేంద్రాలకు ఇంకా విత్తనాల సరఫరా పూర్తిగా చేరలేదని, త్వరలోనే అక్కడ కూడా పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ జె.ఎం. రాజు మాట్లాడుతూ, "రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం... రైతు అభివృద్ధే రాష్ట్ర అభివృద్ధికి బాటలు వేస్తుంది. రైతులకు నాణ్యమైన విత్తనాలు, వ్యవసాయానికి అవసరమైన అన్ని సదుపాయాలను అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు,ఏఎంసీ ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ప్రభుత్వ సబ్సిడీతో విత్తనాలు అందుబాటులోకి రావడంపై రైతులు హర్షం వ్యక్తం చేశారు.

## రంగారాధ మిత్రమండలి మండల అధ్యక్షుడిగా బండి నరసింహ నియామకం

**తాళ్లపూడి జూన్ 16 సూర్య న్యూస్:** మండల పరిధిలోని అన్నదేవరపేట గ్రామానికి చెందిన బండి నరసింహను రంగారాధ మిత్రమండలి మండల అధ్యక్షుడిగా




నియమించారు.ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల రంగారాధ మిత్రమండలి అధ్యక్షుడు పున్నాస పూర్ణచంద్రరావు ఆశీస్సులతో ఈ నియామకం జరిగినట్లు తెలిపారు.ఈ సందర్భంగా బండి నరసింహ మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన రంగారాధ మిత్రమండలి సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. కుల, మత, వర్గ భేదాలకు అతీతంగా పేదల సంక్షేమం కోసం పనిచేస్తానని, సంస్థ చేపట్టే ప్రతి కార్యక్రమంలో చురుకుగా పాల్గొంటానని పేర్కొన్నారు.తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని హామీ ఇచ్చిన ఆయన, ఇప్పటికే మీడియా రంగంలో ప్రజాసేవ చేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ఈ నియామకంపై స్థానికులు, మిత్రమండలి సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

# అభివృద్ధిని చూసి ఓర్వలేక వైసీపీ దుష్ప్రచారం చేస్తోంది

**: ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం**

**పామిడి జూన్ 16 సూర్య న్యూస్:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా అమలవుతున్నాయని వాటిని చూసి ఓర్వలేక వైసీపీ నాయకులు నిరాధార ఆరోపణలు చేస్తూ దుష్ప్రచారానికి పాల్పడుతున్నారని గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం విమర్శించారు. మంగళ వారం మండలంలో బీటీ రోడ్డు నిర్మాణ పనులను ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, మండల ఇన్‌చార్జి ఈశ్వర్ కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో గ్రామస్తులు కోరిన రహదారి సమస్యను పరిష్కరించి మాట నిలబెట్టుకున్నామని తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు సమర్థవంతంగా అమలవుతున్నాయని చెప్పారు. గతంలో





వైసీపీ ప్రభుత్వం చేయలేకపోయిన అనేక పనులను కూటమి ప్రభుత్వం రెండేళ్లలో పూర్తి చేసి ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుందని పేర్కొన్నారు.పాలెం గ్రామంలో ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న రహదారి సమస్యను పరిష్కరించామని, అలాగే గుత్తి పట్టణ తాగునీటి సమస్యపై ప్రత్యేక దృష్టి సారించి శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపట్టామని తెలిపారు.ప్రజలకు ఉపయోగపడే సూచనలు చేయకుండా వైసీపీ నాయకులు రాజకీయ విమర్శలకే పరిమితమవుతున్నారని, అభివృద్ధికి సహకరించాలని సూచించారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నింటినీ దశలవారీగా అమలు చేస్తుందని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కొత్తపల్లి సొసైటీ బ్యాంకు చైర్మన్ బి. శ్రీనివాసులు రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ గౌస్ పీరా,జింకల సంజీవ, రూరల్ కన్వీనర్ సురేష్ రెడ్డి, వెంకటేష్, సుబ్బారెడ్డి, లక్ష్మీనారాయణ, సురేష్, అంజినాయక్ పాలసూరి, బి. శేఖర్ తదితర కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సూర్య
జాతీయ తెలుగు దినపత్రిక
బుధవారం 17 జూన్, 2026

## భక్తుల పట్ల జవాబుదారీ...
# తనంగా వ్యవహరించాలి

**-ఆలయ ఈవో వి. కె. శీనానాయక్**

**విజయవాడ జూన్ 16 సూర్య న్యూస్:** ఇంద్రకీలాద్రి పుణ్యక్షేత్రంలో ప్రతి చోట భక్తులను గౌరవించి,మర్యాదతో ఆప్యాయత చూపిస్తే అటు ప్రభుత్వంకి ఇటు దేవస్థానంకి మంచి



పేరు వస్తుందని ఆలయ ఈవో వి. కె. శీనానాయక్ తెలియజేశారు. మంగళవారం మహామండపం 4వ అంతస్తులో దేవస్థానం సెక్యూరిటీ సిబ్బందితో సమావేశం అయి మాట్లాడారు. ఆలయ వ్యవస్థలో కీలకమైన సెక్యూరిటీ విభాగం పనితీరు మెరుగుపడాలని, జవాబుదారీ తనం లేకుండా విధులు యాంత్రికంగా చేస్తే ఫలితం లేదని పేర్కొన్నారు.ఆలయ వ్యవస్థలో క్రింద నుండి ఈవో వరకు అందరికి సమిష్టి బాధ్యత ఉందనిఅన్ని స్థాయిల్లో దాదాపు 1000 మంది సిబ్బంది ఉన్న ఈ ఆలయంలో భక్తులతో ఎలా ప్రవర్తిస్తున్నామోఆత్మ పరిశీలన చేసుకోవాలని ఈవో వెల్లడించారు.ఎన్నో బాధలు, ఇబ్బందులతో వచ్చే భక్తులుతోమర్యాదగా,గౌరవంగా మాట్లాడి దర్శనం, ప్రసాదం అందేలా చేస్తే వాళ్ళే గొప్పగా చెబుతారని, భక్తులు సంతోషంగా వెళ్లి పది మందికి చెబుతారని పేర్కొన్నారు.కొంతమంది సెక్యూరిటీ సిబ్బంది వైఫల్యం వలన దేవస్థానం మొత్తానికి చెడ్డ పేరు వస్తే ప్రభుత్వం సహించే స్థితిలో లేదని, సెక్యూరిటీ సిబ్బందికి పనిలో ఏవైనా అడ్డంకులు, బెదిరింపులు వస్తే తన దృష్టికి తీసుకురావాలని, నిబంధనలు ప్రకారం ప్రతీ సెక్యూరిటీ ఉద్యోగి అన్ని పాయింట్లలో పని చేసేలా తర్ఫీదు ఇవ్వాలని, అందరికి సమానంగా విధులు కేటాయించాలని శీనానాయక్ ఆదేశించారు.పార్కింగ్, లిఫ్ట్, ప్రోటోకాల్, అన్న ప్రసాదం, ఆన్ లైన్ సేవలు తదితర ప్రదేశాలలో పని చేసే సిబ్బంది అప్రమత్తంగా, క్రమశిక్షణతో పని చేయాలని ఈవో పేర్కొన్నారు.

# వ్యాపారస్తుల ఇబ్బందులు తీర్చండి

**మంత్రికి విన్నవించిన ది ఆల్ ట్రేడర్స్ అసోసియేషన్ సభ్యులు**

**ధర్మవరం జూన్ 16 సూర్య న్యూస్:** రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ది ఆల్ ట్రేడర్స్ అసోసియేషన్ సభ్యులు తెలుగు రాష్ట్ర బీసీమహిళా అధ్యక్షురాలు



సంకారపు జయశ్రీ ఆధ్వర్యంలో వ్యాపారస్తుల ఇబ్బందులను సమస్యలను తీర్చాలని కోరుతూ మంత్రి సత్య కుమార్ యాదవ్ కు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం ది ఆల్ ట్రేడర్స్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ కార్పొరేట్ రిటైల్ చైన్ల , మార్వాడీల వ్యాపారం వల్ల స్థానిక చిన్నా, మధ్య తరహా వ్యాపారస్తులు పడుతున్న ఇబ్బందులను మంత్రికి వివరించడం జరిగిందన్నారు.అలాగే ధర్మవరం లాంటి చిన్నచిన్న పట్టణ ల లో నూతనంగా ఏర్పాటు చేయాలనుకుంటున్నా శరవణ స్టోర్స్ డిమార్ట్ వల్ల స్థానిక వ్యాపార సముదాయాలు పూర్తిగా దెబ్బతింటాయి అని తెలిపారు. నగదు బదిలీ జరగకుండా చిన్న చిన్న వ్యాపారస్తులు కనీస అవసరాలు తీర్చుకోలేని పరిస్థితి ఏర్పడుతుంది అని తెలిపారు.కార్పొరేట్ రిటైల్ చైన్ ల వల్ల ప్రత్యక్షంగా పరోక్షంగా అన్ని వర్గాల వ్యాపార సముదాయాలు పూర్తిగా దెబ్బతింటాయి అని, అనతి కాలం నుంచి వస్తున్న ధర్మవరం చేనేత వైభవం కూడా ప్రమాదంలో పడుతుందని తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మీ సమస్యను అర్థం చేసుకున్నాను అని చిన్న మధ్య తరహా వ్యాపారవస్తుల పరిరక్షణ కోసం తొందరలోనే క్యాబినెట్ సమావేశంలో చర్చించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ది ఆల్ ట్రైడర్స్ అసోసియేషన్ సభ్యులు మా సమస్యలు పరిష్కారానికి తగిన జాగ్రత్తలు తీసుకుంటానని హామీ ఇచ్చిన మంత్రి సత్య కుమార్కు, రాష్ట్ర బీసీ మహిళా అధ్యక్షురాలు జయకు హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేశారు.

## ట్రిబుల్ ఐటీలో సీట్లు సాధించిన బి ఎస్సార్ మున్సిపల్ విద్యార్థినులకు
# మంత్రి సత్యకుమార్ యాదవ్ అభినందనలు

**ధర్మవరం జూన్ 16 సూర్య న్యూస్ :** పట్టణంలోని సంజయ్ నగర్ లో గల బిఎస్సార్ మున్సిపల్ పాఠశాలకు చెందిన 15 మంది పదవ తరగతి బాలికలు నూజివీడు,





ఇడుపులపాయ, ఒంగోలు IIITల్లో సీట్లు సాధించడం ఎంతో గర్వకారణమని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం ఎమ్మెల్యే సత్య కుమార్ యాదవ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో ట్రిబుల్ ఐటీ కు ఎంపికైన విద్యార్థినులను అలాగే పాఠశాల హెడ్ మాస్టర్ జ్యోతిలక్ష్మిను మంత్రి ప్రత్యేకంగా అభినందించి శుభాకాంక్షలు తెలియ జేశారు. విద్యార్థులతో ముచ్చటిస్తూ... గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులు ప్రతిభతో ఉన్నత విద్యాసంస్థల్లో సీట్లు సాధించడం సమాజానికి ప్రేరణ అని పేర్కొన్నారు. ఆర్థిక పరిస్థితులు, సామాజిక పరిస్థితులు ఏవైనా సరే పట్టుదలతో చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని అన్నారు.మా సంస్కృతి సేవా సమితి ఆధ్వర్యంలో ధర్మవరం నియోజకవర్గానికి చెందిన 25 మంది యువతులకు లక్ష్మయ్య ఐఏఎస్ అకాడమీ ద్వారా ఉచిత శిక్షణతో పాటు వసతి సౌకర్యం అందిస్తు న్నామని తెలిపారు.విద్యార్థులను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూమీకు ఏ విధమైన సహాయం కావాలన్నా నేను, మా సంస్కృతి సేవా సమితి ఎల్లప్పుడూ మీకు అండగా ఉంటాం. మీరు బాగా చదివి జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలి. భవిష్యత్తులో మీరు మరింత ముందుకు వెళ్లేందుకు అవసరమైన సహకారం అందించడానికి మేము సిద్ధంగా ఉంటాం అని హామీ ఇచ్చారు. విద్యార్థుల విజయానికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల కృషి కూడా అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ తో పాటు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థినీలు పాల్గొన్నారు.

# అమర్నాథ్ గౌడ్ హత్యకు మూడేళ్లు

**వైసీపీ పాలనలో దారుణ ఘటనలు..టీడీపీ నేతల విమర్శ**

**కుప్పం టౌన్ జూన్ 16 సూర్య న్యూస్:** అమర్నాథ్ గౌడ్‌ను దారుణంగా హత్య చేసి మూడేళ్లు పూర్తికావస్తున్న సందర్భంగా కుప్పంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం పాత్రికేయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీకేఎం ఉడా చైర్మన్ డాక్టర్ సురేశ్‌బాబు, వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ జి.ఎం.రాజు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వ హయాంలో అమర్నాథ్ గౌడ్ పై జరిగిన దారుణ హత్యను గుర్తు చేశారు. అమర్నాథ్ గౌడ్ తన అక్కను కొందరు ఆకతాయిలు వేధిస్తుండడంతో, తన అక్కను రక్షించుకోవడానికి వారిని అడ్డుకోవడంతో బాలుని పై కక్ష పెంచుకుని దాడికి పాల్పడ్డారని తెలిపారు. అనంతరం పెట్రోల్ పోసి అత్యంత దారుణంగా హత్య చేశారని ఆరోపించారు. ఈ ఘటన అప్పట్లో రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర సంచలనం సృష్టించిందన్నారు. వైసీపీ ప్రభుత్వ అండదండలతోనే ఇటువంటి ఘటనలు చోటుచేసుకున్నాయని విమర్శించిన వారు, బడుగు బలహీన వర్గాలకు అన్యాయాలు జరిగాయని ఆరోపించారు. అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేయడంలో వైసీపీ పూర్తిగా విఫలమైందని పేర్కొన్నారు.




అలాగే వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు తన డ్రైవర్ హత్య కేసులో ఆరోపణలు ఎదుర్కొన్న విషయాన్ని ప్రస్తావిస్తూ, ఆ ఘటన రాష్ట్ర రాజకీయాల్లో మచ్చగా మిగిలిందన్నారు. కరోనా సమయంలో వైద్యుడు డాక్టర్ సుధాకర్ ఎదుర్కొన్న పరిణామాలు కూడా ప్రజలు మరచిపోలేదని వ్యాఖ్యానించారు. మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసును ప్రస్తావిస్తూ, ఆ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిని ప్రోత్సహిస్తున్నారని ప్రతిపక్ష నాయకుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు దెబ్బతిన్న కాలం వైసీపీ పాలనేనని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చట్టాన్ని కచ్చితంగా అమలు చేస్తోందని తెలిపారు. సామాజిక మాధ్యమాల్లో అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై కూడా చట్టప్రకారం చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. తప్పు చేసిన వారెవరైనా చట్టం ముందు సమానమేనని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రతి వర్గానికీ న్యాయం జరిగేలా ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో పలువురు టీడీపీ నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సెల్వరాజు, రెస్కో డైరెక్టర్ ఆర్ముగం, 11వ క్లస్టర్ ఇంచార్జి కన్నన్ తదితర నాయకులతో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మోటార్ సైకిళ్ల దొంగతనం కేసులో
# ముగ్గురు నిందితులు అరెస్ట్

**మిర్యాలగూడజూన్ 16 సూర్య న్యూస్ :** పట్టణంలోని టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో టూ టౌన్ సీఐ జె సోమనర్సయ్య వివరాలు





వెల్లడించారు. పోలీసుల తనిఖీల్లో భాగంగా మిర్యాలగూడ పట్టణంలోని ఫ్లైఓవర్ సమీపంలో అనుమాన స్పదంగా వెళ్తున్న ఏపీ 24+ 5587 నంబరు గల మోటార్ సైకిల్ ను ఆపి డాక్యుమెంట్స్ చూపించమని అడగగా వారు ఎలాంటి పత్రాలు చూపించక పోవడంతో వారిని విచారించగా నిందితులు మద్యం సేవించడం,గుట్కా వినియోగించడం, పేకాట ఆడటం వంటి చెడు వ్యసనాల కోసం డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో మిర్యాలగూడ లోని వివిధ ప్రాంతాలలో పార్కింగ్ చేసి ఉన్న మోటార్ సైకిల్ ను చోరీ చేసినట్లు ఒప్పుకున్నారని అన్నారు. దర్యాప్తులో నిందితులు 9 మోటార్ సైకిల్ దొంగతనానికి పాల్పడినట్లు తెలిపారు. చోరీ చేసిన వాహనములను దామరచర్లలోని పాత ఇనుము వ్యాపారం నిర్వహిస్తున్న కంచరకుంట్ల సుమలత వద్ద విక్రయించినట్లు తెలిపారు. నల్లగొండ జిల్లా అర్జాలబావి కి చెందిన కొంగరి నవీన్, సూర్యాపేట జిల్లా పాలకీడు మండలం గుడుగుంట్ల పాలెం గ్రామానికి చెందిన సోమిరెడ్డి సైదిరెడ్డి, నల్లగొండ జిల్లా దామరచర్ల గ్రామానికి చెందిన కంచర కుంట్ల సుమలత లను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి చోరీ చేసిన వాహనాల విక్రయం ద్వారా వచ్చిన 138000 రూపాయలను, 38000 రూపాయల విలువ గల 2 రెండు మోటార్ సైకిల్ లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.డిఎస్పి రాజశేఖర్ రాజు పర్యవేక్షణలో ఈ కేసును చేదించిన సిఐ లు నాగభూషణం రావు,జె సోమనర్సయ్య ల ఆధ్వర్యంలో ఏఎస్ఐ షేక్ గఫర్,హెచ్ సి ఆర్ స్వర్ణ నాయక్, పి సి లు బాలకృష్ణ, కళ్యాణ్,ఎల్ సూర్య,బి మణిదీప్, సయ్యద్ సమీద్, ఎండి అక్బర్ పాషా, ఎం రామకృష్ణ,ఎస్ రాజశేఖర్,జి లక్ష్మయ్య లను నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ అభినందించారు.

# ముఖ్యమంత్రి వ్యక్తిగత కార్యదర్శిగా శ్రీకాంత్

**కుప్పం టౌన్ జూన్ 16 సూర్య న్యూస్:** అనంతపురం జిల్లాకు చెందిన శ్రీకాంత్‌ను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన వ్యక్తిగత కార్యదర్శిగా నియమించారు. ఈ



మేరకు ఇటీవల ఉత్తర్వులు జారీ అయ్యాయి. మంగళవారం కుప్పంలోని టీడీపీ కార్యాలయాన్ని సందర్శించిన శ్రీకాంత్ స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమై పలకరించారు. ఈ సందర్భంగా నాయకులు ఆయనకు అభినందనలు తెలియజేశారు. మరో రెండు మూడు రోజుల్లో శ్రీకాంత్ ముఖ్యమంత్రి వ్యక్తిగత కార్యదర్శిగా అధికారికంగా బాధ్యతలు స్వీకరించనున్నట్లు సమాచారం.ఈ నియామకం పట్ల పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నాయి.

## రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందించడమే
# కూటమి ప్రభుత్వ ధ్యేయం


**- బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ**


**శ్రీ సత్యసాయి బ్యూరో జూన్ 16 సూర్య న్యూస్ :** జిల్లా కేంద్రమైన పుట్టపర్తి కలెక్టరేట్‌లో బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ మీడియా ప్రతినిధులతో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ




సందర్భంగా జిల్లాలో రెండేళ్ల సుపరిపాలన కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించినట్లు ఆమె వెల్లడించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్రంలోని అన్ని శాఖల్లో అభివృద్ధి వేగంగా జరుగుతోందని మంత్రి తెలిపారు. గతంలో శ్రీకృష్ణదేవరాయలు చెరువులు తవ్విస్తే, వాటికి నీళ్లు అందించి రాయలసీమను సస్యశ్యామలం చేసిన అపర భగీరథుడు చంద్రబాబు నాయుడు అని ఆమె కొనియాడారు.రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా మార్చేందుకు కూటమి ప్రభుత్వం ఏకంగా రూ. లక్ష కోట్ల నిధులను కేటాయించిందని స్పష్టం చేశారు.కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, అందులో భాగంగానే అన్నదాత సుఖీభవ పథకం ద్వారా లబ్ధి చేకూరుస్తూ, రైతులకు అవసరమైన డ్రిప్, స్ప్రింక్లర్లు, వ్యవసాయ పనిముట్లను అందిస్తున్నట్లు పేర్కొన్నారు.ప్రస్తుతం వర్షాలు పడి వ్యవసాయ పనులు ప్రారంభమైన తరుణంలో, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నాణ్యమైన వేరుశనగ విత్తనాలు, ఎరువులు సరఫరా చేయాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించినట్లు మంత్రి తెలిపారు. కొన్ని ప్రాంతాల్లో నాణ్యత లేని విత్తనాలు వచ్చాయని అందిన ఫిర్యాదులపై తక్షణమే స్పందించి చర్యలు తీసుకున్నట్లు చెప్పారు.జిల్లాలో దాదాపు 72,000 హెక్టార్లలో వేరుశనగ పంట సాగు అవసరం ఉండగా, ఇప్పటికే 15,000 హెక్టార్లకులి సరిపడా విత్తనాలను పంపిణీ చేయడం జరిగిందని, మిగిలిన రైతులకు కూడా ఎలాంటి కొరత లేకుండా సకాలంలో విత్తనాలు అందుతాయని మంత్రి సవితమ్మ భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో ఉపాధి, సంపద, పరిశ్రమల సృష్టి కోసం ఐటీ శాఖ మంత్రి లోకేష్ దేశవిదేశాల్లో పర్యటిస్తూ భారీగా పెట్టుబడులను ఆకర్షిస్తున్నారని, యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని ఈ సందర్భంగా మంత్రి వివరించారు.ఈ మీడియా సమావేశంలో ఎంపీ బికె.పార్థసారధి, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్, మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి,మాజీ ఎంఎల్‌సి గుండుమలే తిప్పేస్వామి తదితర ముఖ్య నేతలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఏడు వారాల వెంకన్న మొక్కు చెల్లించుకున్న...
# రాజ్యసభ సానా సతీష్ దంపతులు







**కోనసీమ/ఆత్రేయపురం జూన్16 సూర్య న్యూస్:** రెండవ సారి రాజ్యసభ సభ్యులుగా ఎన్నికైన సానా సతీష్ బాబు దంపతులు కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. సానా సతీష్ సతీమణి ఏడు వారాల మొక్కు తీర్చుకోవడంతో నేడు దంపతులిద్దరూ అష్టోత్తర నామార్చన పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. పూజా కార్యక్రమం అనంతరం ఆలయ అధికారులు వేద పండితుల ఆశీర్వచనం నిర్వహించారు. దేవస్థానం చైర్మన్ ముదునూరి వెంకటరాజు, డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు, పాలక మండల సభ్యులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అలాగే స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, ఆయన వెంట ఉండి, ఆలయ అభివృద్ధి కార్యక్రమాలపై వివరించారు.సానా సతీష్ మీడియాతో మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి సహకరిస్తానని అలాగే ఏదైతే ఎమ్మెల్యే సత్యానందరావు కేంద్ర పథకం అయిన ప్రసాదం స్కీమ్ కోసం కృషి చేస్తున్నారో, దాని కోసం నా వంతు కృషి చేస్తానని రాజ్యసభ సభ్యులు సతీష్ బాబు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాసరావు, గంధం పల్లంరాజు, ఆకుల రామకృష్ణ, ఆలయ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ పేటకు అభివృద్ధి ఎప్పుడో..?

### అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా అసంపూర్తి భవనాలు..!
### ఎస్సీ పేటలో ఏ పని మొదలైనా అసంపూర్తే - గ్రామానికి దిష్టిబొమ్మల్లా నిలిచిన అసంపూర్తి భవనాలు..!
### అద్దె ఇంట్లోనే అంగన్వాడీ నిర్వహణ, నీటి సమస్యకు పరిష్కారం కరువు
### భవనాలను పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని ప్రజల డిమాండ్

**కోనసీమ/ఆత్రేయపురం జూన్ 16 సూర్య న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి కార్యక్రమాలు పరుగులు






పెడుతున్నా, ఆత్రేయపురం మండలంలోని ర్యాలి గ్రామం ఎస్సీ పేటలో మాత్రం ప్రారంభించిన ప్రతి అభివృద్ధి పని మధ్యలోనే ఆగిపోవడం ప్రజల్లో తీవ్ర అసంతృప్తికి దారితీస్తోంది. శంకుస్థాపనలు ఘనంగా జరిగినా, నిర్మాణాలు మాత్రం అసంపూర్తిగానే మిగిలిపోతుండటంతో గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 2014-19 మధ్య తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో అంగన్వాడీ కేంద్రం నిర్మాణానికి నిధులు కేటాయించి పనులు ప్రారంభించినప్పటికీ, అవి పూర్తికాక అర్ధాంతరంగా నిలిచిపోయాయి. దీంతో చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు సేవలు అందించే అంగన్వాడీ కేంద్రం నేటికీ అద్దె భవనంలోనే కొనసాగుతోంది. నిర్మాణంలో ఉన్న భవనం శిథిలావస్థకు చేరుకుని పునరావాస కేంద్రాన్ని తలపిస్తోందని స్థానికులు వ్యాఖ్యానిస్తున్నారు. అనంతరం 2019-24 మధ్య వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ఎంతో ప్రతిష్ఠాత్మకంగా గ్రామ సచివాలయ భవనం, రైతు భరోసా కేంద్రం, వెల్‌నెస్ సెంటర్ నిర్మాణ పనులు ప్రారంభించారు. అయితే అవి కూడా పూర్తికాక గ్రామ మధ్యలో అసంపూర్తి నిర్మాణాలుగా మిగిలిపోయాయి. కోట్ల రూపాయల ప్రజాధనం వెచ్చించినప్పటికీ ప్రజలకు ఉపయోగపడే స్థితికి తీసుకురాలేకపోవడం పట్ల గ్రామస్థులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

**దాహార్తిని తీర్చని వాటర్ ట్యాంక్...** తాగునీటి సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఎస్సీ పేట ప్రజలకు శాశ్వత పరిష్కారం చూపాలనే ఉద్దేశంతో వాటర్ ట్యాంక్ నిర్మాణాన్ని చేపట్టినా, అది కూడా మధ్యలోనే నిలిచిపోయింది. దీంతో వేసవి కాలంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న పరిస్థితి నెలకొంది.

**శంకుస్థాపన రాయికే పరిమితమైన డ్రైనేజీ...** ఎన్నో సంవత్సరాలుగా డ్రైనేజీ సమస్యతో సతమతమవుతున్న ఎస్సీ పేట ప్రజలకు గత ప్రభుత్వ హయాంలో ఆశలు కలిగించిన డ్రైనేజీ ప్రాజెక్టు శంకుస్థాపన రాయికే పరిమితమైంది. పనులు ప్రారంభం కాకపోవడంతో వర్షాకాలంలో మురుగునీరు రోడ్లపైకి చేరి ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు.

**అధికారుల నిర్లక్ష్యమా.. ప్రజాప్రతినిధుల చిన్నచూపా..?** ప్రభుత్వాలు మారుతున్నా పరిస్థితులు మారడం లేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధుల మధ్య సమన్వయ లోపమా, లేక గ్రామంపై చిన్నచూపా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ప్రధాన గ్రామ పంచాయతీగా ఉన్న ఎస్సీ పేటకు కనీస మౌలిక సదుపాయాలు కూడా పూర్తిస్థాయిలో అందకపోవడం విచారకరమని పలువురు అభిప్రాయపడుతున్నారు.

**పూర్తి చేయండి - ప్రజలకు అందుబాటులోకి తీసుకురండి...** అసంపూర్తిగా ఉన్న అంగన్వాడీ కేంద్రం, గ్రామ సచివాలయ భవనం, రైతు భరోసా కేంద్రం, వెల్‌నెస్ సెంటర్, వాటర్ ట్యాంక్ నిర్మాణాలను వెంటనే పూర్తి చేయాలని, డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ఎస్సీ పేట ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. శంకుస్థాపనలతో సరిపెట్టకుండా ప్రారంభించిన పనులను పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

---

## రైతులకు సబ్సిడీ వేరుశనగ...
# విత్తనాల పంపిణీ

**ఖరీఫ్ సాగుకు ప్రభుత్వం అండగా నిలుస్తోంది: గుమ్మనూరు నారాయణస్వామి**

**గుంతకల్లు జూన్ 16 సూర్య న్యూస్:** ఖరీఫ్ సీజన్‌కు సిద్ధమవుతున్న రైతులకు ఊరట కలిగించేలా గుంతకల్లు మండలం నాగసముద్రం గ్రామంలో సబ్సిడీ వేరుశనగ విత్తనాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆదేశాల మేరకు మండల ఇన్‌చార్జి గుమ్మనూరు నారాయణస్వామి రైతులకు విత్తన కాయలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల పెట్టుబడి భారం తగ్గించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. నాణ్యమైన విత్తనాలు అందించడం ద్వారా దిగుబడులు పెరిగి రైతుల ఆదాయం మెరుగుపడుతుందన్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా పారదర్శకంగా విత్తనాల పంపిణీ చేపడుతున్నామని చెప్పారు. ఒక్కో బస్తా మార్కెట్ ధర రూ.3,060 కాగా, ప్రభుత్వం రూ.1,224 సబ్సిడీ అందజేస్తోందని తెలిపారు. దీంతో రైతులు ఒక్కో బస్తాను రూ.1,836కే పొందవచ్చన్నారు. మూడు బస్తాల మార్కెట్ విలువ రూ.9,180 కాగా, ప్రభుత్వం రూ.3,672 సబ్సిడీ భరిస్తూ రైతులకు రూ.5,508కే అందిస్తున్నట్లు వివరించారు. అర్హులైన రైతులు ఆధార్‌తో పాటు అవసరమైన వివరాలను సమర్పించి రైతు భరోసా కేంద్రాల్లో నమోదు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, రైతు భరోసా కేంద్ర సిబ్బంది, రైతులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



## కళ్యాణదుర్గం ప్రభుత్వ ఆసుపత్రిపై
# కలెక్టర్, ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ

**అనంతపురం జూన్ 16 సూర్య న్యూస్:** జిల్లా లోని కళ్యాణదుర్గం ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్, స్థానిక ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని గర్భిణుల వార్డు, మహిళల వార్డులను పరిశీలించి రోగులతో మాట్లాడి వైద్య సేవలపై వివరాలు తెలుసుకున్నారు. అనంతరం వైద్యుల హాజరు పట్టికను పరిశీలించిన అధికారులు, కొందరు సిబ్బంది ఇన్‌టైమ్ మాత్రమే నమోదు చేసిన విషయాన్ని గుర్తించి హెచ్చరించారు. ఆసుపత్రిలో శుభ్రత సంతృప్తికరంగా ఉందని, అవసరమైన ఆక్సిజన్ ప్లాంట్‌ను త్వరలో ఏర్పాటు చేస్తామని కలెక్టర్ తెలిపారు. రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని వైద్య సిబ్బందికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.




# నేతాజీ రోడ్డు విస్తరణకు రంగం సిద్ధం

**ఈనెల 22న పనుల ప్రారంభం..జూలై నెలాఖరులోపు నష్టపరిహారం చెల్లింపు**

**బాధితులు సహకరించాలని అధికారుల విజ్ఞప్తి**

**కుప్పం టౌన్ జూన్ 16 సూర్య న్యూస్ :** పట్టణ అభివృద్ధిలో కీలకమైన నేతాజీ రోడ్డు విస్తరణ పనులను ఈనెల 22వ తేదీన ప్రారంభించనున్నట్లు కడ పిడి వెల్లడించారు. రోడ్డు విస్తరణ పనులకు సంబంధించి మంగళవారం కడ ప్రాజెక్టు డైరెక్టర్ వికాస్ మర్మత్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి, స్థానిక ప్రజలు, వ్యాపారులు, ఆస్తులు కోల్పోయే బాధితులతో చర్చించారు. ఈ సమావేశంలో పికేఎం ఉడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పిడి మాట్లాడుతూ, కుప్పం పట్టణంలో రోజురోజుకు పెరుగుతున్న వాహన రద్దీని దృష్టిలో ఉంచుకొని నేతాజీ రోడ్డు విస్తరణ అత్యవసరమైందన్నారు. పట్టణ అభివృద్ధి, ట్రాఫిక్ సమస్యల పరిష్కారం, ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాల కల్పన కోసం ఈ ప్రాజెక్టు చేపడుతున్నట్లు వివరించారు. రోడ్డు విస్తరణ కారణంగా కొంతమంది వ్యాపార కేంద్రాలు, నివాస గృహాలు ప్రభావితమవుతున్నాయని, ఇప్పటికే పలుమార్లు ప్రజాప్రతినిధులు, అధికారులు బాధితులతో సమావేశాలు నిర్వహించి వారి అభిప్రాయాలను సేకరించినట్టు తెలిపారు. ప్రజల సహకారంతోనే అభివృద్ధి పనులు సాఫీగా ముందుకు సాగుతాయని, రోడ్డు విస్తరణకు సహకరించే బాధితులకు ప్రభుత్వం నిర్ణయించిన నష్టపరిహారాన్ని జూలై నెలాఖరులోపు చెల్లిస్తామని హామీ ఇచ్చారు. ఎవరైనా సహకరించని పక్షంలో వారికి చెల్లించాల్సిన నష్టపరిహారాన్ని సంబంధిత న్యాయస్థానంలో జమ చేసి, చట్టపరమైన నిబంధనల మేరకు రోడ్డు విస్తరణ పనులు ప్రారంభిస్తామని స్పష్టం చేశారు. నేతాజీ రోడ్డు విస్తరణ పూర్తయితే కుప్పం పట్టణంలో ట్రాఫిక్ రద్దీ గణనీయంగా తగ్గడంతో పాటు వ్యాపార, వాణిజ్య కార్యకలాపాలకు మరింత ఊతం లభిస్తుందని అధికారులు అభిప్రాయపడ్డారు. పట్టణ భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రజలందరూ సహకరించాలని సమావేశంలో విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ప్రజాప్రతినిధులు, వ్యాపారులు, ఆస్తి యజమానులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.




## నగర పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత: కమిషనర్ శారదా దేవి

**తిరుపతి జూన్ 16 సూర్య న్యూస్:** నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని నగరపాలక సంస్థ కమిషనర్ (ఎఫ్.ఏ.సి.) శారదా దేవి అన్నారు. ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయ నగర్, రాయల్ నగర్ ప్రాంతాల్లో పారిశుధ్య పనులను మంగళవారం పరిశీలించారు. ఆహార వ్యర్థాలను రోడ్ల పక్కన, కాలువల్లో వేయడం వల్ల కుక్కలు, వన్యప్రాణులు ఆకర్షితులవుతున్నాయని, దీంతో చిరుతల సంచారం పెరుగుతోందని తెలిపారు. వ్యర్థాలను నిర్దేశిత ప్రదేశాల్లోనే వేయాలని ప్రజలకు సూచించారు. రాయల్ నగర్‌లో ప్రజలు తెలిపిన సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రమాదకరంగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య తదితర అధికారులు పాల్గొన్నారు.




# విద్యార్థులకు ఉచిత కంటి పరీక్ష శిబిరం

**రిటైర్డ్ అంధత్వ నివారణ అధికారి డాక్టర్ సంకారపు నర్సింహులు**

**ధర్మవరం జూన్ 16 సూర్య న్యూస్:** విద్యార్థులకు ఉచిత కంటి పరీక్ష శిబిరములను నిర్వహిస్తున్నట్లు రిటైర్డ్ కంటి అంతః నివారణ అధికారి డాక్టర్ సంకారపు నర్సింహులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూన్ 16వ తేదీ నుండి జూలై 15వ తేదీ వరకు విద్యార్థులకు ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని నిర్వహిస్తున్నామని, విద్యార్థులందరూ కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, తల్లిదండ్రులు గురువులు విద్యార్థులకు తెలియజేసి వారికి కంటి వెలుగును ప్రసాదించాలని తెలిపారు. ఇప్పటి వరకు కళ్ళజోడు వాడుతున్న వారు సంవత్సరానికి ఒకసారి కంటి పరీక్షలు చేయించుకొని అందుకు అనుగుణంగా కళ్ళజోడు మార్పించుకోవాల్సిన అవసరం ఎంతైనా కలదు అని తెలిపారు. చదువులో బాగా రాణించాలంటే చక్కటి కంటి చూపు ఎంతో అవసరము అని వారు స్పష్టం చేశారు. అలాగే పాఠశాలలో బోర్డు పైన అక్షరాలు సరిగా కనబడిన వారు కొత్తగా కట్టి పరీక్షలు చేయించుకొని అందులో దృష్టి లోపాన్ని గుర్తిస్తే తప్పనిసరిగా కళ్ళజోడును ఉపయోగించ వలసి వస్తుందని తెలిపారు. ఈ పరీక్షలు పట్టణంలోని ఎస్బిఐ కాలనీలోని మధు కంటి ఆసుపత్రిలో ఉచిత శిబిరమును నిర్వహిస్తారని తెలిపారు. తదుపరి బీసీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సంకారపు జయశ్రీ, రోటరీ క్లబ్ ప్రతినిధులు శ్రీనివాస్ రెడ్డి ,నరేందర్ రెడ్డి, జయసింహా, శివయ్య, నాగభూషణ, పెద్దారెడ్డి తో కలిసి శిబిరమునకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు.




## కలంను ఆయుధంగా మార్చిన
# పాత్రికేయుడు ఇకలేరు..!

**జర్నలిస్టు,వైకాపా సీనియర్ నేత మహేశ్వర్‌రెడ్డి కన్నుమూతతో చాగలేరులో విషాదం**

**కుటుంబానికి భరోసా ఇచ్చిన నాగేళ్ల సాంబశివరెడ్డి - భౌతికకాయానికి ఘన నివాళులు**

**వేముల జూన్ 16 సూర్య న్యూస్:** మండలంలోని చాగలేరు గ్రామానికి చెందిన సీనియర్ పాత్రికేయుడు,వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఎర్రంరెడ్డి మహేశ్వర్‌రెడ్డి అనారోగ్యంతో సోమవారం రాత్రి కన్నుమూశారు. గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన మృతి స్థానికంగా విషాదాన్ని నింపింది. మృతి వార్త తెలిసి కుటుంబ సభ్యులు, పాత్రికేయులు, రాజకీయ నాయకులు, గ్రామస్తులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. మహేశ్వర్‌రెడ్డి మృతి విషయం తెలుసుకున్న వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నాగేళ్ల సాంబశివరెడ్డి మంగళవారం ఉదయం ఆయన నివాసానికి చేరుకుని భౌతికకాయానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మహేశ్వర్‌రెడ్డి జర్నలిజం రంగంలో విశిష్ట సేవలు అందించడంతో పాటు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేశారని కొనియాడారు. ప్రజా సమస్యలపై స్పందిస్తూ గ్రామ ప్రజలకు అండగా నిలిచిన ఆయన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. పార్టీ అభివృద్ధికి ఆయన అందించిన సేవలను మరువలేమని తెలిపారు. మహేశ్వర్‌రెడ్డి కుటుంబానికి పార్టీ తరఫున అన్ని విధాలా అండగా ఉంటామని నాగేళ్ల సాంబశివరెడ్డి భరోసా కల్పించారు. అనంతరం నాయకులు, జర్నలిస్టులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహేశ్వర్‌రెడ్డి భౌతికకాయానికి నివాళులర్పించి ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.



## గౌరవ డాక్టరేట్‌కు ఎంపికైన ఆర్ట్ ఆఫ్ లివింగ్...
# యోగా టీచర్ బి.ఎస్. నారాయణరెడ్డి

**గిద్దలూరుజూన్ 16 సూర్య న్యూస్:** సామాజిక,ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాల్లో విశేష కృషి చేస్తున్న ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి.ఎస్. నారాయణరెడ్డి గౌరవ డాక్టరేట్‌కు ఎంపికయ్యారు. జర్మనీకి చెందిన గ్లోబల్ అక్రిడిటేషన్ కౌన్సిల్, ఇంటర్నేషనల్ పీస్ యూనివర్సిటీ సంయుక్తంగా ఈ గౌరవాన్ని ప్రదానం చేయనున్నట్లు ఆయన తెలిపారు. గత 35 సంవత్సరాలుగా స్వచ్ఛంద సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్న నారాయణరెడ్డి అనాథ శవాలకు అంత్యక్రియలు నిర్వహించడం, మొక్కలు నాటడం, పేద విద్యార్థులకు విద్యా సామగ్రి అందించడం, అసాంఘిక కార్యకలాపాలపై అవగాహన సదస్సులు నిర్వహించడం వంటి సేవలను కొనసాగిస్తున్నారు. అలాగే నిరుపేదలకు వైద్య సహాయం అందించడం, ఆదరణ లేని వృద్ధులను సేవాశ్రమాల్లో చేర్పించడం, యోగా ద్వారా ఆరోగ్య అవగాహన కల్పించడం, ప్లాస్టిక్ నిర్మూలనపై ప్రచారం చేపట్టడం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రతి సోమవారం గిద్దలూరులోని కాశినా యన ఆలయ ఆవరణలో ప్లాస్టిక్ రహిత అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తూ సమాజ సేవలో ముందుంటున్నారు. ఈ సేవలను గుర్తించి గౌరవ డాక్టరేట్‌కు ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. ఈ నెల 20న తమిళనాడులోని ఊటీలో జిమ్ పార్క్ హోటల్‌లో జరిగే కార్యక్రమంలో ఆయన ఈ గౌరవ డాక్టరేట్‌ను అందుకోనున్నారు. ఈ సందర్భంగా తనకు సహకరించిన ఆకృతి ఎస్‌ఎస్‌ఎఫ్ చైర్‌పర్సన్ కటారి రమాదేవికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ పురస్కారాన్ని తన గురుదేవులు పరమపూజ్య శ్రీ శ్రీ రవిశంకర్ గురూజీ, తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, సహచర ఆర్ట్ ఆఫ్ లివింగ్ టీచర్లు, మిత్రులు మరియు తన సేవా కార్యక్రమాలకు సహకరిస్తున్న అందరికీ అంకితం చేస్తున్నట్లు బి.ఎస్. నారాయణరెడ్డి పేర్కొన్నారు.



INTERNATIONAL PEACE UNIVERSITY

MEMORANDUM

To : Mr/Ms/Mrs. B S NARAYANAREDDY

Proposed Doctorate : DOCTOR OF SOCIAL SERVICE

Conferring Doctor of Honours

సూర్య — జాతీయ తెలుగు దినపత్రిక — వెలుగు

బుధవారం 17 జూన్, 2026

## ఆరు మున్సిపాలిటీల పనితీరుపై ప్రాంతీయ సమీక్ష

**నిడదవోలు జూన్ 16 సూర్య న్యూస్:** తూర్పు గోదావరి, అంబేద్కర్ కోనసీమ జిల్లాల్లోని ఆరు మున్సిపాలిటీల పనితీరుపై ప్రాంతీయ డైరెక్టర్–కమ్–అప్పీలేట్ అథారిటీ సి. హెచ్.



నాగ నరసింహరావు మంగళవారం నిడదవోలులో సమీక్ష నిర్వహించారు. ముందుగా నిడదవోలు మున్సిపల్ కంపోస్ట్ యార్డును పరిశీలించిన ఆయన, అనంతరం మున్సిపల్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఇంటి, కుళాయి, ఖాళీ స్థలాల పన్నుల వసూళ్లు, ట్రేడ్ లైసెన్సులు, పురమిత్ర, ఏపీసీఎంఎంఎస్ యాప్‌ల వినియోగం, తడి–పొడి చెత్త సేకరణ తదితర అంశాలపై సమీక్షించారు. నిర్దేశిత లక్ష్యాల సాధనకు కృషి చేయాలని కమిషనర్లకు సూచించారు. ఈ సమావేశంలో సంబంధిత మున్సిపాలిటీల కమిషనర్లు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, అసిస్టెంట్ ఇంజనీర్లు, టౌన్ ప్లానింగ్, శానిటేషన్, రెవెన్యూ, అకౌంట్స్ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అంధకారంలో తిరుపతి రూరల్ తహసీల్దార్ కార్యాలయం..!


**తిరుపతి జూన్ 16 సూర్య న్యూస్:** తిరుపతి రూరల్ తహసీల్దార్ కార్యాలయం గత రెండు రోజులుగా విద్యుత్ సరఫరా లేక అంధకారంలోనే కొనసాగుతోంది. విద్యుత్ సమస్య



కారణంగా కార్యాలయంలోని సర్వర్లు పనిచేయకపోవడంతో రెవెన్యూ సేవలు నిలిచిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రత్యేకించి పాఠశాలలు, కళాశాలల్లో ప్రవేశాల కోసం అవసరమైన ధ్రువపత్రాల కోసం వచ్చిన విద్యార్థులు కార్యాలయం వద్ద వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ సమస్యపై తహసీల్దార్‌ను వివరణ కోరగా, విద్యుత్ లైన్‌లో సాంకేతిక లోపం కారణంగా ఈ పరిస్థితి ఏర్పడిందని, త్వరలోనే సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. విద్యుత్ అంతరాయం కారణంగా ప్రజలు, విద్యార్థులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు వెంటనే చర్యలు తీసుకుని సేవలను పునరుద్ధరించాలని కోరుతున్నారు.

## సజ్జల ను కలిసిన వైసిపి నేత వీరశేఖర్ రెడ్డి

**సీతారామపురం జూన్ 16 సూర్య న్యూస్:** వైసిపి నేత వైసిపి రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణ రెడ్డి ని మంగళవారం ఆయన కార్యాలయంలో సీతారామపురం మండలానికి



చెందిన వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి గూడపు రెడ్డి వీరశేఖర్ రెడ్డి కలిసి బొకే అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వైసిపి రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి పుట్టినరోజు వేడుకలు నిండు నూరేళ్లు సంతోషంగా జరుపుకోవాలని కోరుకుంటున్నామన్నారు. సజ్జల రామ కృష్ణారెడ్డి అభిప్రాయాలు, సూచనలతో 2029 ఎన్నికలలో వైసిపి రాష్ట్రంలో అధికారంలోకి వస్తుందని ధీమాబివ్యక్తం చేశారు.

## ఇరువర్గాల ఘర్షణ, కేసు...
## నమోదు చేయలేదని రాస్తారోకో..?

**కాలర్ పట్టుకొని తోసుకెళ్ళిన యస్సై..!**


**చౌడేపల్లి జూన్ 16 సూర్య న్యూస్ :** మండల కేంద్రంలో సోమవారం రాత్రి రెండువర్గాలు ఘర్షణ పడ్డారు. అందులో ఒక వర్గం వారు మాలమహానాడు రాజేంద్ర పోలీస్ స్టేషన్ లో



మంగళవారం పిర్యాదు చేశారు. పిర్యాదు చేసిన తర్వాత ఎఫ్ఐఆర్ నమోదు చేయడం లేదని, వేరే వర్గం వారిని స్టేషన్ నుండి బయటకు పంపడంతో దర్నాకు దిగిన మాలమహానాడు. రాజేంద్ర పైన గతంలోనే ఎన్నో కేసులు ఉన్నాయని, అతనిపైన రౌడీషీట్ ఉందని ఎస్సై చిన్నరెడ్డెప్ప దర్నా చేయవద్దని, లోపలికి రావాలని సూచించడంతో వారు వినకపోవడంతో రాజేంద్ర ను కాలర్ పట్టుకొని తోసుకుంటూ వెళ్ళారు. పోలీస్ స్టేషన్ లో గందరగోళ పరిస్థితి నెలకొన్నది. ఐతే అతని ఎన్నైనా కేసులు ఉండవచ్చును. కాలర్ పట్టుకొని తోసుకుంటూ పోవడం పై పలు విమర్శలు వినిపిస్తున్నాయి. ఇది పూర్తిగా మానవహక్కుల ఉల్లంగనే అంటున్న ప్రజా సంఘాలు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొని వెళ్తామంటున్న ప్రజా సంఘాలు. ఘర్షణ పడ్డ ఇరువర్గాలు ఎస్సి కులస్తులు, అగ్రవర్ణ కులస్తులు అని, అగ్రవర్ణ కులస్తులకు ఎస్సై కొమ్ముకాస్తున్నారని వారు వాపోయారు. ఈ విషయం పైన పోలీసులు కేసునమోదు చేస్తారో లేదో వేచి చూడాల్సిన అవసరం ఉంది. ఏది ఏమైనా చౌడేపల్లి మండలంలో లా అండ్ ఆర్డర్ పట్టుకోల్పోతుందని చెప్పడానికి ఇదొక నిదర్శనం అని పలువురు అంటున్నారు.

## కేంద్ర మంత్రికి రైతుల సమస్యలపై...
## ఎమ్మెల్యే తాతయ్య వినతిపత్రం

**జగ్గయ్యపేట జూన్16 సూర్య న్యూస్:** జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), విజయవాడ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు సుజనా చౌదరి



నివాసంలో కేంద్ర ఆహార, ప్రజా పంపిణీ, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషిని మంగళవారం కలిశారు. జగ్గయ్యపేట నియోజకవర్గం పరిధిలోని రైతుల సమస్యలకు సంబంధించిన వినతిపత్రాన్ని అందజేశారు. ఎన్టీఆర్ జిల్లాలో ఈ సీజన్‌లో వరి దిగుబడి అధికంగా నమోదైందని, రైతులు పండించిన ధాన్యాన్ని విక్రయించేందుకు తగిన అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఎన్టీఆర్ జిల్లాకు అదనంగా 30 వేల టన్నుల ఉప్పుడు బియ్యం సేకరణ లక్ష్యాన్ని మంజూరు చేయాలని కేంద్ర మంత్రికి సమర్పించిన వినతిపత్రంలో ఎమ్మెల్యే కోరారు. కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి వినతిపత్రాన్ని స్వీకరించి, రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని అంశాన్ని పరిశీలిస్తామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలియజేసారు.

## సచివాలయాలకు సమయపాలన మరిచిన సిబ్బంది..
# ప్రజా సేవలకు నిరీక్షణ తప్పదా..!

**కసాపురంలో 10 గంటలు దాటినా తెరుచుకోని సచివాలయం**

**ధోనిముక్కలలో 11 గంటలైనా సిబ్బంది గైర్హాజరు...ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని గ్రామస్తుల డిమాండ్**

**గుంతకల్లు జూన్ 16 సూర్య న్యూస్:** గ్రామీణ ప్రజలకు ప్రభుత్వ సేవలు వేగంగా అందించాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన గ్రామ సచివాలయాల్లో సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. గుంతకల్లు మండలంలోని కసాపురం, ధోనిముక్కల గ్రామ సచివాలయాల్లో సమయానికి కార్యాలయాలు తెరవకపోవడం, సిబ్బంది అందుబాటులో లేకపోవడం పట్ల స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కసాపురం గ్రామ సచివాలయం ఉదయం 10 గంటలు దాటినా తెరుచుకోకపోవడంతో ప్రజలు బయట వేచి ఉండాల్సి వచ్చిందని గ్రామస్తులు తెలిపారు. అలాగే ధోనిముక్కల సచివాలయంలో ఉదయం 11 గంటలైనా ఒక మహిళా ఉద్యోగి మినహా మిగతా సిబ్బంది విధులకు హాజరు కాలేదని ఆరోపించారు. రైతులు, వృద్ధులు, మహిళలు, పింఛనుదారులు చిన్నచిన్న పనుల కోసం కూడా పలుమార్లు కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు విధులు ముగిసే సమయానికి ముందే సచివాలయానికి తాళం వేయడం కూడా చర్చనీయాంశమైంది. మధ్యాహ్నం 3.40 గంటల సమయంలో కార్యాల









యం మూసి ఉండటాన్ని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఎస్ఐఆర్ విధుల నిమిత్తం సచివాలయాన్ని మూసివేసి వెళ్లినట్లు సిబ్బంది వివరణ ఇచ్చినప్పటికీ, ప్రజలకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకుండా కార్యాలయం మూసివేయడం సమంజసం కాదని గ్రామస్తులు అభిప్రాయ పడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధి కారులు గ్రామ సచివాలయాల పనితీరుపై ప్రత్యేక దృష్టి సారించి ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని, విధుల్లో నిర్లక్ష్యం వహించే సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. సచివాలయాలు నిజమైన ప్రజా సేవా కేంద్రాలుగా పనిచేసేలా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

## యాదవుల జోలికొస్తే...
## నిద్ర కరువవుతుంది..!

**చిలకపాటి మధు, తోకల శీనులకు యాదవ సంఘం హెచ్చరిక**

**కావలి/ బోగోలు జూన్ 16 సూర్య న్యూస్:** స్థానిక ఎమ్మెల్యే అనుచరుల అండ చూసుకుని యాదవ సామాజిక వర్గాన్ని, అలాగే తమ యాదవ సంఘం ఎంపీని అవమానపరుస్తూ





సోషల్ మీడియాలో చేస్తున్న తప్పుడు విష ప్రచారాలను ఇకపై ఎంతమాత్రం సహించేది లేదని యాదవ సంఘం నేతలు తీవ్రస్థాయిలో హెచ్చరించారు. జర్నలిజం ముసుగులో అక్రమాలకు, బ్లాక్‌మెయిల్ రాజకీయాలకు, వసూళ్లకు మరియు రేషన్ మాఫియాకు పాల్పడుతున్న చిలకపాటి మధు అనే వ్యక్తి అంతు చూస్తామని, అతడి అక్రమాలను ఆధారాలతో సహా బట్టబయలు చేస్తామని స్పష్టం చేశారు. అలాగే తోకల శీను అనే వ్యక్తికి నిజంగా చేతనైతే, దమ్ము ధైర్యం ఉంటే.. మా యాదవ ఎంపీపై రాసిన అబద్ధపు కథనాలను నీ వెనుక ఉన్న సొంత ఎమ్మెల్యేపై రాయగలవా? అని వారు నిలదీశారు. యాదవులకు రాజకీయ బలం లేదనుకుంటే పొరపాటని, తాము గనుక ఒక్కసారి రంగంలోకి దిగితే ప్రత్యర్థులకు టెన్షన్‌తో రాత్రి పూట నిద్ర కరువవుతుందని, మా దెబ్బకు భయంతో ఫుల్ కొడతారా, హాఫ్ కొడతారా, లేక టెన్షన్‌తోనే పోతారా అనేది మీరే తేల్చుకోవాలని 'తస్మాత్ జాగ్రత్త' అంటూ హెచ్చరించారు. ఇదే సమయంలో శాంతిభద్రతలను కాపాడాల్సిన పోలీసులు అధికార పార్టీకి తొత్తులుగా మారకుండా, తాము వేసుకున్న యూనిఫామ్‌కు న్యాయం చేయాలని, ఒకవేళ పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించకపోతే ఖచ్చితంగా న్యాయస్థానాలను ఆశ్రయించి చట్టపరంగా బుద్ధి చెప్తామన్నారు. భవిష్యత్తులో తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే.. జర్నలిజం ముసుగులో తప్పుడు పనులు చేస్తున్న ఇలాంటి నీచులను సప్త సముద్రాల అవతల ఉన్నా, పక్క మండలాల్లో దాక్కున్నా సరే వెతికి పట్టుకొచ్చి మరీ బుద్ధి చెప్తామని యాదవ సంఘం ప్రతినిధులు హెచ్చరించారు.

## జగనన్న కాలనీలో మౌళిక వసతులు
## ఏర్పాటు చేయండి

**-సీపీఐ పార్టీ డిమాండ్**

**నగరి జూన్ 16 సూర్య న్యూస్:** మండలంలోని నాగరాజకుప్పం మార్గంలో ఉన్న జగనన్న కాలనీలో తాగునీరు, వీధి దీపాలు లేక జనం అల్లాడిపోతున్నారని ఆ సమస్యలను



పరిష్కరించాలని సీపీఐ పార్టీ నేతలు మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. మంగళవారం సీపీఐ పార్టీ పట్టణ కార్యదర్శి వేలన్ అధ్యక్షతన మున్సిపల్ కార్యాలయం దగ్గరకు విచ్చేసిన కాలనీ వాసులు మౌలిక వసతులు కల్పించాలంటూ నినాధాలు చేశారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ బాలాజి నాయక్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సీపీఐ పార్టీ నగరి నియోజకవర్గ కార్యదర్శి కోదండయ్య మాట్లాడుతూ నగరి లో ఉన్న పేదలకు గత ప్రభుత్వంలో ఇంటి పట్టాలు ఇవ్వడం జరిగిందన్నారు. అందులో 6 వీధులుగా గృహాలు నిర్మించుకొని సుమారు 100 కుటుంబాలు జీవిస్తున్నాయన్నారు. అక్కడ మౌలిక వసతులైన నీటి సమస్యను వీధిలైట్లు ఏర్పాటు చేయడంలో అధికారులు విఫలమయ్యారన్నారు. చుట్టూ కొండలు ఉన్నందున రాత్రులందు పాములు వీధులపై సంచరిస్తోందన్నారు. ఈ కారణంగా చిన్న పిల్లలు మహిళలు ఇబ్బంది పడుతూ రాత్రులు బయట రావడానికి కూడా భయపడుతున్నారన్నారు. తాగునీటి మోటార్‌ను రిపేర్ చేసి వారికి నీటి సౌకర్యం కల్పించాలన్నారు. ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తేవడం జరిగిందన్నారు. రెండు రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామని కమిషనర్ హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ నాయకులు భాషా, జగనన్న కాలనీ కమిటీ నాయకులు అశోక్, వెంకటేశు, కౌసల్య, అంభిక, భవాని, సాలమ్మ, యువరాణి, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**రాష్ట్ర ఎస్.టి. కమిషన్ సభ్యులు పి .వెంకటప్ప**







**అనంతపురం జూన్ 16 సూర్య న్యూస్ :** జిల్లా కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్. టి. కమిషన్ సభ్యులు పి. వెంకటప్ప కోరారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి లోని పలు వైద్య సేవ విభాగాలను పరిశీలించారు. అనంతరం రోగులు, వైద్య సిబ్బందితో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యంగా ఆసుపత్రికి వచ్చే ప్రజలతో వైద్య సిబ్బంది దృక్పథంతో స్పందించి ఆరోగ్య సమస్యలను సాధ్యమైనంత వరకు పరిష్కరించే విధంగా కృషి చేయాలని సూచించారు. పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఎంతోమంది నిరుపేదలు నమ్మకంతో ప్రభుత్వ ఆసుపత్రికి వస్తుంటారని అందువల్ల వైద్యులు కూడా వారి సంపూర్ణ ఆరోగ్యం కోసం తగినంతగా వైద్య సేవలు అందించాలన్నారు. ఆసుపత్రిలో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తెస్తే వాటి పరిష్కారానికి ప్రభుత్వం ద్వారా తన వంతు కృషి చేస్తామన్నారు. ముఖ్యంగా ఆసుపత్రిలో మౌలిక సదుపాయాల కల్పన, పరిశుభ్రత, తాగునీటి వసతి అవసరమైన మేరకు రోగులకు మందుల పంపిణీ లాంటి అంశాలపై ప్రత్యేక దృష్టిని సారించాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వైద్య రంగానికి పెద్దపీట వేస్తున్నాయని వివిధ పథకాల ద్వారా రోగులకు నాణ్యమైన వైద్య సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. అందువల్ల రోగులకు సరైన రోగ నిర్ధారణ చేసి వారి ఆరోగ్య సమస్యను తీర్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయా వైద్య విభాగాల అధిపతులను సూచించారు. ప్రస్తుతం పలు వార్డులలో పారిశుద్ధ్య పనులు సక్రమంగా లేవని అసంతృప్తి వ్యక్తం చేస్తూ వాటిని మెరుగుపరచుకోవాలని, పలుచోట్ల గదుల్లోఏసి పనిచేయడం లేదని రోగుల ద్వారా తెలియ వచ్చిందని అందువల్ల అవసరమైన మేరకు మరమ్మత్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. డాక్టర్లు, ఇతర ఉద్యోగ, సిబ్బంది అంకిత భావంతో విధులు నిర్వర్తిస్తూ సక్రమంగా పని వేళల్లో అందుబాటులో ఉంటూ రోగులకు వైద్య సేవలు అందించాలని సూచించారు. అనంతరం తల్లిపాల కేంద్రాన్ని సందర్శించి వసతులను పరిశీలించారు. అలాగే తల్లులను కేంద్ర నిర్వాహకులను ఆత్మీయ సత్కారంచేసిఅభినందించారు. అంతకుముందు ఎమర్జెన్సీ క్యాజువాలిటీ, ఓ.పి ఏఎంసీ తదితర విభాగాలను ఆయన పరిశీలించారు. అలాగే జేఎన్టీయూ వద్దనున్న నర్సింగ్ కాలేజీ హాస్టల్ ను ఆకస్మికంగా తనిఖీ చేసి అక్కడ ఉన్న వసతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నర్సింగ్ కాలేజీ హాస్టల్ బిల్డింగ్ పాత పడిపోయినందున వాటి స్థానంలో కొత్తగా నిర్మించే విధంగా చర్యలు తీసుకోవాలని విద్యార్థులు ఎస్ టి కమిషన్ సభ్యులు వెంకటప్ప కు కోరారు. దీనిపై ఆయన స్పందిస్తూ ఈ సమస్య పరిష్కరించే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెంట్ డాక్టర్ మల్లేశ్వరి, ఆర్. ఎం. ఓ. డాక్టర్ హేమలత, ఎన్టీఆర్ ఆరోగ్య శ్రీ కోఆర్డినేటర్ డాక్టర్ గంగాధర్ రెడ్డి నర్సింగ్ ప్రొఫెసర్, డాక్టర్ నిర్మలా బాయి, డాక్టర్ శౌరి, డాక్టర్ సౌజన్యడా. నారాయణస్వామి డిసిహెచ్ఎస్, డాక్టర్ డేవిడ్. తదితరులు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

### సూర్య విక్రమాదిత్యను కలిసిన...
## మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు

**మహబూబాబాద్ జూన్ 16 సూర్య న్యూస్:** తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తనయుడు సూర్య విక్రమాదిత్యను మహబూబాబాద్ మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బానోత్ సాయి కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు పరస్పరం పలకరించుకుని పార్టీ బలోపేతం, యువత భాగస్వామ్యం తదితర అంశాలపై స్వల్పంగా చర్చించినట్లు తెలిసింది. అనంతరం సూర్య విక్రమాదిత్యకు బానోత్ సాయి కుమార్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## డ్రంక్ అండ్ డ్రైవ్‌కు జైలు శిక్షలు

**కోర్టు కఠిన హెచ్చరిక ఒకరికి మూడు రోజులు**
**ఇంకొకరికి నాలుగు రోజుల జైలు**

**డోన్ జూన్ 16 సూర్య న్యూస్:** మద్యం సేవించి వాహనాలు నడిపిన ఇద్దరు వ్యక్తులకు డోన్ కోర్టు జైలు శిక్ష విధించింది.డోన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన రెండు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులను విచారించిన డోన్ ప్రత్యేక ద్వితీయ శ్రేణి న్యాయమూర్తి ఎస్. నురుల్లా తీర్పు వెలువరించారు.కొండపేటకు చెందిన కే.ఈ. సురేంద్ర గౌడ్ (34)కు మూడు రోజుల జైలు శిక్ష, కే.ఈ. మాదన్న నగర్‌కు చెందిన ఎన్. నాగరాజు (19)కు నాలుగు రోజుల జైలు శిక్ష విధించారు.ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపడం తీవ్రమైన నేరమని హెచ్చరించారు.ఇటువంటి చర్యలు డ్రైవర్లతో పాటు అమాయక ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగిస్తాయని పేర్కొన్నారు.మద్యం సేవించి వాహనాలు నడుపుతున్నట్లు గుర్తించిన వారిపై కేసులు నమోదు చేసి కోర్టు ముందు హాజరుపరుస్తామని తెలిపారు.రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని పోలీసులు ప్రజలకు సూచించారు.


## భవిత విద్యార్థులకు టీఎల్ఎం కిట్లు

**నగరి జూన్ 16 సూర్య న్యూస్:** పట్టణ పరిధిలోని ఎస్‌జీఎన్ జడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాల ఆవరణలోని భవిత దివ్యాంగుల పాఠశాల విద్యార్థులకు రూ.10,000 విలువైన టీఎల్ఎం కిట్లు, వీల్‌చైర్లు అందించారు. మంగళవారం పాఠశాలకు విచ్చేసిన ఎంఈవోలు శ్రీదేవి, నమశ్శివాయం విద్యార్థులకు ఉపకరణాలను అందజేశారు. విద్యార్థులకు టీఎల్ఎం కిట్ల వినియోగంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థుల విద్యాభివృద్ధికి ఇటువంటి సహాయక ఉపకరణాలు ఎంతో ఉపయోగపడతాయని, అభ్యాస ప్రక్రియ మరింత సులభతరం అవుతుందని వివరించారు. పరికరాలను సద్వినియోగం చేసుకొని విద్యలో మరింత ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పార్వతి దేవి, కె.భవాని, పి. సంగీత, ఎం. సంతోష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



### బిఎల్ఎలకు అండగా...
## వార్ రూమ్ ఏర్పాటు

**నగరి జూన్ 16 సూర్య న్యూస్:** నగరి నియోజకవర్గంలోని వైఎస్ఆర్సీపీ బీఎల్ఏలకు సంబంధించిన సమస్యలను తక్షణమే పరిష్కరించే దిశగా మాజీ మంత్రి ఆర్కే రోజా ఆదేశాల మేరకు ఆమె నివాస కార్యాలయం వద్ద నగరి నియోజకవర్గ వార్ రూమ్‌ను మంగళవారం ప్రారంభించారు. నియోజకవర్గంలోని ఏ బూత్‌కు సంబంధించిన సమస్య వచ్చినా వెంటనే స్పందించే విధంగా పది మంది సభ్యులతో ప్రత్యేక బృందాన్ని నియమించారు. ఈ వార్ రూమ్ నందు ఫారాలు నింపడం, బిఎల్ఓ సంబంధిత అంశాలు, లీగల్ సమస్యలు, అలాగే ఎస్ఐఆర్ ప్రక్రియలో ఎదురయ్యే అన్ని రకాల ఇబ్బందులను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోనున్నట్లు నియోజకవర్గ ఎస్ఐఆర్ పరిశీలకులు జయప్రకాష్ తెలిపారు. ప్రతి బూత్‌కు సంబంధించిన సమస్యలపై వెంటనే స్పందిస్తూ, పార్టీ కుటుంబ బిఎల్ఎలకు అందుబాటులో ఉంటామన్నారు. అలాగే ప్రతిరోజు ప్రతి బూత్‌లో జరుగుతున్న ఎన్యూమరేషన్ ఫామ్స్ ఎన్ని పూర్తి అవుతున్నాయి అనే విషయాన్ని మానిటరింగ్ టీం ద్వారా పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. బిఎల్ఎలు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కొన్నా వెంటనే వార్ రూమ్‌ను సంప్రదించాలని సూచించారు. ఈ మానిటరింగ్ వ్యవస్థ ద్వారా పనితీరు సమీక్షించి అవసరమైన మార్గ నిర్దేశం ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ స్టేట్ లీగల్ సెల్ జనరల్ సెక్రటరీ రవీంద్ర, పట్టణ పార్టీ అధ్యక్షులు రమేష్‌రెడ్డి, నాయకులు ధిలీప్, కన్నాయిరం, మోహన్‌రాజ్, మురుగ, సలీం, వెంకటేశులు, మేషాక్ తదితరులు పాల్గొన్నారు.



## ఆర్ఎస్‌కేలకు రసాయనిక ఎరువుల విడుదల

**మహానందిజూన్ 16 సూర్య న్యూస్:** మండలంలోని వివిధ గ్రామాల్లో ఉన్న రైతు సేవా కేంద్రాలకు (ఆర్ఎస్‌కేలు) రసాయనిక ఎరువులను మంగళవారం విడుదల చేసినట్లు మండల వ్యవసాయ శాఖ అధికారి నాగేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని సుమారు 160 టన్నుల యూరియా, 100 టన్నుల డీఏపీ ఎరువులను ఆర్ఎస్‌కేలకు పంపిణీ చేసినట్లు వెల్లడించారు.రైతులు తమ పట్టాదారు పాసుపుస్తకం లేదా 1-బి పత్రం, ఆధార్ కార్డుతో సంబంధిత గ్రామంలోని రైతు సేవా కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు. గ్రామ వ్యవసాయ శాఖ అధికారికి అవసరమైన పత్రాలు అందజేసి, రైతుల సెల్‌ఫోన్‌కు వచ్చే ఓటీపీని నమోదు చేసిన అనంతరం యూరియా, డీఏపీ ఎరువులను పొందవచ్చని తెలిపారు.ప్రభుత్వం కల్పిస్తున్న ఈ సౌకర్యాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి నాగేశ్వర్ రెడ్డి కోరారు.



# కూటమి రెండేళ్ల పాలనకు ఘన వేడుకలు

### ఏళ్ల నమ్మకం కార్యక్రమంలో ప్రజా సంక్షేమం అభివృద్ధే లక్ష్యమని నేతల వెల్లడి

**శ్రీ సత్యసాయి జూన్ 16 సూర్య న్యూస్:**









ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తిలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో మంగళవారం 'ఏళ్ల నమ్మకం' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత, హిందూపురం ఎంపీ బీకే పార్థసారథి, పలువురు ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేస్తూ ప్రజల విశ్వాసాన్ని మరింత బలపరిచిందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం వేగంగా స్పందిస్తూ శాంతిభద్రతలు, సంక్షేమం, యువత భవిష్యత్తుకు ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.మంత్రి సవిత మాట్లాడుతూ కూటమి పాలన ప్రజల నమ్మకానికి ప్రతీకగా నిలిచిందని పేర్కొన్నారు. ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం, సమస్యలకు సమర్థవంతమైన పరిష్కారం చూపడం వల్ల ప్రజల్లో ప్రభుత్వంపై విశ్వాసం పెరిగిందన్నారు. జిల్లాలో మౌలిక వసతులు, సాగునీరు, తాగునీరు, సంక్షేమ పథకాల అమలుపై ప్రత్యేక దృష్టి సారిస్తామని చెప్పారు.జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమానికి సమ ప్రాధాన్యత ఇస్తూ ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదలకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. రాయలసీమ హార్టికల్చర్ హబ్‌లో భాగంగా జిల్లాకు అధిక నిధులు కేటాయించడంతో ఉద్యాన పంటల సాగు విస్తరణకు అవకాశం కలిగిందన్నారు. అలాగే 450 కిలోమీటర్ల సీసీ రోడ్లు, 100 కిలోమీటర్ల బీటీ రోడ్ల నిర్మాణ పనులు చేపట్టినట్లు వెల్లడించారు.కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, కూటమి అనుబంధ పక్షాల నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.


### రైతులకు సబ్సిడీ వేరుశనగ...
## విత్తనాలు పంపిణీ

**దేవనకొండ జూన్ 16 సూర్య న్యూస్:** ఖరీఫ్ సీజన్--2026ను దృష్టిలో ఉంచుకుని మండల కేంద్రంలో టీడీపీ మండల కన్వీనర్ విజయభాస్కర్ గౌడ్, మండల వ్యవసాయ అధికారి బి. ఉషారాణి ఆధ్వర్యంలో రైతులకు సబ్సిడీపై వేరుశనగ విత్తనాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి ఉషారాణి మాట్లాడుతూ వేరుశనగ విత్తనాల పూర్తి ధర రూ.10,200 కాగా, ప్రభుత్వం 40 శాతం సబ్సిడీగా రూ.4,080 అందిస్తోందని, రైతులు కేవలం రూ.6,120 చెల్లించి విత్తనాలు పొందవచ్చని తెలిపారు.మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాల్లో వేరుశనగ విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, అవసరమైన రైతులు ఆధార్ కార్డు, పాస్‌బుక్‌తో వెళ్లి నమోదు చేసుకుని విత్తనాలు పొందాలని సూచించారు.అదేవిధంగా మండలంలోని రైతు సేవా కేంద్రాల్లో యూరియా, డీఏపీ ఎరువులు కూడా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఇూఅూ×మీ యాప్ ద్వారా ఎరువుల పంపిణీ జరుగుతుందని, భూమి కలిగిన రైతులకు మాత్రమే ఎరువులు అందజేస్తామని పేర్కొన్నారు. రైతులు తమ గ్రామానికి సంబంధించిన రైతు సేవా కేంద్రం నుంచే ఎరువులు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఆకుల వీరేష్, వెలమకూరు మాజీ సర్పంచ్ విజయ్ భాస్కర్, కూటమి నాయకులు, ఏఈఓలు రంగన్న, మల్లికార్జున, వీఎచ్ఏ హసీనా, వీఏఏ కళావతి తదితరులు పాల్గొన్నారు.



### విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీ చేసిన...
## కాచనపల్లి సర్పంచ్ యలం రేవతి

**మహబూబాబాద్ జూన్ 16 సూర్య న్యూస్:** వేసవి సెలవుల అనంతరం పాఠశాలలు పునఃప్రారంభం కావడంతో బయ్యారం మండలం కాచనపల్లి పాఠశాల విద్యార్థుల సందడితో కళకళలాడింది. 2026-27 విద్యా సం వత్సరానికి శ్రీకారం చుడు తూ విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోట్‌బుక్స్, పెన్నులను సర్పంచ్ యలం రేవతి చేతులమీదుగా పంపి ణి చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, విద్యార్థులు చదువుపై ప్రత్యేక శ్రద్ధ కనబర్చి ప్రభుత్వం అందిస్తున్న విద్యా వనరులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎల్ల స్వామి,ఉపాధ్యాయ బృందం కిషన్,స్వర్ణ,అంగన్వాడీ టీచర్స్ శ్రీదేవి, ఉమారాణి,కార్యదర్శి శేఖర్,ఉప సర్పంచ్ శ్రీను,వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



### కమ్మపల్లి దాడులలో 8 మందిపై
## పోలీసు కేసులు

**న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తా-దేరంగుల పద్మావతి**
**మా ఇంటి పట్టా స్థలాలు ఆక్రమించి మా పైనే దాడులా**

**చిన్నగొట్టిగల్లు జూన్ 16 సూర్య న్యూస్ :** మండలం లోని తిప్పిరెడ్డిగారిపల్లి పంచాయతీ, ఓరుగంటి వారి పల్లికి చెందిన దేరంగుల చెంగల్ రాయులు భార్య పద్మావతి పై ప్రత్యర్థులు దాడి చేసి గాయపరిచిన సంఘటనతో భాకరాపేట పోలీసులకు ఇచ్చిన పిర్యాదు మేరకు,కమ్మపల్లికి చెందిన ఆత్మకూరి రాజగోపాల్ నాయుడు, శోభారాణి, పవన్ నాయుడు, వీరపల్లి జయలక్ష్మి,గిరి ప్రసాద్ నాయుడు,దివ్య, మీనాక్షి, కుమార్ నాయుడులపై 118(1),79,351(3), ఆర్ /డబ్ల్యు 3(5) బి.ఎన్.ఎస్ లు వంటి సెక్షన్ లతో కేసు నమోదు చేశారు.ఈ సందర్భంగా బాధితురాలు దేరంగుల పద్మావతి తెలిపిన వివరాలు మేరకు కమ్మపల్లి ప్రాంతంలో ఉన్న 72/1, 76, 85/2 నెంబర్ గల ఇంటి పట్టాలను గ్రామకంఠం సర్వే నెంబర్ 76నందు పేదలకు ఇంటి స్థలాలుగా ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు .గురువారం మధ్యాహ్నం 2గంటల ప్రాంతంలో తమకు సంబందించిన పట్టా స్థలంలో ఇంటి నిర్మాణాలు చేపట్టడం కొరకు జెసిబి యంత్ర సహాయంతో చదును చేస్తుండగా రాజకీయ పలుకుబడి కలిగిన ఆత్మకూరి రాజగోపాల్ నాయుడు అతని బంధుమిత్రులుతో కలిసి హింసను ప్రేరేపిస్తూ తన పై దాడి చేస్తూ కట్టెలతో కొట్టి, రక్త గాయాలు పాలు చేసారని తెలిపారు.గతంలో దేరంగుల శివశంకర్ తో 2020నుంచి రాజగోపాల్ నాయుడుకి విభేదాలు ఉన్నాయని అప్పట్లో తీసిన వీడియోలను ఇప్పటికి వాడుకుంటున్నారని,తనకు న్యాయం జరిగే వరకు న్యాయం పోరాటం చేస్తానన్నారు.

### ఐస్ ఫ్రీజర్ దాతను సన్మానించిన
## ఎమ్మెల్యే కోరం కనకయ్య

**మహబూబాబాద్ జూన్ 16 సూర్య న్యూస్:** బయ్యారం మండలం కొత్తపేట గ్రామ సర్పంచ్ భూక్యా ప్రవీణ్ నాయక్ అభ్యర్థన మేరకు గ్రామ ప్రజలకు అవసరమైన సేవలను అందించాలనే ఉద్దేశ్యంతో ఆళ్ల శ్రీనివాస్ తండ్రి ఆళ్ల కోటయ్య జ్ఞాపకార్థంగా కొత్తపేట గ్రామానికి ఐస్ ఫ్రీజర్ (శవపేటిక)ను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య ఆళ్ల శ్రీనివాస్ ని,వారి మాతృమూర్తి శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు.గ్రామ ప్రజల అవసరాలను గుర్తించి సామాజిక బాధ్యతతో ముందుకు వచ్చిన వారి సేవా భావాన్ని ఎమ్మెల్యే ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో సోసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి,స్థానిక ప్రజా ప్రతినిధులు,గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకుల కిలాడీ సూర్యం,దేవినేని రాము,గట్టు రాము,బోడ సాయి,రఘుపతి, మధన్,దేశిని రాంబాబు,అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# మునికూడలిలో మురుగు నీటి సమస్యలపై అధికారుల పరిశీలన

**పుష్కరాల నాటికి పనులు పూర్తి చేయాలని ఆదేశం**
**సోక్‌పిట్లు, సామూహిక సోక్‌పిట్లు, మ్యాజిక్ డ్రెయిన్ల ఏర్పాటుకు ప్రణాళిక**

**తూర్పుగోదావరి/ సీతానగరం జూన్ 16సూర్య న్యూస్:** మండలంలోని మునికూడలి గ్రామంలో మురుగు నీరు నిల్వ ఉండకుండా శాశ్వత పరిష్కార చర్యలు చేపట్టేందుకు ఉన్నతాధికారులు మంగళవారం విస్తృతంగా పరిశీలన నిర్వహించారు. ప్రధాన నాణ్యత నియంత్రణ అధికారి బి. గోపిచంద్ ఆధ్వర్యంలో గ్రామంలోని డ్రెయినేజీ వ్యవస్థను పరిశీలించి, నీరు నిల్వ అయ్యే ప్రాంతాలను గుర్తించారు.ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటి సర్వే నిర్వహించి, మురుగు నీటి పారుదల మెరుగుపరిచేందుకు వ్యక్తిగత సోక్‌పిట్లు, సామూహిక సోక్‌పిట్లు, మ్యాజిక్ డ్రెయిన్లు ఏర్పాటు చేయాల్సిన ప్రాంతాలను గుర్తించారు. గ్రామీణ నీటి సరఫరా శాఖ కార్యనిర్వాహక ఇంజినీర్ డి. శ్రీనివాస్, ఉప కార్యనిర్వాహక ఇంజినీర్ బి.వి. గిరి, జిల్లా నాణ్యత నియంత్రణ అధికారి నరేష్, ఉపాధి హామీ పథకం సహాయ ప్రాజెక్టు అధికారి బి.వి. సత్యవతి తదితర అధికారులు ఈ పరిశీలనలో పాల్గొన్నారు.పనులకు సంబంధించిన అంచనాలను గ్రామీణ నీటి సరఫరా శాఖ, ఉపాధి హామీ పథకం అధికారులు త్వరితగతిన సిద్ధం చేయాలని ప్రధాన నాణ్యత నియంత్రణ అధికారి ఆదేశించారు. రానున్న పుష్కరాల నాటికి గ్రామంలో మురుగు నీటి సమస్యకు పూర్తిస్థాయి పరిష్కారం చూపేలా అన్ని పనులను ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సాంకేతిక సహాయకుడు సింహాద్రి, క్షేత్ర సహాయకుడు అబ్బులు, ఉపాధి హామీ పథకం సిబ్బంది, గ్రామ కార్యదర్శి, గ్రామ కూటమి నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. గ్రామ పరిశుభ్రత, ప్రజారోగ్య పరిరక్షణకు ఈ చర్యలు ఎంతో ఉపయోగపడతాయని అధికారులు పేర్కొన్నారు.





సూర్య
జాతీయ తెలుగు దినపత్రిక
బుధవారం 17 జూన్, 2026

## ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని జయప్రదం చేయండి

**రజిని, రక్త బంధం ట్రస్ట్ అధ్యక్షులు కన్నా వెంకటేష్**



**ధర్మవరం జూన్ 16 సూర్య న్యూస్ :** పట్టణంలోని ఎన్జీవో హోం నందు జూన్ 17వ తేదీ బుధవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు మెగా రక్తదాన శిబిరమును నిర్వహిస్తున్నట్లు రజనీ ట్రస్ట్, రక్త బంధం ట్రస్ట్ అధ్యక్షులు గన్నా వెంకటేష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ రక్త దాతల దినోత్సవం సందర్భంగా ఈ రక్తదాన శిబిరమును నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే రక్తదాతలకు ఘనంగా చిరు జ్ఞాపకాలు కూడా అందించడం జరుగుతుందని తెలిపారు. కావున ట్రస్ట్ సభ్యులతో పాటు రక్తదానం చేసే ఆసక్తి గల దాతలు కూడా ఇందులో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు.

## సార్వా సీజన్ కు సాగు నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు





**తాళ్లపూడి జూన్ 16 సూర్య న్యూస్ :** సార్వా సీజన్ కు సాగు నీటిని విడుదల చేసిన కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో బకాయిలు ఉన్న రైతులు వెంటనే బకాయిలు తీర్చి ఎత్తిపోతల పథకాన్ని మరింత అభివృద్ధి పదంలోకి తీసుకువెళ్లాలని అన్నారు. పథకం కు అవసరమైన నిధులు తను సమకూరుస్తానని, రైతుల తరవున బకాయిలు చెల్లించి పథకం అధ్యక్షులు ముళ్ళపూడి రామ చంద్రం కు అండగా ఉండాలని ఎమ్మెల్యే కోరారు. అంతే కాకుండా మోటార్ల కెపాసిటీ పెంచేందుకు ప్రతిపాదనలు పెట్టామని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ముళ్ళపూడి రామచంద్రం, ఉపాధ్యక్షులు గన్నిన సత్తిబాబు, మద్దిపట్ల శివరామకృష్ణ, ఇరిగేషన్ శాఖ అధికారి గురవయ్య, తెలుగుదేశం నాయకులు దొండమూడి శేషు, టీడీపీ నాయకులు నామన పరమేశ్వరరావు, కాకర్ల శ్రీనివాస్, వేగేశ్వరపురం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కైగాల శ్రీను, మద్దుకూరి శంకరం, కూచిపూడి గణపతి, పోచవరం సొసైటీ అధ్యక్షులు అనపర్తి ప్రసాద్, మరియు ఆయ కొట్టు రైతులు పాల్గొన్నారు.

## జూన్ 18న రంపచోడవరంలో... ప్రభుత్వ రెండేళ్ల పాలన విజయోత్సవాలు

**ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలి: జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్**



**రంపచోడవరం జూన్ 16 సూర్య న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా జూన్ 18, 2026న రంపచోడవరం జూనియర్ కళాశాల మైదానంలో ప్రత్యేక విజయోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పోలవరం జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ తెలిపారు.మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ హామీలు, సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వివిధ ప్రభుత్వ శాఖల సేవలకు సంబంధించిన ప్రత్యేక స్టాల్స్‌ను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు.అ లాగే ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందిన వారి విజయగాథలను ప్రదర్శించనున్నట్లు తెలిపారు. ప్రజలకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడంతో పాటు అర్హులైన వారికి అవసరమైన సేవలు అందించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు.స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, లబ్ధిదారుల సమక్షంలో కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. జూన్ 18న జూనియర్ కళాశాల ప్రాంగణంలో జరిగే ఈ విజయోత్సవ కార్యక్రమానికి ప్రజలు అధిక సంఖ్యలో హాజరై ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన పొందాలని జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ పిలుపునిచ్చారు.

## విశ్వజనీనసూత్రాల..సమాహారం సనాతనధర్మం

**డా. బోలుగద్దె అనిల్ కుమార్**

**నంద్యాల జూన్ 16సూర్య న్యూస్ :** సంస్కృతి,కులమత ప్రాంతభేదాలు లేకుండా ప్రపంచ వ్యాప్తంగా అందరికీ వర్తించే ప్రాథమికసూత్రాలనే విశ్వజనీన సూత్రాలంటారని, సత్యం,



అహింస, చర్యకు ప్రతిచర్య వంటి కర్మ సిద్ధాంతం, కారుణ్యం, ప్రకృతి ధర్మాలు ఇవన్నీ విశ్వజనీన సూత్రా లేనని, ఈ సూత్రాలన్నీ సనాతనధర్మానికి ఆధారభూ తమైన వేదాలు, ఉపనిషత్తులు, ఇతిహాసాలు, పురాణాలు మొదలైన వాటిలో ఉన్నాయనీ, ఈ సూత్రాలు మహర్షుల ద్వారా ఆధ్యాత్మిక, శాస్త్రీయ, ధర్మసూత్రాలుగా వర్గీకరింపబడి మన వరకు అందాయని, ఈ ధర్మాలు మూర్తీభవించి దశావతారాలుగా భారతదేశముపై నడయాడినాయని, విదేశీయుల విజ్ఞాన పరిశోధనల్లో సైతం తమ ఉనికిని చాటినాయని ప్రవచనకర్త డా. బోలుగద్దె అనిల్ కుమార్ అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో నంద్యాల మండలం, పెద్దకొట్టాల గ్రామంలోని శ్రీ రామాలయం నందు ఏర్పాటుచేసిన ధార్మిక ప్రవచనాల్లో భాగంగా వారు మొదటి రోజు ధార్మిక సందేశాన్ని వినిపించారు. ఈ కార్యక్రమంలో శ్రీరామాలయం కమిటీ చైర్మన్ అన్నెపురెడ్డి నాగప్రసాద్ రెడ్డి, గండా బాలశివారెడ్డి, సుబ్బారావు, రాముడు, పెద్ద వీరయ్య, లక్ష్మిదేవి, ఈశ్వరరావు, కుమ్మరి మద్దిలేటి, బి.బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమాలు మంగళవారం నుండి శనివారం వరకు ప్రతిరోజు సాయంత్రం 6-00 గంటలనుండి 8-00 గంటల వరకు జరుగనున్నాయని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి తెలిపారు.

# పబ్లిసిటీ కోసమే పవన్ కళ్యాణ్ పై అనుచిత వ్యాఖ్యలు

**వైసీపీ వ్యాఖ్యలను ఖండించిన జనసేన నాయకులు**




**జగ్గయ్యపేట జూన్16 సూర్య న్యూస్ :** కేవలం పబ్లిసిటీ కోసమే పవన్ కళ్యాణ్ పై వైసీపీ నాయకులు వ్యాఖ్యలు చేశారని,ఇది సరికాదని మంగళవారం పట్టణం లో జరిగిన సమావేశంలో జనసేన నాయకులు ఖండించారు.ఇటీవల ఓ సమావేశంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత ఇంటూరి రాజగోపాల్ (చిన్నా) ,రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభానుపై చేసిన వ్యక్తిగత వ్యాఖ్యలను జగ్గయ్యపేట జనసేన నాయకులు తీవ్రంగా ఖండించారు.రాజకీయంగా ప్రజల మద్దతు కోల్పోయిన కొందరు నాయకులు కేవలం పబ్లిసిటీ కోసం వ్యక్తిగత దూషణలకు పాల్పడుతున్నారని వారు విమర్శించారు. ప్రజా సమస్యలపై చర్చించాల్సిన నాయకులు వ్యక్తిగత విమర్శలు, అనుచిత వ్యాఖ్యలతో రాజకీయ సంస్కృతిని దిగజార్చడం బాధాకరమన్నారు. ఇంటూరి రాజగోపాల్ చేసిన వ్యాఖ్యలు జనసేన పార్టీ కార్యకర్తలు, అభిమానుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీశాయని అన్నారు.రాజకీయాల్లో విభేదాలు సహజమే అయినప్పటికీ, వ్యక్తిగత దూషణలు,అసభ్య పదజాలం ఉపయోగించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని అన్నారు.ఇలాంటి వ్యాఖ్యలను జనసేన పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోదని, ఇంటూరి రాజగోపాల్ (చిన్నా) క్షమాపణలు చెప్పాలని జనసేన నాయకులు డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలపై చర్చించకుండా వ్యక్తిగత విమర్శలకు దిగడం వైసీపీ నాయకుల దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని అన్నారు.

## సైదాపురంలో కూటమి విజయోత్సవ సభ



**సైదాపురం జూన్ 16 సూర్య న్యూస్ :** కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా మంగళవారం సైదాపురం మండల కేంద్రంలో విజయోత్సవ సభ నిర్వహించారు. ఈ సభలో వెంకటగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ పాల్గొని ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు, కార్యకర్తలకు వివరించారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గ స్థాయి కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ ఎల్లమ్మ తల్లి క్లాసీ గర్ల్స్ వన్ గ్రామ్ గోల్డ్ షోరూం ప్రారంభం

**రూ.1,000 కొనుగోలుపై కేవలం రూ.7కే గాజులు ప్రత్యేక ఆఫర్**





**కర్నూలుజూన్ 16 సూర్య న్యూస్:** నగరంలోని ఆర్ఎస్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ ఎల్లమ్మ తల్లి క్లాసీ గర్ల్స్ వన్ గ్రామ్ గోల్డ్ షోరూంను సినీ నటి అనన్య నాగళ్ల ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్ర మంలో నంద్యాల ఎంపీ శబరి, శ్రీశైలం దేవస్థానం పాలకమండలి సభ్యురాలు రేఖ గౌడ్, డీసీఎంఎస్ చైర్మన్ నాగేశ్వరరావు యాదవ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనన్య నాగళ్ల మాట్లాడుతూ కర్నూలు ప్రజలకు అభివాదం తెలిపారు. కుటుంబ సభ్యుల సహకారంతో ఒక యువతి వ్యాపార రంగంలో అడుగుపెట్టి షోరూం ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. ఆభరణాల నాణ్యత, ధరలు ఇతర దుకాణాలతో పోల్చి చూసిన అనంతరం మాత్రమే కొనుగోలు చేయాలని మహిళలకు సూచించారు. ఇక్కడ లభించే ఆభరణాలు నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా ఉండటంతో పాటు అందుబాటు ధరల్లో ఉన్నాయని తెలిపారు.రేఖ గౌడ్ మాట్లాడుతూ నేటి మహిళల అభిరుచులకు అనుగుణంగా వివిధ రకాల ఆభరణాలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని రూ. 1,000 విలువైన ఆభరణాలు కొనుగోలు చేసిన ప్రతి వినియోగదారునికి ప్రత్యేక ఆఫర్‌గా కేవలం రూ. 7కే గాజులు అందజేస్తున్నట్లు తెలిపారు.ఈ అరుదైన అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## మిస్సింగ్ మహిళ ఆచూకీ గుర్తింపు


**పోలీసుల చాకచక్యంతో వేగంగా ఛేదింపు**



**తూర్పుగోదావరి /సీతానగరంజూన్ 16సూర్య న్యూస్:** సీతానగరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన మహిళ అదృశ్య కేసును పోలీసులు వేగంగా ఛేదించి, మహిళను సురక్షితంగా గుర్తించారు. వివరాల్లోకెళ్తే మిస్సింగ్ అయినా మహిళ ప్రేమ వివాహం చేసుకున్నట్లుగా సబ్‌ఇన్‌స్పెక్టర్ ఎల్ శ్రీనివాసు తెలియజేశారు. సాంకేతిక ఆధారాలు, స్థానిక సమాచారం ఆధారంగా పోలీసులు గాలింపు చర్యలు చేపట్టి మహిళ ఆచూకీని గుర్తించారు.గుర్తించిన మహిళను అవసరమైన చట్టపరమైన ప్రక్రియలు పూర్తి చేసిన అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు పోలీసులు తెలిపారు.ప్రజలు ఎవరైనా కుటుంబ సభ్యులు కనిపించకపోయినా లేదా అనుమానాస్పద పరిస్థితులు గమనించినా వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని సీతానగరం ఎస్ ఐ ఎల్ శ్రీనివాస్ సూచించారు.

## నేడు మునికూడలిలో విద్యుత్ సరఫరా నిలిపివేత

**అభివృద్ధి పనుల నేపథ్యంలో ఉదయం 6 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు అంతరాయం**




**తూర్పుగోదావరి /సీతానగరం జూన్ 16 సూర్య న్యూస్:** మండలం లోని మునికూడలి గ్రామ పరిధిలో బుధవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు విద్యుత్ శాఖ అధికారి కట్ట చంద్రమోహన్ తెలిపారు. అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన పనులలో భాగంగా ఈ విద్యుత్ నిలిపివేత చేపడుతున్నట్లు పేర్కొన్నారు.నేడు ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు వెల్లడించారు. ఈ సమయంలో గృహ, వాణిజ్య, వ్యవసాయ విద్యుత్ వినియోగదారులకు సరఫరా అందుబాటులో ఉండదని తెలిపారు.వినియోగదారులు సహకరించాలని విజ్ఞప్తి

**ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని సూచన...** విద్యుత్ అంతరాయాన్ని దృష్టిలో ఉంచుకుని వినియోగదారులు ముందస్తుగా అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులు సూచించారు. విద్యుత్ వ్యవస్థ బలోపేతం, మౌలిక సదుపాయాల మెరుగుదల కోసం చేపడుతున్న పనులకు ప్రజలు సహకరించాలని కోరారు.తాత్కాలికంగా కలిగే అసౌకర్యాన్ని వినియోగదారులు సహృదయంతో స్వీకరించి విద్యుత్ శాఖ సిబ్బందికి సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. అభివృద్ధి పనులు పూర్తయిన వెంటనే విద్యుత్ సరఫరాను పునరుద్ధరిస్తామని తెలిపారు.

## మండల అభివృద్ధిపై సర్వసభ్య సమావేశం

**ప్రజా సమస్యల పరిష్కారానికి సమన్వయంతో పనిచేయాలి: ఎంపీపీ లక్ష్మీదేవి**



**దేవనకొండ జూన్ 16 సూర్య న్యూస్:** మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ లక్ష్మీదేవి ఆధ్వర్యంలో నిర్వహించారు. సమావేశంలో మండల అభివృద్ధి, గ్రామాల్లో అమలవుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు, తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం, రహదారులు, విద్య, వైద్యం తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు.ఈ సందర్భంగా ఎంపీపీ లక్ష్మీదేవి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు, ప్రజాప్రతినిధులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి లబ్ధిదారునికి చేరేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ఎంపీడీవో గౌరీదేవి మాట్లాడుతూ మండలంలోని వివిధ శాఖల పనితీరు, అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై వివరాలు వెల్లడించారు. ప్రజల నుంచి వచ్చే సమస్యలను సకాలంలో పరిష్కరించేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, మండల పరిషత్ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రథమ స్థానంలో నిలిచిన శ్రీకాళహస్తీశ్వర ఆలయం



**శ్రీకాళహస్తి జూన్ 16 సూర్య న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ శాఖ నిర్వహించిన సమగ్ర మూల్యాంకనంలో పరిపాలనలో పారదర్శకత, భక్తులకు మెరుగైన సేవలు, ఆలయ మరియు ఆలయ పరిసరాల పరిశుభ్రత, సౌకర్యాల కల్పన, అభివృద్ధి కార్యక్రమాల అమలు తదితర అంశాలలో అద్భుత పనితీరు కనబరిచినందుకు శ్రీకాళహస్తి దేవస్థానం రాష్ట్రవ్యాప్తంగా ప్రథమ స్థానం (1వ ర్యాంకు) సాధించింది. ఈ ఘనత సాధించడంలో సహకరించిన భక్తులు, దేవస్థాన కార్యనిర్వాహక అధికారులు, సిబ్బంది, సేవాదారులు మరియు పాలకమండలి సభ్యులందరికీ ఆలయ చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

# నేడు కూటమి రెండేళ్ల విజయోత్సవ సభ

**రాజమండ్రి ఆనం కళాక్షేత్రంలో ఘనంగా నిర్వహణ**





**రాజమహేంద్రవరం జూన్ 16 సూర్య న్యూస్:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా తూర్పుగోదావరి జిల్లాలో బుధవారం విజయోత్సవ సభ నిర్వహించనున్నట్లు జిల్లా పార్టీ అధ్యక్షుడు బొడ్డు వెంకటరమణ చౌదరి తెలిపారు. రాజమండ్రిలోని ఆనం కళాక్షేత్రం వేదికగా ఈ కార్యక్రమం జరగనుంది.ముఖ్య అతిథులుగా ప్రత్తిపాటి పుల్లారావు, నిమ్మల రామానాయుడు కూటమి ప్రజాప్రతినిధులు, నాయకుల సమీకరణ ఈ కార్యక్రమానికి ప్రత్తిపాటి పుల్లారావు, నిమ్మల రామానాయుడు ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు. అలాగే పార్టీ జాతీయ, రాష్ట్ర కమిటీ సభ్యులు, శాసనసభ్యులు, ఇన్‌ఛార్జీలు, పార్లమెంట్ సభ్యులు, వివిధ నామినేటెడ్ పదవుల్లో ఉన్న ప్రతినిధులు పాల్గొననున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. జిల్లాలోని పార్లమెంట్ పరిధిలో ఉన్న అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి పెద్ద సంఖ్యలో కూటమి నాయకులు, కార్యకర్తలు సభకు తరలిరానున్నట్లు తెలిపారు.ప్రభుత్వ విజయాలు ప్రజలకు వివరించే వేదిక సభను విజయవంతం చేయాలని వెంకటరమణ చౌదరి పిలుపు ఈ సందర్భంగా బొడ్డు వెంకటరమణ చౌదరి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించే వేదికగా ఈ విజయోత్సవ సభ నిలుస్తుందని పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఈ సభ దోహద పడుతుందన్నారు. కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. సభ విజయవంతానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.

# శ్రీశైలంలో పేరిణి నృత్య ప్రదర్శన నేడు

**శ్రీశైలం(దేవస్థానం) జూన్ 16 సూర్య న్యూస్:** శ్రీశైల దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధర్మపథం కార్యక్రమంలో భాగంగా నిత్యకళారాధన వేదికపై మంగళవారం




సాయంత్రం పేరిణి నృత్య ప్రదర్శన నిర్వహించనున్నట్లు దేవస్థానం కార్య నిర్వహణాధికారి కార్యాలయం తెలిపింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళా రాధన వేదిక వద్ద మహబూబ్‌నగర్‌కు చెందిన శ్రీ మారుతి ఆర్ట్స్ అకాడమీ కళాకారులుఈ ప్రదర్శన అందించనున్నారు.కార్యక్రమంలో తాండవ గణపతి, భో శంభో, శివ శివ శంకరా, హర హర శంభో, నమో నమో నటరాజ, దేవికైవారం తదితర భక్తి గీతాలకు నృత్య రూపకాలు ప్రదర్శించనున్నారు.ఈ ప్రదర్శనలో నివేదిత, అభిజ్ఞ, శివాని,నక్షత్ర,సుచరిత,శ్రావణి, అక్షయ్య, రూప, దివ్య, ఐశ్వర్య, ధరణి,చందన, నాగరాజు తదితర కళాకారులు పాల్గొననున్నారు.దేవస్థానం నిర్వహిస్తున్న నిత్యకళారాధన కార్యక్రమాల్లో హరికథ, బుర్రకథ,సంప్రదాయ నృత్యాలు, వాయిద్య సంగీతం,భక్తిరంజని వంటి సాంస్కృతిక కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు.శ్రీస్వామి,అమ్మవార్లకు జరిగే కైంకర్యాలు పరిపూర్ణంగా కొనసాగాలని ప్రాచీన భారతీయ కళా సంప్రదాయాల పరిరక్షణకు తోడ్పడాలనే ఉద్దేశంతో నిత్యకళారాధన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు దేవస్థానం వెల్లడించింది.

# ఘనంగా మిద్దెల హరి జన్మదిన వేడుకలు

**బాణాసాంచి కాల్చి సంబరాలు చేసుకున్న అభిమానలు**

**శ్రీకాళహస్తి జూన్ 16 సూర్య న్యూస్:** విద్యా ప్రదాత బడుగు బలహీన దళిత గిరిజన వర్గల నాయకుడు మాజీ ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ మిద్దెల హరి జన్మదిన వేడుకలను



యువసేన ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సోమవారం నగరి వీధిలోని కార్యాలయం ముందర మిద్దెల హరి యువసేన అభిమానుల సమక్షంలో జన్మదిన కేకును కట్ చేశారు. అభిమానులు బాణాసంచి కాల్చి స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మిద్దెల హరి యువసేన సభ్యులు కార్యకర్తలు నాయకులు అభిమానులు పాల్గొన్నారు.


## లక్ష్మీనారాయణస్వామి సన్నిధిలో వైభవంగా..

# పెరియాళ్వార్ ఉత్సవాలు ప్రారంభం

**ప్రబంధ పాశురాల పారాయణంతో ఆధ్యాత్మిక వాతావరణం**

**జూన్ 25న గరుడ-గజ వాహనాలపై స్వామివారు, పెరియాళ్వార్ దివ్య విహారం**

**తిరుపతి జూన్ 16 సూర్య న్యూస్:** తిరుపతిలోని శ్రీ గోవిందరాజస్వామి ఆలయంకు అనుబంధంగా ఉన్న లక్ష్మీనారాయణస్వామి ఆలయంలో వైష్ణవ సంప్రదాయ



మహామహుడు, మహావిష్ణువు పరమభక్తుడు అయిన పెరియాళ్వార్ ఉత్సవాలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ ఉత్సవాలు జూన్ 25 వరకు భక్తిశ్రద్ధలతో కొనసాగనున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఉదయం, సాయంత్రం పెద్దజీయర్ స్వామి, చిన్నజీయర్ స్వామి తమ శిష్యబృందంతో కలిసి పెరియాళ్వార్ సన్నిధిలో దివ్యప్రబంధ పాశురాలను భక్తిపూర్వకంగా పారాయణం చేసి ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించారు.శ్రీమహావిష్ణువు అనుగ్రహాన్ని పొందిన మహాభాగవతుడు, ఆండాళ్ అమ్మవారి తండ్రి అయిన పెరియాళ్వార్ తులసీమాలలను స్వయంగా తయారు చేసి ప్రతిరోజూ స్వామివారికి సమర్పించేవారని అర్చకులు తెలిపారు. ఆయన రచించిన పాశురాలు నేటికీ వైష్ణవ సంప్రదాయంలో ఆధ్యాత్మిక మార్గదర్శకాలుగా నిలిచాయని వివరించారు.ఉత్సవాల చివరి రోజైన జూన్ 25న ఉదయం పెరియాళ్వార్‌కు తిరుమంజనం నిర్వహించనున్నారు. అనంతరం సాయంత్రం గోవిందరాజస్వామివారు గరుడవాహనంపై, పెరియాళ్వార్ గజవాహనంపై ఆలయ నాలుగు మాడవీధుల్లో విహరిస్తూ భక్తులకు దివ్యమంగళ దర్శనం ప్రసాదించనున్నారు.ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ చిరంజీవి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ ధనుంజయ, ఇతర అధికారులు, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తి కోర్టుకు న్యాయమూర్తులు

# నియమించండి

**శ్రీకాళహస్తి జూన్ 16 సూర్య న్యూస్:** ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తి పట్టణంలో ఉన్న వివిధ కోర్టులకు న్యాయమూర్తులు నియమించాల్సిందిగా శ్రీకాళహస్తి బార్ అసోసియేషన్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. మంగళవారం ఉదయం అధ్యక్షులు





ఆరంభాకం ముని ప్రసాద్, ప్రధాన కార్యదర్శి ఎం. తులసీరామ్, ఉపాధ్యక్షులు కాకి చిన్న అంకయ్య ఆధ్వర్యంలో అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు. అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్, సీనియర్ సివిల్ జడ్జి, 12వ అదనపు సెషన్స్ జిల్లా జడ్జ్ కోర్టులకు న్యాయమూర్తుల నియామకం జరగకపోవడంతో కక్షిదారులు తీవ్ర ఇబ్బందులకు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా ఫోర్ట్ పోలియో జడ్జిని, జిల్లా ప్రధాన జడ్జిని కలిసి వినతి పత్రాలు అందజేసి తగు చర్యలు తీసుకోవాలని కోరినప్పటికీ పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నాలుగు కోర్టులకు జడ్జి లు లేకపోవడంతో కక్షిదారులతోపాటు జూనియర్ న్యాయవాదులు పలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆవేద వ్యక్తం చేశారు. న్యాయవాదుల ఐక్యతగా కలిసి సమస్యను రాష్ట్ర ప్రధాన న్యాయమూర్తి దృష్టికి తీసుకుపోవాలని నిర్ణయించారు. సమస్యను వీలైనంత త్వరగా పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. సీనియర్ న్యాయవాదులు ఉదయనాథ్, చెంబేటి ప్రభాకర్ రెడ్డి, పొన్నేపల్లి వెంకటాచలపతి, దశరథ రామిరెడ్డి, భక్తవత్సలా నాయుడు, కన్నలి ప్రభాకర్ రెడ్డి, వీర రాఘవరెడ్డి, వెంకటస్వామి, కే.కుమార్, మల్లికార్జునయ్య, వడకలూరు మస్తానయ్య పలు సూచనలు సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు మహిళా న్యాయవాదులు, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## మహిళా సమాజాన్ని అవమానించే వ్యాఖ్యలకు...

# తగిన సమాధానం చెబుతాం: డాక్టర్ పత్తి హిమబిందు

**మహిళా శక్తిని తక్కువ అంచనా వేయొద్దు-తెలుగు మహిళల హెచ్చరిక**

**గుంతకల్లు జూన్ 16 సూర్య న్యూస్:** మహిళల గౌరవాన్ని కించపరిచే విధంగా ఎవరైనా వ్యాఖ్యలు చేస్తే తెలుగు మహిళలు చూస్తూ ఊరుకోరని టీడీపీ మహిళా నాయకులు హెచ్చరించారు. మహిళలను అవమానించే సంస్కృతికి ప్రజాస్వామ్యంలో స్థానం లేదని, ఇలాంటి వ్యాఖ్యలు చేసే వారిపై ప్రజలే తగిన సమాధానం చెబుతారని పేర్కొన్నారు. ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, టీడీపీ గుంతకల్లు నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి ఆదేశాల మేరకు టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, డాక్టర్స్ సెల్ అధ్యక్షురాలు డాక్టర్ పత్తి హిమబిందు ఆధ్వర్యంలో మంగళవారం ఎన్టీఆర్ సర్కిల్ వద్ద భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు.రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనితపై మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ కూటమి తెలుగు మహిళా నాయకులు, కార్యకర్తలు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి చిత్రపటానికి కోడిగుడ్లు విసిరి తమ నిరసనను వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ పత్తి



హిమబిందు మాట్లాడుతూ రాజకీయాల్లో విమర్శలు సహజమేనని, అయితే మహిళల వ్యక్తిత్వాన్ని, గౌరవాన్ని దెబ్బతీసే విధంగా మాట్లాడటం ఏమాత్రం సమర్థనీయం కాదని అన్నారు. మహిళలను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ముఖ్యంగా ప్రజా జీవితంలో ఉన్న నాయకులు మరింత సంయమనంతో వ్యవహరించాలని సూచించారు.మహిళా సమాజాన్ని కించపరిచే వ్యాఖ్యలకు వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మహిళల ఆత్మగౌరవంపై దాడి జరిగితే రాష్ట్రవ్యాప్తంగా తెలుగు మహిళలు ఉద్యమిస్తారని హెచ్చరించారు. మహిళా శక్తిని తక్కువ అంచనా వేయవద్దని, మహిళల గౌరవం కోసం ఎంతటి పోరాటానికైనా సిద్ధంగా ఉంటామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో అంజలి, జయమ్మ, విద్యారాణి, మెరున్నిసా బేగం, జనసేన వీర మహిళ బండి చంద్రకళ, విజయలక్ష్మి, ఇందిరమ్మ, జీవిత, బి.ఎల్. లక్ష్మి, వీరమ్మ, సుజాత, స్రవంతి, సుంకమ్మ తదితర మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.మహిళల గౌరవాన్ని కాపాడటమే తమ ప్రధాన లక్ష్యమని, భవిష్యత్తులో ఇలాంటి వ్యాఖ్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని నాయకులు స్పష్టం చేశారు.

# సూపర్ సిక్స్ హామీలను అమలుపరచండి

**ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్.**

**శ్రీకాళహస్తి జూన్ 16 సూర్య న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను పూర్తిస్థాయిలో అమలు పరచాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా



ప్రధాన కార్యదర్శి దాసరి జనార్ధన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం నాడు శ్రీకాళ హస్తిలోని సుందరయ్య భవన్లో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం తిరుపతి జిల్లా కమిటీ సమావేశం బాలకృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి జనార్ధన్ మాట్లాడుతూ ఎన్నికల ముందు తెలుగుదేశం కూటమి సూపర్ సిక్స్ పేరుతో అనేక హామీలు ఇచ్చి నేడు పూర్తిస్థాయిలో అమలు చేయకుండానే సూపర్ సిక్స్ సూపర్ సక్సెస్ అనే పేరుతో ప్రజలను మభ్యపెడుతున్నారని విమర్శించారు.సూపర్ సిక్స్ లో భాగంగా ఇచ్చిన హామీ ఆడబిడ్డ నిధి, 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు నెలకు 1500 రూపాయలు ఇస్తామని ప్రకటించారు, నిరుద్యోగులకు నెలకు 3000 రూపాయలు నిరుద్యోగ భృతి ఇస్తామని ప్రకటించి యువతకు వెన్నుపోటు పొడిచారని, మూడు గ్యాస్ ల పథకం అటకెక్కిందని, బీసీలకు 50 సంవత్సరాలకే పింఛన్లు మంజూరు చేస్తామన్న హామీ నెరవేర్చలేదని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రభుత్వం భారీ స్థాయిలు ఇచ్చిన హామీలను అమలు చేయకనే అమలు చేసినట్లు అనేక సభల్లో రాష్ట్ర ప్రభుత్వం చెప్పడం పేద ప్రజలను మోసం చేయడమేనని విమర్శించారు. గ్రామాల్లో గ్రామీణ పేదలకు మూడు సెంట్లు స్థలానికి పట్టా ఇచ్చి, పక్కాగృహాలు నిర్మిస్తామన్న హామీ కూడా అమలు పరచలేదని తక్షణమే పేదలకు మూడు సెంట్లు ఇంటి స్థలం, ఐదు లక్షల రూపాయలతో పక్కా ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకాన్ని పాత పద్ధతిలో కొనసాగిస్తూ సంవత్సరానికి 200 రోజులు పని కల్పించి రోజుకు 600 రూపాయల వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రెండు పూటలా ఫేస్ యాప్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు .సాగులో ఉన్న పేదలకు భూ పంపిణీ పేరుతో డికెటి పట్టాలు మంజూరు చేయాలని ,ఇప్పటికే ఉన్న ప్రభుత్వ భూములను పేదలకు పంచి ఆక్రమణదారులకు అడ్డుకట్ట వేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సమస్యలన్నిటిని అమలు చేయకపోతే రాబోయే రోజుల్లో పేదలందరినీ కదిలించి ప్రభుత్వంపై పోరాటాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు . ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బాలకృష్ణ ఉపాధ్యక్షులు గురవమ్మ, నలుగురి రమణయ్య ,సహాయ కార్యదర్శి వరలక్ష్మి, రాజగోపాల్, జిల్లా కమిటీ సభ్యులు సుబ్బయ్య, బాల గురవయ్య, శంకరయ్య ,వెంకటయ్య నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కత్తినాంపల్లిలో తాగునీటి సమస్య

# పరిష్కారానికి చర్యలు

**యాడికి జూన్ 16 సూర్య న్యూస్:** మండల పరిధిలోని కత్తినాంపల్లి గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్య పరిష్కారానికి అధికారులు, ప్రజాప్రతినిధులు తక్షణ చర్యలు చేపట్టారు.





గ్రామంలో తీవ్రంగా ఉన్న నీటి సమస్యను స్థానికులు మండల కన్వీనర్ దడియాల ఆదినారాయణ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన వెంటనే ఎమ్మెల్యే అస్మిత్ రెడ్డికి సమాచారం అందించారు. సమస్యపై స్పందించిన ఎమ్మెల్యే అస్మిత్ రెడ్డి, గ్రామంలో పరిస్థితిని పరిశీలించి వెంటనే పరిష్కార చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఆయన సూచనల మేరకు గ్రామీణ నీటి సరఫరా విభాగం సహాయ ఇంజనీర్ దేవకుమార్, సాంకేతిక సహాయకుడు పాండులతో కలిసి మండల కన్వీనర్ దడియాల ఆదినారాయణ కత్తినాంపల్లి గ్రామాన్ని సందర్శించారు.గ్రామంలో జరుగుతున్న తాగునీటి సరఫరా పనులను పరిశీలించిన అధికారులు, స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు కొత్త పైప్‌లైన్ ఏర్పాటు చేయాలని కోరగా, ప్రజల విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించిన ఆదినారాయణ రెండు రోజుల్లో కొత్త పైప్‌లైన్ పనులు పూర్తి చేయించి తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పిస్తామని హామీ ఇచ్చారు. గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారానికి అధికారులు, ప్రజాప్రతినిధులు వేగంగా స్పందించడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# రెండేళ్ల నమ్మకం కార్యక్రమంలో పాల్గొన్న ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్

**రెండేళ్లలో ఉదయగిరి అభివృద్ధికి రూ.650 కోట్ల పనులు...దుత్తలూరులో రూ.2,500 కోట్లతో 5 పరిశ్రమలు- యువతకు భారీ ఉద్యోగావకాశాలు**

**ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం: ఎమ్మెల్యే కాకర్ల సురేష్**

**ఉదయగిరి జూన్ 16సూర్య న్యూస్:** నెల్లూరు నగరంలోని కస్తూరి దేవి గార్డెన్స్‌లో కలెక్టర్ శ్రీ హిమాన్షు శుక్లా అధ్యక్షతన రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన "రెండేళ్ల







నమ్మకం – అభివృద్ధి, సంక్షేమం (మీ భూమి – మీ హక్కు)" కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా ప్రతినిధులు, రాజకీయ ప్రముఖులు, అతిరథ మహారథులతో కలిసి ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి విజయవంతంగా రెండేళ్లు పూర్తి చేసుకుందని, ఈ రెండు సంవత్సరాల కాలంలో అభివృద్ధి మరియు సంక్షేమాన్ని సమపాళ్లలో అమలు చేస్తూ ప్రజల జీవితాల్లో సానుకూల మార్పులు తీసుకువచ్చిందని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆశీస్సులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి కలిగిన నాయకత్వం, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారం, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు మంత్రివర్యులు నారా లోకేష్ ప్రత్యేక చొరవతో రాష్ట్రం అభివృద్ధి పథంలో వేగంగా దూసుకుపోతోందని పేర్కొన్నారు. ఉదయగిరి నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తూ పనిచేస్తోందని, గత రెండేళ్లలోనే సుమారు రూ.650 కోట్లతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని వివరించారు. రహదారులు, తాగునీటి సదుపాయాలు, పర్యాటక అభివృద్ధి, విద్య, వైద్యం, వ్యవసాయం, గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధి వంటి అనేక రంగాల్లో గణనీయమైన పురోగతి సాధించామని తెలిపారు. అలాగే దుత్తలూరు మండలంలో 1,400 ఎకరాల విస్తీర్ణంలో రూ.2,500 కోట్ల పెట్టుబడులతో ఐదు భారీ పరిశ్రమలను స్థాపించేందుకు చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. ఈ పరిశ్రమల ద్వారా ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా వేలాది మంది యువతకు ఉపాధి అవకాశాలు లభించనున్నాయని, నిరుద్యోగ యువత భవిష్యత్తును తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. ఉదయగిరి నియోజకవర్గాన్ని పారిశ్రామిక కేంద్రంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. అదేవిధంగా ఉదయగిరి నియోజకవర్గాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నామని చెప్పారు. దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సహకారంతో నర్రవాడ దేవాలయ అభివృద్ధికి రూ.12 కోట్లు కేటాయించి అభివృద్ధి పనులు చేపడుతున్నామని, అలాగే గ్రామీణ ప్రాంతాల్లో ఆధ్యాత్మిక వాతావరణాన్ని పెంపొందించేలా ఆలయాల నిర్మాణం, పునరుద్ధరణ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సహాయ సహకారాలతో ప్రతి పంచాయతీలో సీసీ రోడ్ల నిర్మాణం, చెరువుల ఆధునీకరణ, సాగునీటి వనరుల అభివృద్ధి, తాగునీటి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని వెల్లడించారు. గ్రామీణాభివృద్ధి మరియు ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదలకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని అన్నారు. అంతేకాకుండా వి.పి.ఆర్ ఫౌండేషన్ మరియు కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్య, వైద్యం, సామాజిక సేవా కార్యక్రమాలు, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు సహాయ సహకారాలు అందిస్తూ ప్రజల సంక్షేమానికి అంకితభావంతో పనిచేస్తున్నామని తెలిపారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా అభివృద్ధి, సంక్షేమం, ఉపాధి, మౌలిక వసతులు మరియు సామాజిక న్యాయం అనే ఐదు స్తంభాలపై కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని, ఉదయగిరి నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ స్పష్టం చేశారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ మరింత వేగంగా అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేసి ప్రతి కుటుంబానికి ప్రభుత్వ ఫలాలు అందేలా కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.

సూర్య



### అయినవిల్లి విఘ్నేశ్వర స్వామిని దర్శించుకున్న...

## రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు దంపతులు

**అయినవిల్లి జూన్ 16 సూర్య న్యూస్:** ప్రముఖ పుణ్యక్షేత్రం అయిన అయినవిల్లి శ్రీ సిద్ధి వినాయక (విఘ్నేశ్వర) స్వామి వారిని రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు దంపతులు



మంగళవారం దర్శిం చుకున్నారు. ఈ సందర్భంగా దేవాలయానికి చేరుకున్న రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు దంపతులకు ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు దంపతులు రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని స్వామివారిని పూజించారు.. అనంతరం ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనాలు అందించి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణాధికారి సత్యనారాయణ రాజు రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబుకు స్వామివారి చిత్రపటాన్ని జ్ఞాపికగా అందజేశారు. ఆలయ విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు గుత్తుల సాయి, జిల్లా ప్రధాన కార్యదర్శి గంధం పల్లంరాజు, రాజోలు టీడీపీ ఇన్‌చార్జ్ గొల్లపల్లి అమూల్య, మున్సిపల్ మాజీ చైర్మన్ చిక్కాల గణేష్, బీజేపీ నాయకులు యాళ్ల దొరబాబు, తాడి నరసింహారావు, మోకా సుబ్బారావు, గన్నవరం కోఆర్డినేటర్ టి.వి. సత్యనారాయణ, మద్దాల సుబ్బారావు, చిట్టూరి శ్రీను, మద్దాల రాజా, తిక్కిరెడ్డి వాసు, గనిశెట్టి అరవింద్, భజరంగ్ దళ్ నాయుడు, మండేల బాబీ తదితరులు పాల్గొన్నారు.

### 12 ఏళ్ల మోడీ పాలనలో...

## దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి

**కాకినాడ జూన్ 16 సూర్య న్యూస్:** ప్రధాని నరేంద్ర మోడీ 12 ఏళ్ల పాలనలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి జరిగిందని 'సర్' రాష్ట్ర కన్వీనర్ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి



పేర్కొన్నారు. 12 ఏళ్ల మోడీ పాలనలో బీజేపీ ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. మంగళవారం కాకినాడలో ఓ హోటల్లో దేశం సాధించిన అభివృద్ధిపై విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి బీజేపీ కాకినాడ జిల్లా అధ్యక్షుడు బిక్కిన విశ్వేశ్వరరావు అధ్యక్షత వహించగా రాష్ట్ర మీడియా అధికార ప్రతినిధి పెద్దిరెడ్డి రవికిరణ్ వివరాలను తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ మోడీ 12 ఏళు ్లగా ఓటింగ్ ద్వారా ఎంపికైన ప్రధానిగా పనిచేసి ఎన్నో రంగాలలో అభివృద్ధి సాధించారన్నారు. ప్రపంచంలో అతిపెద్ద నాలుగో ఆర్థిక వ్యవస్థగా అవతరించిందన్నారు ఇంకా 10 కోట్ల మందికి గ్యాస్ కనెక్షన్లు, పీఎం ఆవాస్ ద్వారా నాలుగు కోట్ల గృహాలు అందించారని చెప్పారు. స్వచ్ఛభారత్ పథకం ద్వారా కరెంట్ కోట్ల మరుగుదొడ్లను నిర్మించి ఆత్మాభిమానం కాపాడిందన్నారు. 11వేల కిలోమీటర్లు మెట్రో రైల్వే లైన్ వేసి124 మంది వందే భారత్ రైళ్లను ప్రయాణికులకు అందించిందన్నారు. ఇంకా సర్జికల్ స్ట్రైక్స్, ఆపరేషన్ సింధూర్ వంటి కార్యక్రమాలు చేబట్టి ఉగ్రవాదాన్ని నిరోధించిందన్నారు. జూన్ 21న అంతర్జాతీయ యోగా ఏర్పాటు చేసి ప్రపంచంలో పేరు, ప్రఖ్యాతలను ప్రధాని మోదీ భారతదేశంకు గౌరవంను తీసుకొచ్చారన్నారు. కాకినాడ- రాజమహేంద్రవరం కెనాల్ రోడ్డు జాతీయ రహదారిగా వెడల్పు చేస్తామని నల్లమిల్లి చెప్పారు. ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాలగ్రామ లక్ష్మీ ప్రసన్న, బీజేపీ నాయకులు యెనిమిరెడ్డి మాలకొండయ్య, దువ్వూరి సుబ్రహ్మణ్యం, విశ్వనాథపల్లి శ్రీనివాసరాజు, కుండల సాయికుమార్, చక్కా రమేష్, తదితరులు పాల్గొన్నారు

### సామర్లకోటవార్డు సెక్రటరీలపై మున్సిపల్ క్లస్టర్...

## పని భారం తగ్గించాలి

**సామర్లకోట జూన్ 16 సూర్య న్యూస్:** సామర్లకోట వార్డు సెక్రటరీలపై మున్సిపల్ క్లస్టర్ పని భారం తగ్గించాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్ నామ కనకారావు గారికి వినతి



పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి చంద్ర మళ్ల పద్మ సామర్లకోట సిఐటియు కన్వీనర్ తలారి నాగమణి మాట్లాడుతూ వార్డు హెల్త్ సెక్రటరీలు ఇప్పటికే 82 యాప్లు పని భారంతో పని చేస్తూ ఉండగా ఇప్పుడు కొత్తగా వచ్చిన మున్సిపల్ కమిషనర్ గారు మరియు ఇంచార్జ్ మేనేజర్ నూకాంబిక హెల్త్ సెక్రటరీలను కూడా చూడకుండా మేము చెప్పిన పనులన్నీ మీరు చేయాల్సిందేనని వత్తిడి చేయడం పైగా నేనే మీకు జీతాలు ఇవ్వాలి మీ జీతాలు ఎలా తీసుకుంటారు నేను చూస్తాను అని బెదిరింపులు చేయడం దారుణమన్నారు అన్ని మున్సిపల్ పరిధిలో ఏ విధముగా పని చేస్తున్నారో అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జీవో ప్రకారం మేం పని చేస్తామని చెప్పినా అవి చెత్తబుట్టలో పడేయండి నేనిచ్చే సొంతంగా జీవోను అమలు చేయాలని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు గతంలో కూడా పిఠాపురం మున్సిపల్ వర్కర్ పై ఏ రకంగా అసభ్యకర పదజాలంతో చులకనగా మాట్లాడారో అలాగే ఇక్కడ కూడా మాట్లాడడం మార్పు అయితే లేదన్నారు ఇప్పటికే 82 యాప్లతో పని భారం పెరిగిపోయిశా రీరకంగానూ మరియు మానసికంగాను ఒత్తిడికి లోనయి అనేక అనారోగ్యాలకు గురవడం జరుగుతుందన్నారు ఒక ప్రక్క హెల్త్ సంబంధించిన 82 యాప్లు మరోపక్క మున్సిపల్ కి సంబంధించిన క్ల స్టర్ పనిచెయ్యాలని మీరు చెయ్యకపోతే మీరు ఉద్యోగం ఎలాగా చేస్తారో నేను చూస్తానని ఇన్చార్జి మేనేజర్ నూకాంబిక బెదిరించడం జరుగుతుందన్నారు తక్షణమే వేధింపులు బెదిరింపులు ఆపాలని పని భారం ఒత్తిడి తగ్గించాలని లేకపోతే మా పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరిక చేశారు ఈ కార్యక్రమంలో రేష్మ, భవాని, శ్రీదేవి, ప్రమీల, శ్రీ రామలక్ష్మి, వెంకటలక్ష్మి, దైవ కృప, లోవమని, లక్ష్మీ ప్రసన్న, లలిత, సరస్వతి, బేబీ, సాహిర, జ్యోతి తదితరులు పాల్గొన్నారు

### హిమయత్‌నగర్ శ్రీవారి ఆలయంలో శాస్త్రోక్తంగా....

# కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

### బ్రహ్మోత్సవాలకు ఆధ్యాత్మిక శోభను చేకూర్చిన పవిత్ర కార్యక్రమం







**తిరుమల జూన్ 16 సూర్య న్యూస్:** హైదరాబాద్ హిమయత్‌నగర్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామివారి ఆలయంలో మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం శాస్త్రోక్తంగా, భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. జూన్ 20 నుంచి 24వ తేదీ వరకు జరగనున్న 21వ వార్షిక బ్రహ్మోత్సవాలకు సన్నాహకంగా ఈ పవిత్ర కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా తెల్లవారుజామున సుప్రభాత సేవతో స్వామివారిని మేల్కొలిపి, తోమాలసేవ, కొలువు, పంచాంగ శ్రవణం నిర్వహించారు. అనంతరం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 11.30 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం వైభవంగా సాగింది. కార్యక్రమంలో భాగంగా ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పులు, పూజా సామగ్రిని పవిత్ర జలాలతో శుద్ధి చేశారు. అనంతరం నామకోపు, చూర్ణం, కస్తూరి, పసుపు, పచ్చాకు, గడ్డకర్పూరం, గంధం, కుంకుమ, కిచిలీగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలతో తయారు చేసిన పవిత్ర మిశ్రమాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేసి ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి భక్తులకు సర్వదర్శనం కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈవో రమేశ్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస మణికంఠ, అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. బ్రహ్మోత్సవాలకు ముందు నిర్వహించే ఈ పవిత్ర శుద్ధి కార్యక్రమం ఆలయానికి ప్రత్యేక ఆధ్యాత్మిక శోభను తీసుకువచ్చిందని భక్తులు పేర్కొన్నారు.

### అగ్రహారంలో నాగిరెడ్డి నరసింహారెడ్డిని కలిసిన

## వైస్ ఎంపీపీ ధ్వజా రెడ్డి

**రైల్వే కోడూరు జూన్ 16 సూర్య న్యూస్:** చిట్వేల్ మండలం అగ్రహారం గ్రామంలో మంగళవారం రాజకీయ సందడి నెలకొంది. మాజీ మండల అధ్యక్షుడు, సీనియర్




నాయకుడు నాగిరెడ్డి నరసింహారెడ్డిని స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యుడు, వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజా రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రాంతీయ రాజకీయ పరిణామాలు, పార్టీ బలోపేతం, స్థానిక ప్రజా సమస్యలు తదితర అంశాలపై ఇరువురు నేతలు చర్చించినట్లు సమాచారం. భవిష్యత్ రాజకీయ కార్యాచరణపై కూడా అభిప్రాయాలు పంచుకున్నట్లు తెలిసింది. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ప్రదీప్ రెడ్డి, సర్పంచ్ ఈశ్వర్, రమణ రెడ్డి, అనంతరాజుపేట మనీ, అనంతరాజుపేట షఫీ, లక్ష్మీపతి తదితరులు పాల్గొన్నారు. పార్టీ కార్యకర్తలు, అభిమానులు కూడా పెద్ద సంఖ్యలో హాజరై సమావేశానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

### కర్ణపాపయ్యపల్లెలో ఓటర్ల ప్రత్యేక...

## సమగ్ర సవరణ కార్యక్రమం ప్రారంభం

**లింగాల జూన్ 16సూర్య న్యూస్ :** మండల పరిధిలోని కర్ణపాపయ్యపల్లె గ్రామంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని ఎన్నికల అధికారులు మంగళవారం



ఘనంగా ప్రారంభించారు. ఓటర్ల జాబితాను ఎలాంటి తప్పులు లేకుండా, అత్యంత పారదర్శకంగా రూపొందించడమే లక్ష్యంగా కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈ ప్రత్యేక సర్వేను నిర్వహిస్తున్నారు. ఈ ప్రారంభ కార్యక్రమంలో లింగాల సొసైటీ చైర్మన్ నవీన్ కుమార్ రెడ్డి మరియు బూత్ లెవెల్ అధికారి ఆంజనేయులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

### ఏపీఎండీసీ ఔట్‌సోర్సింగ్ కార్మికులను

## రెగ్యులర్ చేయాలి

**: ఏఐటీయూసీ డిమాండ్**

**రైల్వే కోడూరు జూన్ 16 సూర్య న్యూస్:** ఏపీఎండీసీ సంస్థలో సుదీర్ఘకాలంగా పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్, ట్రైనింగ్ కార్మికులను తక్షణమే రెగ్యులర్ చేయాలని ఏఐటీయూసీ డిమాండ్ చేసింది. స్థానికంగా నిర్వహించిన ఏపీఎండీసీ--ఏఐటీయూసీ ముఖ్య నాయకుల సమావేశంలో ఈ మేరకు పలు తీర్మానాలు చేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కేతారి రాధాకృష్ణ



మాట్లాడుతూఏపీఎండీసీ సంస్థపై వస్తున్న అవినీతి ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపించాలని కోరారు. 60 లక్షల టన్నుల బల్క్ టెండర్‌ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. బైరైటీస్ ఖనిజాన్ని విచక్షణారహితంగా విక్రయిస్తే భవిష్యత్తులో ఖనిజ నిల్వలు తగ్గిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. బైరైటీస్‌ను విదేశాలకు తరలించకుండా దేశీయ అవసరాలకే వినియోగిస్తే మంగంపేట బ్రాంచ్‌లోని కార్మికులకు ఉద్యోగ భద్రత కలుగుతుందని పేర్కొన్నారు. గతంలో ఓఎన్‌జీసీకి ఏపీఎండీసీ మిల్లుల ద్వారా బైరైటీస్ పౌడర్ సరఫరా చేసి సంస్థ మంచి ఆదాయం పొందేదని, ప్రస్తుతం జరుగుతున్న ఓఎన్‌జీసీ పౌడర్ టెండర్‌లో ఏపీఎండీసీ పాల్గొనకపోవడం సరికాదన్నారు. డైరెక్ట్‌గా సరఫరా చేస్తే కార్పొరేషన్‌కు ఆదాయం పెరుగుతుందని సూచించారు. ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి, ఏరియా అధ్యక్షుడు తుమ్మల రాధాకృష్ణ, ఏపీఎంసీ ఎంప్లాయిస్ యూనియన్ కార్యదర్శి పోకూరు మురళి మాట్లాడుతూ, ఏపీఎండీసీలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. సంస్థ అభివృద్ధి కోసం ఇళ్లు, భూములు త్యాగం చేసిన కుటుంబాలకు చెందిన ఔట్‌సోర్సింగ్, ట్రైనింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే మూడేళ్లుగా నిలిచిపోయిన రెగ్యులర్ ఉద్యోగుల ప్రమోషన్లను సీనియారిటీ ప్రకారం అమలు చేయాలని, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ కార్మికులను శాశ్వత ప్రాతిపదికన నియమించాలని కోరారు. మృతి చెందిన కార్మికుల కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించడంతో పాటు, పెండింగ్‌లో ఉన్న రూ.10 లక్షల డెత్ ఇన్సూరెన్స్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రెండేళ్లుగా పెండింగ్‌లో ఉన్న గిఫ్ట్ అమౌంట్‌ను కూడా చెల్లించాలని కోరారు. దాదాపు 18 ఏళ్లుగా పనిచేసి పదవీ విరమణ పొందుతున్న ఔట్‌సోర్సింగ్ కార్మికులకు గ్రాట్యుటీ ఇవ్వకపోవడం అన్యాయమని నాయకులు మండిపడ్డారు. లేబర్ కమిషనర్‌ను ఆశ్రయించి, కేసులు వేయాల్సిన పరిస్థితి నెలకొందని విమర్శించారు. సంస్థ కోసం జీవితాంతం శ్రమించిన కార్మికులకు రిటైర్మెంట్ రోజునే గ్రాట్యుటీ అందించి గౌరవప్రదంగా సాగనంపాలని సూచించారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి మాధరాజు గంగాధర్, ఏపీఎంసీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు, త్రివేణి కార్మిక సంఘం ప్రతినిధులు, వ్యవసాయ సంఘం నాయకులు మరియు పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్‌లోగా ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి

### లేకుంటే రద్దు: హౌసింగ్ డీఈ షాషావలి

**యాడికి జూన్ 16 సూర్య న్యూస్:** మండలంలోని వివిధ హౌసింగ్ లేఅవుట్లలో ఇళ్లు మంజూరై నిర్మాణాలను మధ్యలో నిలిపివేసిన లబ్ధిదారులు ఈ ఏడాది సెప్టెంబర్‌లోగా పనులను పూర్తి చేయాలని, లేకపోతే మంజూరైన ఇళ్లను రద్దు చేయాల్సి వస్తుందని తాడిపత్రి సబ్ డివిజన్ హౌసింగ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (డీఈ) షాషావలి హెచ్చరించారు. మంగళవారం మండలంలోని పలు హౌసింగ్ లేఅవుట్లను ఆయన పరిశీలించారు. బేస్‌మెంట్ స్థాయిలో నిలిచిపోయిన 90 ఇళ్లు, రూఫ్ లెవెల్ వద్ద ఆగిపోయిన 12 ఇళ్ల లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి నిర్మాణాలను వేగవంతం చేయాలని సూచించారు. ప్రస్తుతం ప్రభుత్వం నుంచి హౌసింగ్ బిల్లులు ఎలాంటి పెండింగ్ లేకుండా సకాలంలో విడుదల అవుతున్నాయని ఆయన తెలిపారు. అదనంగా ఎస్టీ లబ్ధిదారులకు రూ.75 వేల చొప్పున, ఎస్సీ, బీసీ లబ్ధిదారులకు రూ.50 వేల చొప్పున





ప్రత్యేక ఆర్థిక సహాయం అందుతున్న నేపథ్యంలో ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో యాడికి మండల హౌసింగ్ అసిస్టెంట్ ఇంజనీర్ (ఏఈ) లోకేష్ కుమార్, వర్క్ ఇన్‌స్పెక్టర్ మహమ్మద్ రఫి తదితరులు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com